NEW NOTES

GROUP-II

INDIA & A.P. HISTORY

CLASS NOTES OF

RC REDDY IAS STUDY CIRCLE

BY

KAREEM

Rs.230

4/10/12

చరిత్ర :

[Study of the past]

గతాన్ని అధ్యయనం చేసేటువంటి శాస్త్రం.

→ చరిత్రకు దగ్గరగా ఉన్న ఇంకొక శాస్త్రం పురావస్తుశాస్త్రం [Archaeology].. ↳[Study of the past]

→ ఈ రెండింటి లక్ష్యాలు ఒకటే కాని అధ్యయన మార్గాలు వేరు.

→ చరిత్ర గతాన్ని సాహిత్యం ద్వారా అధ్యయనం చేస్తుంది. (లేదా) గ్రంథాల ద్వారా అధ్యయనం.

→ గతాన్ని వస్తు అవశేషాల ద్వారా గతాన్ని అధ్యయనం చేసే శాస్త్రం పురావస్తుశాస్త్రం.

→ చరిత్రకారుడికి Laboratory library.

Reference :

ఆంధ్రుల చరిత్ర :
→ B.S.L హనుమంతరావు.

ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర
— P. రఘునాథరావు

INDIAN HISTORY
→ K. కృష్ణారెడ్డి [Gr-II guide]
→ NCERT [XI, XII Books]
Telugu అనువాదాలు

ప్రాచీన భారతదేశ చరిత్ర
R.S. Sharama [+XI]

మధ్యయుగ భారతదేశ చరిత్ర
Satish chandra [XI]

ఆధునిక భారతదేశ చరిత్ర
బిపిన్ చంద్ర [XII]

5/10/12

పురావస్తు శాస్త్ర ఆధారాలు

→ 1861 లో India లో బ్రిటిష్ పాలనకాలంలో Archaeology department స్థాపితం.

→ అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ — మొదటి డైరక్టర్ జనరల్

→ 1904 లో పురావస్తు శాఖను పునరుద్ధరించిన వారు — లార్డ్ కర్జన్.
దీని Director General జాన్ మార్షల్.

→ 1. వస్తు ఆధారాలు [వస్తు అవశేషాలు]
2. నాణెములు — అధ్యయనం — NUMISMATICS
3. శాసనాలు : [గట్టి ఉపరితలంపై లిఖించబడిన లిఖిత శాసనం అంటారు].

- ప్రశస్తి
  [రాజు యొక్క గొప్పతనం గుర్తించి తెలియజేసేవి]
- దానశాసనాలు [CPI] : copper plate inscriptions.
  → రాగి రేకుపై వ్రాస్తారు.
  → ఇవి రాజులు ఇతరులకు దానం చేసేటప్పుడు వేసే శాసనాలు.

→ శాసనాలు చదివే భాగాన్ని - Epigraphy.

4. కట్టడాలు, శిల్పాలు.

చరిత్రకు ఆధారాలు :-

1. సాహిత్యం
2. గ్రంథాలు [మత గ్రంథాలు,
    1. మత గ్రంథాలు
    2. లౌకిక గ్రంథాలు [Secular Literature]
    3. విదేశీ గ్రంథాలు [చాలా ముఖ్యమైన సమాచారాన్ని ఇస్తాయి].

ప్రాచీన భారతదేశ చరిత్ర :-

=> ఆది నుండి క్రీ.శ 750 వరకు కాలం.

=> క్రీ.పూ. 14,000,00 లక్షల సం॥లకి మానవుడు భారత్‌కు వచ్చారు.

=> ఆది మానవుడు మహారాష్ట్రలోని "బోరి గుహ"లలో అవశేషాలు లభించాయి.

=> మానవ జాతి ఆవిర్భావం : ఆఫ్రికా.

1. చారిత్రక పూర్వయుగ సంస్కృతులు [ఆది - 2500 B.C].
2. సింధూ నాగరికత [2500 - 1500 B.C]
3. ఆర్యుల నాగరికత / వైదిక నాగరికత [1500 - 600 BC]
4. మౌర్యుల పూర్వయుగం [600 - 300 B.C]
5. మౌర్యుల యుగము [300 - 200 B.C]
6. మౌర్యుల తదనంతర యుగం [200 B.C - 300 A.D]
7. గుప్తుల యుగం [300 A.D - 550 A.D]
8. గుప్తుల తదనంతర యుగం [550 - 750 A.D]

26/10/12

చారిత్రక పూర్వ యుగం – సంస్కృతులు

[ఆది – 2500 B.C]

Pre History AGE

లిపి లేని కాలము, గ్రంథాలు లేని కాలాన్ని, చరిత్ర అధ్యయనం చేయలేని కాలాన్ని చారిత్రక పూర్వయుగం అంటారు.

సంస్కృతి : [Culture]

→ ఇందులో అంశాలు అనేకం

→ ఇది అందరికీ వుంటుంది [మంచి, చెడు రెండూ]

→ సంస్కృతి అనగా జీవన విధానం.

నాగరికత [Civilization]

→ బాగా అభివృద్ధి చెందిన సంస్కృతిని నాగరికత అంటారు

→ ఇది అందరికి వుండదు.

→ సంస్కృతిని నాగరికతగా కావాలంటే :

1. నగరాల అభివృద్ధి
   → జీవనోపాధి విస్తృతంగా వుంటుంది.
2. లిపి
   → ప్రజలు మాట్లాడే భాషకు కచ్చితంగా లిపి వుండాలి.
3. Science & Technology అభివృద్ధి.
4. జాతీయ, అంతర్జాతీయ వ్యాపారాలు.

(Imp) → ఆది – 2500 B.C వరకు నాగరికత అభివృద్ధి చెందలేదు.

చారిత్రక యుగం : —

లిపి వున్న కాలము, గ్రంథాలున్న కాలము, చరిత్ర అధ్యయనం చేయగలిగే కాలాన్ని చారిత్రక యుగం అని అంటారు.

→ చారిత్రక పూర్వ యుగాన్ని పురావస్తు శాస్త్రం ద్వారా అధ్యయనం చేయగలము.

→ భారతదేశ చరిత్రలో మొదటి లోహం రాగి – 3000 B.C నుండి.

(Imp) → ప్రపంచంలో మానవుడు వాడిన లోహం [మొదట] – రాగి.

→ 2500 B.C కాలంలో కాంస్యం [Cu+Sn]

→ 1000 B.C నుంచి ఇనుము. [మొదటి సారి ఉపయోగించినది – ఆర్యులు]

1. శిలాయుగం :—

→ మొదట రాతి తో సంస్కృతులున్నాయి కనుక.

→ శిలాయుగాన్ని 3 భాగాలుగా వర్గీకరించారు [పురావస్తు శాస్త్రవేత్తలు].

- ① [పేలియోలిథిక్] ప్రాచీన శిలాయుగం
- ② మధ్య శిలాయుగం
- ③ నవీన శిలాయుగం

→ ఆది — 10,000 B.C వరకు

→ paleo → old : lithic : stone.

బయల్పడిన ప్రదేశాలు :—

→ 1862-63 లో ఒక బ్రిటీష్ Archaeologist — రాబర్ట్ బ్రూస్ ఫూట్ మద్రాసు సమీపంలోని పల్లవరంలో మొదటి పేలియోలిథిక్ సైట్.

4. తామ్రశిలాయుగం.

5. కాంస్యయుగ సంస్కృతి → సింధు ప్రజలు అవి బాగా developed. so not ప్రాచీన కాలపు యుగ

6. ఇనుము యుగ సంస్కృతి → ఇది చాలాకాలం పూర్వయుగంలోకి రాదు. అవి బాగా అభివృద్ధి చెందింది.

ప్రాచీన శిలాయుగం :—

పనిముట్లు :

→ చేతి గొడ్డళ్ళు [Hand axe]

→ Blade లు.

→ Scrappers [గీకుడు రాళ్ళు]

→ cleavers

→ ఈ పనిముట్లను తయారు చేయడానికి క్వార్ట్జైట్ ను ఉపయోగించారు.

వేట :

→ జీవనోపాధి వేట.

→ బట్టు [BAND] గా జీవిస్తూ, సంచార జీవితం [Nomadic]

→ ప్రాచీన శిలాయుగం pleistocene యుగానికి చెందినది [అనగా మంచు యుగం].

→ HOMOSAPIEN మానవుడు ప్రాచీన శిలాయుగం చివరిలో ఆవిర్భవం.

- → ఆధునిక మానవుడు.
- → లాటిన్ పదం [ఆలోచన శక్తి కలిగిన మానవుడు].

2. మధ్యశిలాయుగం:
[MESOLITHIC AGE].

→ 10,000 – 5000 B.C.

(Imp) → పశుపోషణ అభివృద్ధి.

→ మన దేశంలో తొలిసారిగా పశుపోషణ బగోర్ [రాజస్థాన్].

రెండవది – ఆడమ్‌ఘర్ [M.P].

→ polocene యుగం ప్రారంభం [మంచు కరిగి నదులు ఏర్పడ్డాయి].

→ ఇప్పుడు మనం వుంటున్నది – polocene యుగం.

2. ఇళ్ళ నిర్మాణం

→ India లో మొదటిది – సరైన నహర్‌రాయ్ [U.P] లో బయల్పడినవి.

3. కుండల తయారీ [Hand made pottery].

→ మొదటి సారి – చోపానిమండో [U.P]. లో బయల్పడినవి.

4. Tools

→ వీటిని సూక్ష్మశిలలు అని పేరు పెట్టారు [చాలా చిన్న ఆయుధాలు]

→ సూక్ష్మశిలాయుగం అని కూడా పిలుస్తారు [మధ్యశిలాయుగం].

(Imp) 5. Rock-paintings.

→ మొదటిది – భీం భేట్క [M.P].

↳ UNESCO World heritage Centre గా గుర్తింపు.

2012 → పశ్చిమ కనుమలు
2011 → జంతర్‌మంతర్ [జైపూర్] } UNESCO.

↳ ఖగోళశాస్త్రానికి సంబంధించిన ప్రయోగశాల.

11/01/12

3. నవీన శిలాయుగం – [NEOLITHIC AGE]

→ 7000 – 1000 B.C

(Imp) → వ్యవసాయం అభివృద్ధి ముఖ్యలక్షణం.

→ 7000 ల B.C కాలంలో మెహర్‌ఘర్ [Pakisthan] మొదటి నవీన శిలాయుగం ప్రారంభం (సాగా)

వీరు పండించిన పంటలు : గోధుమలు, బార్లీ, cotton.

(Imp) → ప్రపంచంలో మొదటిసారిగా ప్రత్తి పండించిన వారు : మెహర్‌ఘర్.

→ కుమ్మరి చక్రం కూడా బయటపడింది.

2. గంగా-యమునా ప్రాంతాలలో 5000 B.C → కొల్డివ [U.P]

వారు ప్రపంచంలో మొట్టమొదటగా → వరి పండించారు.

→ శిలాజాలు పురావస్తు శాస్త్రంలో వస్తువుల యొక్క వయస్సు నిర్ణయించుటకు – వాడేది కార్బన్ డేటింగ్ [C^{14}]. American professor → లిబ్బి కనుగొన్నారు. [only for organic material].

→ Another method: Thermo Luminiscence method [కాలిన వస్తువుల వయస్సును].

3. కాశ్మీర్ లో 2500 B.C లో ప్రారంభం. [బుర్జహం].

→ గుంటలలో గృహాల నిర్మాణం.

→ వీరి గృహాలను pitdwelling అంటారు.

→ under grounds లో నివాసాలు చేసుకున్నారు.

4. ద.భారతదేశంలో 2000 B.C లో ప్రారంభం.

(కర్ణాటక) – బ్రహ్మగిరి
– మస్కి
– తెక్కలకోట.
– పిక్లిహాల్ etc.

(ఆంధ్రప్రదేశ్) → ఉట్నూరు

(Imp) → రాగి, ఉలవలు, → దక్షిణాది ప్రజలు పండించిన పంటలు.

5. ఈశాన్య రాష్ట్రాలు:

→ 1000 B.C అస్సాం, మేఘాలయ ప్రాంతం.

(అస్సాం) → మొహర్‌లాంగ్

→ దావోజలి హాడింగ్.

తామ్రశిలాయుగం : —

→ [chalkolithic age].

→ 3000 B.C — 700 B.C .

India

→ ఎక్కువగా (రాజస్థాన్)లో కనిపిస్తాయి. [ఈ రాష్ట్రంలో కూడా ఇత్తడి ఖేత్రి mines ఉన్నాయి].

→ అహార్

→ గిలుంద్

→ బాలాథల్

→ Malwa లో కూడా కనిపిస్తాయి.
↓
[M.P]

=> ఎరాన్

=> నవదటోలి

=> కాయథ

maharashtra : —

→ జోర్వే

→ ఇనాంగాఁవ్

→ చాందోలి

→ దైమాబాద్.

→ ఈ కాలంలోనే రంగులు వేయబడిన మృణ్మయ పాత్రలు ప్రారంభం [painted pottery

సింధూ నాగరికత

→ 2500 B.C - 1750 B.C [acc. to R.S Sharma].

→ ప్రపంచంలోని మొదటి నాగరికత [సరస్వతి, సింధూనది ప్రాంతాలు]

→ సమకాలీన నాగరికతలు:

1. సుమేరియా నాగరికత [మెసపటోమియా నాగరికత]
   ↓ ఇరాక్ → present
   → టైగ్రిస్ నది, యూఫ్రటిస్, నదుల ప్రాంతాలలో.

2. ఈజిప్టు నాగరికత : [ఆఫ్రికా].
   → నైలు నది లోయలో

3. చైనా నాగరికత :
   → హోయాంగ్ హో నది [china దు:ఖదాయిని].

NOTE
→ సింధూ ప్రజలకు సుమేరియా నాగరికతతో వ్యాపార సంబంధాలున్నాయి.

1. సింధూ నాగరికత:
→ సింధూనది, ఉపనదులలో : ఈ నాగరికతను క్రింది పేర్లతో కూడా పిలుస్తారు

2. హరప్పా నాగరికత [1921 లో కనుగొన్నారు]
→

3. కాంస్యయుగ నాగరికత.
→ మొదట కాంస్యమును ఉపయోగించారు.

4. చారిత్రక సంధి యుగ నాగరికత [Proto Historic Age].

→ లిపి వుంది. కాని ఇప్పటికి దానిని చదవలేకపోతున్నాం.


- → prehistoric
- → proto historic
- → Historic.

→ ప్రాచీన లిపులను అధ్యయనం చేయునది — paleography.

→ సింధు లిపిని చదవలేకపోవడానికి కారణాలు:

1. చిత్ర లిపి [Pictographic].
2. దొరికిన Inscription చాలా చిన్నవిగా, అక్షరాల సంఖ్యలు వుండటం.

(Imp) → స్టియటైట్ లో తయారు చేసిన ముద్రికలు. [1 inch – 1.5 inch వరకు].



→ ఇప్పటివరకు 4000 ముద్రికలు లభ్యం.

09/10/12


Extent [విస్తీర్ణం]:

→ 13,00,000 చ.కి.మీ. మొత్తం విస్తీర్ణం.

→ ప్రపంచంలోని అతి పెద్ద నాగరికత.

→ 4 జాతుల ప్రజలు కలరు:

1. మంగోలాయిడ్స్
2. ప్రోటో ఆస్ట్రోలాయిడ్స్
3. ఆల్పినాయిడ్స్
4. మెడిటెర్రేనియన్ [ఆర్య సంస్కృతులు]
   → ద్రావిడులు అని కూడా పిలుస్తారు. కారణం ద్రావిడ అనే భాషను మాట్లాడడం వలన.



(Imp) → ప్రధానంగా సింధు నాగరికతను నిర్మించిన వారు — మెడిటెర్రేనియన్ జాతి.

Hypothesis: సరియైన ఆధారం లేకుండా ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం.

→ ఆర్యులు నార్డిక్ జాతికి చెందినవారు. ఆర్యులు ఆర్య అనే భాషను మాట్లాడేవారు. అందువలన వారికి ఆర్యులు అని పేరు వచ్చింది.

ముఖ్యమైన నగరాలు :

S.NO	నగరం పేరు	సం॥రం	పురావస్తు శాస్త్రవేత్త పేరు	నది	రాష్ట్రం	బయల్పడిన అవశేషాలు.
1.	హరప్పా	1921	దయారాం సహ్ని	రావి	పంజాబ్ [Pak]	1. 6 ధాన్యాగారాలు 2. కాంస్యపు కొలబద్ద [Scale] 3. సమాధుల్లో 12 కాంస్యపు దర్పణాలు 4. శవపేటిక [కఫిన్]
2.	మొహెంజదారో [మృతుల దిబ్బ అని అర్థం]	1922	R.D. బెనర్జీ	సింధు	సింధు [Pak]	1. గొప్ప ధాన్యాగారం [150 పొడవు 50 అడుగుల వెడల్పు] 2. మహా స్నానవాటిక [39×23×8 F] 3. Assembly Hall. 4. పొలాలయం లాంటి నిర్మాణం. 5. కాంస్యపు నాట్యగత్తె విగ్రహం. 6. స్త్రీ త్రైట్ ఆ చేసిన పురోహితుడి శిల బొమ్మ. 7. అల్లిన ఉమంటి ఒక వస్త్రం
3.	ఛాన్హుదారో	1931	M.G. మజుందార్	సింధు	సింధు [Pak]	1. Ink pot 2. Lipsticks 3. పెళ్లికి సంబంధించిన ఆధారాలు
4.	లోథాల్ [మృతుల దిబ్బ] (గుజరాతీ భాషలో)	1955	S.R. Rao	భోగావో	గుజరాత్	1. [రేవు పట్టణం] నౌకాశ్రయం 2. ఓడ బొమ్మ కలిగిన ముద్రికలు 3. 1 హోమ గుండం 4. ద్విఖననం [ఒకే సమాధిలో రెండు శవాలు] [(స్త్రీ + పు)]

					5. కాంస్యపు కొలబద్ద 6. chess board
5. కాలిబంగన్	1961	B.B. లాల్	ఘగ్గర్ [సరస్వతి ఒక పాయ]	రాజస్థాన్	1. 7 హోమగుండాలు [జంతువుల, ఎముకల వరకు]. ?
6. ధోలవీర	1991	J.P. జోషి	– లేదు –	గుజరాత్	1. భారతదేశంలో ఉన్న సింధూనగరాలలో పెద్దది. 2. stadium 3. Reservoir


పట్టణ నిర్మాణం

(Imp) → సింధు నాగరికత యొక్క విశిష్ట లక్షణం.

→ వీటిలోని ఎత్తైన నగరం ధోలావీరా.

→ ధోలవీర 3 భాగాలుగా విభజించబడింది.


ఎ	మ	ది



→ గ్రిడ్ విధానం ద్వారా నిర్మించబడినవి.

→ straight line రోడ్ల నిర్మాణం.

(Imp) → మన దేశంలో చండీఘర్ ప్రాంతం మాత్రమే గ్రిడ్ పద్ధతిన నిర్మించారు.



→ గ్రిడ్ పద్ధతి ద్వారా నిర్మించబడని ఎత్తైన నగరం బనవాలి [హర్యానా, సరస్వతీనది ఒడ్డున].

→ under ground drainage system.

→ under ground drainage system లేని నగరం బనవాలి.

→ ఎండబెట్టిన ఇటుకలను వాడారు, ఎక్కువగా కాల్చిన ఇటుకలను వాడారు [స్నానవాటికలు, భూగర్భమురికి కాలువలు, లోథాల్ లోని రేవు నిర్మాణము]

→ కిటికీలు, తలుపులు ప్రధానవీధికి కాకుండా వెనుకవైపున వుంటాయి.

(Imp) → ప్రధానవీధి వైపు వుండే ఎత్తైన నగరం – లోథాల్

01/10/12

సమాజం — [వర్గీకరణ]

→ కుల వ్యవస్థ లేదు.

→ కాని సంపదలో వ్యత్యాసం వున్నది.

1. ధనిక వర్గం
2. పేదవర్గం.

→ జాన్ మార్షల్ ప్రకారం – matriarchal (మాతృస్వామ్య వ్యవస్థ) వుండేదని – (hypothesis) ఊహించారు

→ వీరు స్త్రీదేవతలను పూజించారు.

మతపాలన:

D.D కోశాంబి — మత పరమైన రాజ్యం (Theocratic).

⇒ పురోహితులు పాలించేవారు.

R.S శర్మ — లౌకిక పాలన [Secular state]

⇒ వర్తకులు పాలించారు

గార్డెన్ చైల్డ్ — ప్రతి నగరంలో municipal పాలన వుంది.

→ సామాజిక, రాజకీయ వ్యవస్థలను సరిగా తెలుసుకోలేము.

ఆర్థిక వ్యవస్థ —

వ్యవసాయం:

→ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ [Agrarian economy].

→ ప్రధాన పంటలు గోధుమలు, బార్లీ, పత్తి, నువ్వులు, ఆవాలు, పండ్లు, కూరగాయలు.

→ పప్పుదినుసులు (pulses), చెరకు ఈ రెండింటిని ఆర్యులు ప్రవేశపెట్టారు.

(Imp) → వరి బయటపడిన 2 ప్రాంతాలు

1. లోథాల్ [1 బియ్యపు గింజ]
2. రంగపూర్ [గుజరాత్] → వరి పొట్టు

→ సింధు ప్రజలు వరిని పండించారు. కాని విస్తారంగా పండించలేదు.

→ నాగలి అవశేషాలు ఆధారాలు:

1. బనవాలి [టెర్రకోట నాగలి బొమ్మ]
   ↳ కాల్చిన బంకమట్టి
2. కాలిబంగన్
   ↳ నాగలితో దున్నబడిన భూమి [Furrows]

→ గుర్రానికి సంబంధించిన ఆధారాలు:

1. లోథాల్ [టెర్రకోటతో చేసిన గుర్రపు బొమ్మ]
2. సుర్కొటడ [గుర్రపు అస్థిపంజరం].

(NOTE) → గుర్రం, నాగలి విస్తారంగా ఉపయోగించబడలేదు.

పరిశ్రమలు :—

→ వస్త్ర పరిశ్రమ → ఉన్ని
→ Cotton

→ వారికి Silk తెలియదు.

→ ఇటుకల పరిశ్రమ, కుండల పరిశ్రమ. లోహాల పరిశ్రమలు [రాగి, కాంస్యం]

→ నౌకా పరిశ్రమ లోథాల్‌లో మాత్రమే కనిపిస్తుంది.

→ ఆభరణాల పరిశ్రమలు [పూసలు, గవ్వలతో ఆభరణాలు తయారు] 3 ప్రాంతాలలో కనిపిస్తుంది.

1. చన్హుదారో
2. లోథాల్
3. ధోలవీర

→ వడ్రంగి పరిశ్రమ

వ్యాపార వాణిజ్యాలు

→ దేశీయ, అంతర్జాతీయ వ్యాపారాలు [మెసపటోమియా నాగరికతతో వ్యాపారం].
  → ఎద్దుల బండ్ల ద్వారా, నదుల ద్వారా వ్యాపారం.

→ మెసపటోమియాతో వ్యాపారానికి ఆధారాలు:

1. ముద్రికలు

→ మెసపటోమియా ముద్రికలు స్థూపాకారంలో వుంటాయి. ఇవి మొహంజోదారోలో బయల్పడినాయి.

2. శాసనాలు

→ మెసపటోమియా శాసనాల్లో భారతదేశంతో వ్యాపారం గూర్చి ప్రస్తావించారు.

→ మెసపటోమియా లిపి క్యూనిఫాం.

→ 2350 B.C సింధన్ [cotton] గా మెలుహా నుంచి దిగుమతి చేసుకున్నాం అని రాసుకున్నారు.

ఎగుమతులు

→ ప్రత్తి

→ చేనేత వస్త్రాలు

→ ఆహార ధాన్యాలు

→ పూసలు, గవ్వలతో చేసిన ఆభరణాలు

→ ఏనుగు దంతాలతో చేసిన వస్తువులు.

దిగుమతులు

→ బంగారం

→ వైఢూర్యాలు

→ రాగి

→ తగరం

NOTE: వ్యాపారం అంతా వస్తుమార్పిడి పద్ధతి ద్వారా జరిగింది [Barter system].

→ విదేశీ వాణిజ్యం ప్రధానంగా లోథాల్ నుండి కొనసాగింది.

మత విశ్వాసాలు: —

→ మాతృదేవతలను పూజించారు [mother Goddess].

→ పశుపతి మహాదేవుడు ను పూజించారు. దీని ఆధారం: మొహంజొదారోలోని ఒక ముద్రపై 3 తలలు, చుట్టూ జంతువులు ఉన్న ఆధారాన్ని గుర్తించారు.

→ 6 చుట్టూ ఉన్న జంతువులు:

1. పులి
2. ఏనుగు
3. గేదె
4. ఖడ్గమృగం
5. జింకలు.

→ పశుపతి దేవుడిని శివుడిగా పేర్కొంటారు. [నేటి కాలం శివుడు].
→ జాన్ మార్షల్.

→ లింగా, యోనిలను పూజించారు. వాళ్ళతో చేసిన లింగాలు – మొహంజొదారో
యోని – హరప్పాలో గుర్తించారు.

→ చెట్లను, పక్షులను, పాములను, పావురాన్ని కూడా పూజించారు.

→ తాయత్తులు బయటపడినవి.


→ జంతుబలులతో కూడిన యజ్ఞయాగాలు.

11/10/12

సింధు నాగరికత అంతం కావడానికి కారణాలు :—

→ సరియైన ఆధారాలు లేవు. కేవలం hypothesis.

మార్టిమర్ వీలర్ :



→ ఆర్యుల దండయాత్రవలన సింధునాగరికత అంతమయినది.

→ ఇతను 1940 లో Archaeology అధిపతి.

G.F డేల్స్ :—

→ వరదల వల్ల సింధూనాగరికత నాశనం.

Imp → మొహంజోదారో 7 సార్లు వరదలలో ధ్వంసమయి 7 సార్లు పునర్నిర్మించారు. [ప్రధాన ఆధారం]

రాబర్ట్ రైక్స్ :—

→ భూకంపాల వల్ల ఈ నాగరికత నాశనం అయింది.

డాక్టర్ లెగ్రాక్ :

→ నదులు ఎండిపోవడం ద్వారా, లేదా నదులు తమ ప్రవాహదిశను మార్చు-కోవడం వలన [ఇప్పుడు సింధునది 30km ల దూరంలో ప్రవహిస్తున్నది].

ఫెయిర్ సర్వీస్ :—

→ పర్యావరణ సమతౌల్యం దెబ్బతినడం వలన అంతమయినది.

→ సింధు నాగరికతలో తూనికలు, కొలతలకు 16 ను యూనిట్‌గా తీసుకున్నారు. ఇది తరువాత కాలంలో కూడా కొనసాగింది.

1 పణం = 16 మషకాలు [మౌర్యుల గుప్తుల కాలం]


1 టంక = 48 జితల్ [ఢిల్లీ సుల్తానుల కాలం]

1 సేరు = 16 ఛటాకులు [నేడు]

1 రూ = 16 అణాలు

→ సింధునాగరికత సంస్కృతి ఇంకా కొనసాగుతూనే వుంది అని నేటి ఆధునిక వాదన.

→ సింధునాగరికత లిపి — సర్పలిపి.



ఆర్యులు/వైదిక నాగరికత

→ 1500 B.C — 600 B.C

→ ఇది రెండవ నాగరికత.

→ ఆర్యులు గొప్ప సాహిత్యాలను రచించారు. కావున దీనిని వైదిక నాగరికత అంటారు.

→ ఇక్కడినుంచి చారిత్రక యుగం ప్రారంభం.

→ PGW

P – painted
G – Grey
W – ware నాగరికత అని ఒక archaelogist పేరు పెట్టాడు.

సాహిత్యం:—

→ వేద సాహిత్యాన్ని 8 భాగాలుగా విభజించుకోవచ్చు.

1. వేదాలు
2. బ్రాహ్మణములు
3. అరణ్యకములు
4. ఉపనిషత్తులు

} శృతి సాహిత్యం [అత్యంత పవిత్రమైనది, దైవిక సాహిత్యం] అపౌరుషేయములు → మానవులచేత రాయబడనివి

5. వేదాంగములు
6. ఉపవేదములు
7. పురాణాలు
8. ఇతిహాసములు

} స్మృతి సాహిత్యం. మానవుల ద్వారా రాయబడినవి.

1. వేదాలు:—

→ వేదాలు నాలుగు.

1. ఋగ్వేదము:—

→ 1028 శ్లోకాలు

→ ఇవి దేవతలకు సంబంధించిన ప్రార్థనలు

→ అత్యంత ముఖ్యమయినది గాయత్రీమంత్రం. ఇది సావిత్రి అనే దేవతకు సంబంధించిన ప్రార్థన.

→ 10 మండలాలు కలవు.

(Imp) → 10 వ మండలం పురుషసూక్తము [కులవ్యవస్థను మొదట ప్రస్తావన].

బ్రాహ్మణులు — బ్రహ్మ తలనుండి సృష్టించబడ్డారు.

క్షత్రియులు — భుజాల నుండి

వైశ్యులు — తొడల నుండి

శూద్రులు — పాదాల నుండి

→ కులవ్యవస్థను దేవుడు సృష్టించాడు అని వారి నమ్మకం.

2. యజుర్వేదము :—

→ వేదము అనగా జ్ఞానము

→ 2 భాగాలుగా విభజించబడింది

1. శుక్ల యజుర్వేదం [తెలుపు] — poetry
2. కృష్ణ యజుర్వేదం [నలుపు] — గద్యభాగం

(Imp) → యజ్ఞయాగాల గురించి తెలియజేస్తుంది.

→ యజ్ఞయాగాలను Rituals అంటారు.

→ వీటియందు భక్తుడికి, దేవుడికి మధ్య నేరుగా సంబంధం వుండదు.

→ ఇవి ఖర్చుతో కూడుకున్నవి.

→ పశువులను, ఆవులను బలి ఇస్తారు, గోమాంసభక్షణ కూడా వుండేది.

→ యజ్ఞయాగాలకి ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించినది — భక్తిభావం [దేవునితో ప్రత్యక్ష సంబంధం]

→ హిందూమతం ఆవిర్భవించాక గోవధను నిషేధించారు.

→ భక్తిభావంలో అహాన్ని వదిలి, భగవంతునికి surrender కావాలి.

3. సామవేదము :—

→ సంగీతానికి సంబంధించినది.

4. అధర్వణ వేదం :—

→ రోగాలు, దుష్టశక్తులను నివారించడానికి అనేక మంత్రాలు ఇందులో వుంటాయి.

→ మూఢనమ్మకాలు చాలా ఎక్కువగా ఇందులో వున్నాయి.

2. బ్రాహ్మణాలు: —

→ ఇవి కూడా యజ్ఞ, యాగాలకు సంబంధించినవి.

→ బ్రాహ్మణాలు 7.

1. ఐతరేయ బ్రాహ్మణం
2. శతపథ బ్రాహ్మణం
3. కౌశతకి బ్రాహ్మణం
4. గోపథ బ్రాహ్మణం

3. అరణ్యకాలు: —

→ 7 బ్రాహ్మణాలకు 7 అరణ్యకాలు అనుబంధాలుగా ఉన్నాయి.

→ Eg: ఐతరేయ బ్రాహ్మణ అరణ్యకం.

→ అరణ్యాలలో ఉన్న మునులకు సంబంధించిన గ్రంథాలు.

4. ఉపనిషత్తులు: —

→ సంఖ్య 108

→ ముఖ్యమైనవి:

1. బృహదారణ్యక ఉపనిషత్తు
2. ఛాందోగ్య ఉపనిషత్తు
3. ముండకోపనిషత్తు
4. శ్వేతాశ్వతార ఉపనిషత్తు
5. జబాలోపనిషత్తు
6. ఈశానోపనిషత్తు

→ ఆత్మ, పరమాత్మ

→ జన్మ, పునర్జన్మ

→ కర్మ, మోక్షం

→ అహింసా,


→ భక్తి [యజ్ఞయాగాలను ఖండిస్తాయి]

12/10/12

వేదాంగాలు :—

→ వేదాంగాలు ఆరు.

1. శిక్ష [phonetics]
   → ఉచ్ఛారణకు సంబంధించినది.
2. నిరుక్త [Etymology]
   → పద ఆవిర్భావం
3. వ్యాకరణము
4. జ్యోతిష్యం [Astrology]
5. ఛందస్సు
6. కల్పపాదము
   → యజ్ఞయాగాలకు సంబంధించినది.



→ మొత్తం జీవనం 16 యాగాలు చేయాలి. దాంతో మోక్షం లభిస్తుంది.

→ షోడశ కర్మలు [16]

→ 11వది ఉపనయనం. ఇది అన్నింటికంటే ముఖ్యమైనది

→ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు మాత్రమే ఉపనయనం చేస్తారు } ద్విజులు అని అంటారు [ఉపనయన కర్మల తెలిసిన వారు].

→ స్త్రీలు, శూద్రులు ఉపనయనం చేయకూడదు. } ఏకజులు అని అంటారు.

→ చివరిది 16వది — అంత్యేష్టి

12/10/12

శ్రౌత సూత్రాలు :—

→ ఒక రాజు తన రాజ్య సంక్షేమం కోసం చేసేవి.

అశ్వమేధ యాగం :—

→ గుర్రం

→ 600 ఎద్దులు

→ 21 ఆవులు బలి ఇవ్వాలి.

రాజసూయ యాగం :—

→ రెండు సం॥లు కొనసాగుతుంది.

→ రాజుకు దైవత్వం ప్రసాదించబడును.

→ రెండు లక్షల ఇరవై వేల గోవులు బహుమతిగా

→ బ్రాహ్మణులకి ఇవ్వాలి.

వాజపేయ యాగం :—

→ సామ్రాట్ అనే బిరుదు వస్తుంది.

3. శుల్వ సూత్రము :—

→ హోమగుండాల నిర్మాణానికి సంబంధించినది.

→ Geometrical knowledge తెలిసి వుంటుంది.

6. ఉపవేదాలు :—

→ ఇవి నాలుగు.

1. ఆయుర్వేదం
   → వైద్యానికి సంబంధించినది
2. గాంధర్వవేదం
   → లలిత సంగీతానికి సంబంధించినది
3. ధనుర్వేదం
   → యుద్ధ విద్యలకు సంబంధించినది.
4. శిల్పవేదం
   → శిల్పకళల గురించి

7. పురాణాలు:

→ ఇవి 18.

1. వాయు పురాణం
2. విష్ణు
3. మార్కండేయ
4. మత్స్య [మత్స్య]
5. భాగవత మొ॥వి

→ పురాణాలలో పౌరాణిక గాథలుంటాయి [mythological]

→ పురాణాలు కాలాన్ని 4 యుగాలుగా విభజిస్తుంది.

1. కృత
2. త్రేత
3. ద్వాపర
4. కలియుగం.

పౌరాణిక గాథలు
↓
→ ఇవి నమ్మకంపై ఆధారపడియుంది. కాబట్టి చరిత్రను చదవడానికి పనికిరావు.

→ పురాణాలు ప్రాచీన రాజుల యొక్క వంశావళి [Geneology] తెలుపుతుంది. ఇది చరిత్ర చదవడానికి కూడా ఉపయోగపడుతుంది.

8. ఇతిహాసాలు: — [Epics]

1. రామాయణం
2. మహాభారతం

1. రామాయణం:

→ ఆది కావ్యం అని పిలుస్తారు. కారణం కొత్త పదములను సృష్టించింది.

→ రామాయణం 6 పుస్తకాలుగా విభజించబడింది. వాటిని కాండములు అంటారు.

→ వాల్మీకి రచించాడు.

2. మహాభారతం: —

→ జయసంహిత అని పిలుస్తారు. దీనిని వ్యాసుడు రచించాడు.

→ 18 పర్వములు

→ భీష్మపర్వం చాలా ముఖ్యమైనది. దానికి అనుబంధంగా 'భగవద్గీత' రాయబడింది.

13/10/12

ఆర్యుల జన్మస్థలం :—

1. సప్తసింధు ప్రాంతం [సింధు అనగా నది సంస్కృతంలో].
   - → A.C DAS
   - → Dr. Sampoorna Anand
   - → Dr. Thriveda

—) ఆర్యులు విదేశీయులు కారు. భారతీయులే ఇది వారి వాదన.

→ 1. సరస్వతి నది
2. సింధు నది
3. సట్లేజ్ [శతుద్రి – శుతుద్రి]
4. రావి [పరుష్ణి]
5. చీనాబ్ [అసిక్ని]
6. జీలం [వితస]
7. బియాస్ [విపస]

} సింధు నది యొక్క ఉపనదులు.

2. టిబెట్ జన్మస్థల సిద్ధాంతం :—
   - → దయానంద సరస్వతి

3. ఆర్కిటిక్ :
   - → బాలగంగాధర్ తిలక్.
   - — [Arctic, the Home of Aryan's]

4. జర్మనీ :
   - → Prof. Mc. Donald
   - → అడాల్ఫ్ హిట్లర్ [నాజీ పార్టీ – 卐]

5. మధ్య ఆసియా :
   - → more popular theory
   - → max muller [German ఇండాలజిస్ట్]

ఇండాలజీ :
— ఇండియా గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

→ max muller ఋగ్వేదాన్ని ఇంగ్లీషులోకి అనువాదం చేశాడు.

2. → ఇంకొక ప్రముఖ Indologist : A.C బాషం [Australia].

– The wonder that was India

3. చార్లెస్ విల్కిన్స్ : [Charles wilkins]

→ భగవద్గీతను ఇంగ్లీషులోకి అనువాదం.


Imp 4. విలియం జోన్స్: [1784 లో Asiatic Society of Bengal ను స్థాపించాడు].

→ అభిజ్ఞాన శాకుంతలమును సంస్కృతములో నుండి ఆంగ్లంలో రాశాడు.

→ చార్లెస్ విల్కిన్స్, విలియం జోన్స్ లను Fathers of ఇండాలజీ.

మధ్య ఆసియా సిద్ధాంతము —

→ max muller ప్రతిపాదించాడు → ఆర్యులు యురేషియాకి చెందినవారు.



ఫలితాలు: —
→ భాషల మధ్య తులనాత్మక అధ్యయనం.

→ ఆర్యులు మధ్య ఆసియా నుండి India కి వచ్చారని చెప్పే ఆధారం.

– బోగజ్ కోయ్ [టర్కీలో ఉంది] శాసనం

[కొన్ని ఒప్పందాల గురించి తెలుపుతున్నాయి. వాటితో పాటు దేవతలను పేర్కొంటున్నాయి]

→ ఇంద్రుడు
→ వరుణుడు
→ మిత్ర

ఆర్యుల నాగరికత: —
→ రెండు దశలుగా విభజించారు.
- → 1500 – 1000 B.C [తొలివేదనాగరికత]
- → 1000 – 600 B.C [మలివేదనాగరికత]

తొలివేద నాగరికత: [ఋగ్వేదనాగరికత అని కూడా పిలుస్తారు]
→ 1500 – 1000 B.C
→ వీరిని అధ్యయనం చేయడానికి ఉపయోగపడేది కేవలం – ఋగ్వేదం.

18/10/12

ఆర్థిక వ్యవస్థ —

a) ఋగ్వేదకాలం నాటి :

→ 1500 – 1000 B.C

→ పశుపోషణ ఆర్థిక వ్యవస్థ [Pastoral]

→ వ్యవసాయం చాలా తక్కువ.

→ ఒకే ఒక పంట గురించి ఋగ్వేదంలో వుంది. అది – యవ.

→ యవలు అనగా గోధుమలు, బార్లీ.

→ ముఖ్య పరిశ్రమలు

→ వస్త్ర

→ కుండల

→ ఆభరణాల

→ వడ్రంగి

→ లోహ పరిశ్రమలు.

→ ఆర్యులు ఉపయోగించిన మొదటి లోహం : అయ (రాగి, కాంస్యం)

→ సువర్ణ నిష్క

→ కొంత విలువ గలిగిన బంగారు ఆభరణం కావచ్చు. (Equal to నాణెం)

b) మలివేదకాలం —

→ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ.

→ ప్రధాన పంట వ్రీహి (వరి).

→ ఇనుము మొదటిసారిగా వాడుకలోకి వచ్చింది.

→ ఇనుముకు వేదాలలో వాడిన పదం కృష్ణ అయ / శ్యామ అయ.

→ తొలిసారిగా నగరాల అభివృద్ధి [గంగానది తీరాన ప్రాంతంలో]

→ గంగా-యమునాలలో అభివృద్ధి చెందిన తొలి నగరాలు :

→ కౌశాంబి

→ హస్తినాపూర్ [U.P]

→

సామాజిక వ్యవస్థ :—

ఋగ్వేదకాలం :

→ పితృస్వామ్యత సమిష్టి కుటుంబ వ్యవస్థ. దీనిని ఋగ్వేదంలో కులప అన్నారు.
↓ (కులప) పితృస్వామ్యత కుటుంబ అధిపతి.

→ కులవ్యవస్థ ఆవిర్భవించలేదు. కాని వర్గ వ్యవస్థ ఉన్నది.

1. పురోహిత వర్గం
2. యుద్ధవీరుల వర్గం
3. సామాన్య వర్గం.

→ ఈ వర్గాలలో social mobility కలదు. అనగా ఒక వర్గం నుండి మరొక వర్గానికి మారవచ్చును.

→ also professional mobility

→ సహపంక్తి భోజనాలు కలవు.

→ Inter class marriages.

→ అంతర్వర్గ వివాహాలు 2 రకాలు

- అనులోమ వివాహం: H.class male + low class female
- ప్రతిలోమ వివాహం: High class female + low class male.

→ సామాజిక వివక్షత లేదు.

→ లింగ వివక్షత కూడా లేదు.

→ బహుభార్యత్వం (polygyny), బహుభర్తృత్వం (polyandry) కల్పించబడింది.

→ బాల్యవివాహాలు నిషేధం.

→ పురుషులతో పాటు స్త్రీలకు విద్యావకాశాలు.

ఆధారాలు Women Scholars : [మహిళా మేధావులు].

→ విశ్వవర

→ స్వయంవర

→ లోపాముద్ర

→ ఘోష [ఋషి ని గౌరవించేవారు].

→ నియోగ అనే సాంప్రదాయం

→ సంతానం లేని వితంతువు భర్త సోదరుని వివాహం చేసుకోవడం.

→ సతి ప్రస్తావన ఋగ్వేదంలో వుంది. But ఇది symbolic.

19/10/12

మలి వేద కాలం: —

→ కులవ్యవస్థ ఆవిర్భావం.

→ కులవ్యవస్థ కూడా వుంది, లింగ వివక్షత also.

→ అనులోమ వివాహాలు మాత్రమే అనుమతించబడ్డాయి.

→ బాల్యవివాహాలకు అనుమతి వుంది

→ వితంతు వివాహాన్ని నిషేధించారు. సతీసహగమనం వుంది.

→ బహుభార్యాత్వం కలదు.

→ 8 రకాల పద్ధతుల వివాహాలు కలవు:

1. బ్రహ్మ వివాహం
   - → పెద్దలు కుదిర్చిన, శాస్త్రాల ప్రకారం వివాహం.
2. దైవ వివాహం:
   - → పురోహితులకు మాత్రమే అర్హులు.
   - → యజ్ఞం చేసినపుడు దక్షిణకు బదులుగా కుమార్తెనిచ్చి వివాహం చేయడం.
3. అర్ష వివాహం:
   - → ఎద్దు, 1 ఆవును కన్యాశుల్కంగా ఇచ్చే వివాహం.
4. ప్రజాపత్య వివాహం:
   - → ఆర్థిక లావాదేవిలు లేకుండా జరిగేది.
5. గాంధర్వ వివాహం:
   - → క్షత్రియులకు (రాజు) మాత్రమే
   - → marriage at first sight.

6. అసుర వివాహం:

→ డబ్బులకు సంబంధించినది.

→ marriage by purchase

7. రాక్షస వివాహం:

→ అమ్మాయిని ఎత్తుకుని వెళ్లి పెళ్లి చేసుకోవడం.

→ marriage by capture

8. పైశాచ వివాహం:

→ బలవంతంగా ఎత్తుకుని వెళ్లి పెళ్లి చేసుకోవడం.

పరిపాలన – రాజకీయ పరిస్థితులు:—

ఋగ్వేద కాలం:—

→ ప్రజాస్వామ్య, గణతంత్ర వ్యవస్థ వుంది.

→ ప్రతి జనకు (తెగ) ఒక రాజన్ వుండేవాడు.

→ ప్రతి తెగకు 4 అసెంబ్లీలు కలవు.

1. సభ
2. సమితి
3. విధాత
4. గణ

రాజన్ విధులు

→ జన, పశు ల ప్రాణాలను కాపాడడమే వారి పవిత్ర విధి.

→ జనపదాలు (రాజ్యాలు) ఏర్పడలేదు. కారణం సంచార జీవితం వుండటమే.

→ యుద్ధాలకు ఋగ్వేదంలో గవిష్టి అనే పదం వాడబడింది. [గ అనగా గోవులు].

→ జరిగిన ప్రధాన యుద్ధం దశరాజ్ఞ. ఇది భరత తెగ రాజన్ సుదాస vs పురు తెగ రాజన్ పురుకుత్సుల మధ్య జరిగింది + 9 ఇతర తెగలు.

→ ఈ యుద్ధం పరుష్ణి (ప్రస్తుతం రావి నది) ఒడ్డున జరిగింది. భరత తెగ విజయం సాధించింది.

→ భరత తెగ వలన భారత దేశానికి ఆ పేరు వచ్చింది.

భరతుడు
- దుష్యంతుడు
- శకుంతల
  - మేనక
  - విశ్వామిత్ర

[not accepted].

→ రాజన్‌కు సహాయం చేసే అధికారులు

1. పురోహితుడు
2. సేనాధిపతి
3. గ్రామణి
4. వ్రజపతి [పచ్చిక బయళ్ళ అధిపతి].
5. స్పాస [గూఢచారి]

ఆదాయ మార్గాలు:—

→ పన్నుల వ్యవస్థ లేదు.

→ యుద్ధంలో జయించిన సంపద ప్రధానమైన ఆదాయం.

→ స్వచ్ఛంధ విరాళాలు (బలి).

మలివేద కాలం:—

→ జనపదాలు ఏర్పడ్డాయి.

→ నిరంకుశ రాచరిక వ్యవస్థ.

→ రాజన్ విధి రాష్ట్రపరిరక్షణ.

→ పన్నుల వ్యవస్థ ఏర్పాటు

→ వసూలు చేయబడిన తొలి పన్ను "భాగ". [మనదేశంలో].

→ 'భాగ'గా 1/8 వంతు పంటని చెల్లించాలి.

→ ఉద్యోగులు: [ఋగ్వేదకాలానికి భిన్నంగా]

భాగదుగ (పన్నులు వసూలు చేసే అధికారి)

సంగ్రహీత్రి (కోశాధికారి)

→ ద్వాదశరత్నిన్ — మలివేద కాలంలో 12 మంది అధికారులు.

మతం:

→ త్రిదత మతం

ఋగ్వేదకాలం:—

20/10/12

→ ప్రకృతి శక్తి ఆరాధన తెలిపిస్తుంది.

→ ఋగ్వేదంలో 33 మంది దేవతల ప్రస్తావన ఉంది. అందరూ ప్రకృతి శక్తులు.

→ ప్రధాన దైవం ఇంద్రుడు (వాతావరణం) మరియు యుద్ధ దైవంగా కూడా భావించేవారు.

→ ఇంద్రుడికి గల బిరుదులు : [250 శ్లోకాలు].
- → పురంధర
- → జితేంద్ర
- → శతక్రతు (100 శక్తులు కల)
- → సోమప

అగ్ని

→ 200 శ్లోకాలున్నాయి

వరుణ నీటి దైవం

వాయు: గాలిని దైవంగా పూజించేవారు

త్వాష్ట్రి అగ్నిపర్వతం స్త్రీ దేవత.

మారుత్ పిడుగులు

అశ్విన్
- → దేవతలు ఇద్దరు
- → medicinal plants కి సంబంధించిన దేవతలు.

ఉషస్సు: ఉషస్ → సూర్యోదయం కాంతి [దేవత]

సావిత్రి : సూర్యకాంతి [Goddess of light].

అదితి : భూమాత

→ విగ్రహారాధన, దేవాలయాలు లేవు

→ పూజాపద్ధతులు :
- → ప్రార్థన
- → నైవేద్యాలు
- → సోమ అనే పానీయాన్ని అందించేవారు.

→ ప్రధానంగా వీరు పశు, ప్రజ ను కోరుకొనేవారు.
↳ (పిల్లలు)

మలి వేదకాలం : —

→ త్రిమూర్తులు ఆవిర్భవించారు.

1. ప్రజాపతి (బ్రహ్మ) (సృష్టికర్త)
2. విష్ణువు (లోకరక్షకుడు)
3. రుద్రుడు (చెడు వినాశకారి).

→ ఋగ్వేద దేవతల ప్రాధాన్యత తగ్గింది (అష్టదిక్పాలకులుగా మారారు).

పూజా పద్ధతి : —

→ యజ్ఞయాగాది క్రతువు (ఖర్చులతో కూడుకున్నవి).

→ వేదాంత చింతన (ఆధ్యాత్మికత పెరిగింది).

4. మౌర్యుల పూర్వ యుగం : —

→ 600 B.C — 300 B.C [Pre Mouryan Age]

→ also called బుద్ధుని యుగం.

→ షోడశ మహా జనపదాల యుగం

Imp రాజకీయ పరిస్థితులు —

→ 16 రాజ్యాల గురించి బౌద్ధ గ్రంథం " అంగుత్తర నికాయ" సమాచారమిస్తుంది.

→ పాళీ భాషలో రాయబడింది.

1. మగధ
   → రాజగృహము (గిరివ్రజ).
   → తరువాత పాటలీపుత్రానికి మార్చబడినది.

2. కోసల
   → రాజధాని శ్రావస్తి నగరం

3. కాశీ రాజ్యం
   → వారణాసి

4. శౌరసేన రాజ్యం
   → మధుర.

5. కురు
→ హస్తినాపూర్
→ ఇంకొక రాజధాని ఇంద్రప్రస్థ.

6. వత్స రాజ్యం:
→ కౌశాంబి

7. పాంచాల రాజ్యం
→ అహిచ్ఛత్రము

8. వజ్జి రాజ్యం/ లిచ్ఛవి రాజ్యం
→ వైశాలి

9. మల్ల రాజ్యం
→ పావ నగరం
→ కుశి రెండవది.

} ఇవి రెండు గణతంత్ర రాజ్యాలు.

10. అంగ రాజ్యం
→ చంపా

→ ఈ 10 రాజ్యాలు గంగా– మైదాన ప్రాంతాలలో కలవు.

11. అవంతి రాజ్యం
→ ఉజ్జయిని

12. చేది రాజ్యం
→ సుక్తిమతి

} మధ్యప్రదేశ్‌లో కలవు.

13. మత్స్య రాజ్యం
→ విరాటనగరం

} రాజస్థాన్

14. గాంధార
→ తక్షశిల

15. కాంభోజ రాజ్యం
→ రాజపురం

~~16.~~

} వాయువ్య భారతదేశంలో కలవు.

16. అస్మక రాజ్యం
→ పోదన

[Now: నిజామాబాద్ & నాందేడ్]

} దిగువ గోదావరి ప్రాంతం ఏకైక దక్షిణ భారతదేశ రాజ్యం.

GS-I
gmp

మగధ రాజ్యం :—

→ 16 రాజ్యాలు కలిసి మగధ రాజ్యంగా ఆవిర్భవం

→ 3 వేరు వేరు రాజవంశాలు పాలించాయి.

1. హర్యాంక
2. శిశునాగ
3. నంద వంశం.

హర్యాంక వంశం :—

a. బింబిసారుడు :—

→ హర్యాంక వంశ స్థాపకుడు

→ బహుముఖ వ్యూహాన్ని అనుసరించాడు. అవి.

1. యుద్ధం
   Eg: అంగ రాజ్యాన్ని జయించాడు.
2. వైవాహిక సంబంధాలు
   Eg: కోసల మహాదేవిని వివాహమాడాడు.
   కాశీ రాజ్యాన్ని వరకట్నంగా తీసుకువచ్చింది.
3. మైత్రీసంబంధాలు
   Eg: అవంతి రాజు మహాసేనుడు మలేరియా బారిన పడ్డాడు. ఇతని బింబిసారుడు జీవక అనే వైద్యుణ్ణి పంపించాడు. ఇతను బుద్ధుని కలుసుకున్నాడు.

30/10/12

b. అజాతశత్రువు :—

→ పితృహంతకుడు

→ కేవలం యుద్ధాల ద్వారానే రాజ్యవిస్తరణ.

1. కోసల రాజ్యం.
2. వజ్జి రాజ్యం
3. మల్ల రాజ్యం

} జయించిన రాజ్యాలు.

C. ఉదయన

→ సేనాపతి శిశునాగుడు ఇతనిని అంతమొందించాడు.

→ హర్యాంక వంశం అంతమయింది.

2. శిశునాగవంశం

శిశునాగుడు

→ అవంతి రాజ్యాన్ని జయించాడు.

కాలశోకుడు:

→ ఇతని సేనాధిపతి మహాపద్మనంద ఇతనిని అంతమొందించాడు.

3. నందవంశం: —

మహాపద్మనందుడు: —

→ శూద్రుడు [మొట్టమొదటి].

→ ఇతను జైనమతస్థుడు.

→ వాయువ్య భారతదేశంలోని 2 రాజ్యాలు తప్ప మిగతావి జయించాడు.

1. గాంధార
2. కాంభోజ.

→ కురు
→ పాంచాల
→ చేది
→ మత్స్య
→ శౌరసేన
→ అస్మకరాజ్యం.

} జయించినవి కొన్ని రాజ్యాలు.

→ దక్షిణాదిని జయించిన తొలి చక్రవర్తి.

(Imp) → మగధ రాజులందరిలో గొప్పవాడు.

ధననందుడు: —

→ చంద్రగుప్త మౌర్యుడు ఇతనిని అంతమొందించాడు.

→ 600 B.C కాలంలో ఇరానియన్ (పర్షియన్) లు గాంధార, కాంభోజాలను ఆక్రమించారు

→ ఇరాన్ ఆ కాలంలో ఒక సామ్రాజ్యం.

→ వాయువ్య భారతదేశంలో రాజ్యస్థాపన చేసిన ఇరానియన్లు:

1. సైరస్
2. డేరియస్-I.

→ హెరిడోటస్ [The father of History 5 B.C] వీరి గురించి రాశాడు [ఇరాన్ సామ్రాజ్యం గురించి]

→ ఇతను రాసిన గ్రంథం: Histories.

→ 329 B.C లో అలెగ్జాండర్ దండెత్తి ఆక్రమించుకున్నాడు ఇరాన్ రాజ్యం కుప్పకూలింది.

→ మాసిడోనియాను గ్రీకులు పాలించేవారు. ఇది ఎంతో బలమైన రాజ్యం.

→ 334 B.C లో అలెగ్జాండర్ మాసిడోనియాకు రాజు అయినాడు [ప్రపంచ విజేత].

→ Europe
→ Africa } అలెగ్జాండర్ ఆక్రమించుకున్నాడు.
→ Asia

→ డేరియస్-III ఇరానియన్లలో చివరివాడు.

(Imp) → తక్షశిలను అంభి అను రాజు పాలిస్తున్నాడు. ఇతను అలెగ్జాండర్‌ను భారత్‌కు ఆహ్వానించాడు. [327-325 B.C]

→ అంభికి పోరస్ అనే శత్రువు ఉండేవాడు. ఇతనిని అంతమొందించడానికి అలెగ్జాండర్‌ని ఆహ్వానించాడు. (India లో వున్నా)

→ అలెగ్జాండర్ ఇండియాకి ఖైబర్ కనుమల ద్వారా వచ్చాడు.

→ ఇతను చేసిన ప్రధాన యుద్ధం: హైడాస్పస్ (జీలం), పోరస్‌ను ఓడించాడు.

(Imp) → బియాస్ నదికి పశ్చిమాన ఉన్న ప్రాంతాలన్నింటిని జయించాడు.

→ అలెగ్జాండర్ India పై దండెత్తినపుడు మగధరాజు ధననందుడు.

→ 323 B.C లో బాబిలోనియాలో జ్వరంతో చనిపోయాడు. ఇతనికి వారసులు లేరు. కాని సైన్యాధిపతులు రాజ్యపాలన చేశారు.

Europe — మాసిడోనియా కిందుగా
Africa — Egypt
Asia — సిరియా కిందుగా
↳ సెల్యూకస్ నికెటర్ అనే సైన్యాధిపతి పాలించాడు.

→ సెల్యూకస్ స్థాపించిన సామ్రాజ్యాన్ని సెల్యూసిడ్ అంటారు.

ఆర్థిక అంశాలు [600—300 B.C] :—

Imp → లోహపు నాణెలు మొదటిసారిగా మనదేశంలో ప్రారంభం [600 B.C] — ఆహత నాణెలు.
వీటికి చరిత్రకారులు 'punch marked coins' అని పేరు పెట్టారు.

→ ఇవి వెండి, రాగి తో తయారుచేయబడినవి.

→ ఏ రకమయిన లిపి కాని, ఏ రాజుకు సంబంధించిన విషయాలు కాని వుండవు.
కాని కొన్ని ముద్రలు మాత్రం వుండేవి. [జంతువులు, పక్షులు etc].

→ చరిత్ర తెల్సుకోవడానికి ఇవి ఉపయోగపడదు.

→ శ్రేణుల వ్యవస్థ [Guilds] ప్రారంభం. [వర్తక సంఘాలు]. [ఈ రోజుల్లో Banking తో సమానం]

Eg : కోలిక శ్రేణి [బట్టలు నేసేవారు].
కులల శ్రేణి [కుండలు తయారుచేసేవారు]
తైలక శ్రేణి [నూనెలు తయారుచేసేవారు].
చోరక శ్రేణి [దొంగల సంఘం].

→ గంగా మైదాన ప్రాంతాలలో నగరాల అభివృద్ధి. [120 మహానగరాలున్నట్లు ఆ కాలం నాటి సాహిత్యం చెబుతుంది].

31/10/12

నూతన మతాల ఆవిర్భావం :—

6th B.C కాలంలో 62 మత ఉద్యమాలు ప్రారంభం — అవైదిక/శ్రామణ ఉద్యమాలు అని కూడా అంటారు {బ్రాహ్మణులకు వ్యతిరేకం}.

1. బౌద్ధమతం :—

→ 563B.C — 486 B.C [బుద్ధుని జీవిత కాలం].

→ శాక్య తెగకు చెందిన వాడు. క్షత్రియ కులస్థుడు.

→ తండ్రి : శుద్ధోధన (కపిలవస్తు రాజు) → Nepal లో వుంది.
తల్లి : మహామాయ.

→ బుద్ధుని జీవితంలోని 5 ప్రధాన సంఘటనలను పంచమహాకళ్యాణాలు అంటారు.

1. జననం

→ లుంబినిలో జన్మించాడు. [Nepal]

→ జననానికి symbol – తామర పుష్పం.

→ అసలు పేరు సిద్ధార్థుడు.

→ గౌతమి ప్రజావతి పినతల్లి ఇతనిని పెంచింది [సన్యాసాన్ని తీసుకున్న తొలి మహిళ – బౌద్ధమతం].
[Budhist Nun].

2. మహాభినిష్క్రమణ: —

→ బుద్ధుని 29వ ఏట జరిగింది [సన్యాసం].

→ symbol – Horse.

→ బుద్ధునికి ఇష్టమైన గుర్రం – కంటక.

→ సిద్ధార్థుని భార్య యశోధర.

→ కుమారుడు రాహుల్.

3. సంబోధి:

→ బుద్ధుడికి జ్ఞానోదయం కావడం [35వ ఏట]

→ గయలో జరిగింది [Bihar] – నిరంజన్ నది ఒడ్డున 49 రోజుల పాటు ధ్యానం.

→ symbol – బోధి వృక్షం.

→ విద్యనందించిన ఇద్దరు గురువులు:

1. అలారకలాము
2. ఉద్రక.

→ జ్ఞానోదయం పొందిన తరువాత వచ్చిన పేర్లు

→ బుద్ధుడు [జ్ఞానాన్ని పొందినవాడు].

→ తథాగతుడు [సత్యాన్ని తెలుసుకున్నవాడు].

4. ధర్మచక్రపరివర్తన —

→ సారనాథ్‌లో జరిగింది (కాశీ) – బుద్ధుడి యొక్క తొలి బోధన [బౌద్ధమత జన్మస్థలం].

→ symbol: 8 గీతలు కలిగిన చక్రం. 

5. మహాపరినిర్వాణ —

→ కుశీనగరంలో మరణించాడు [U.P]

→ symbol: స్తూపము.

Q: బుద్ధుని జీవితంలోని ఏ సంఘటన వైశాఖ పౌర్ణమి నాడు, బోధివృక్షం దగ్గర జరిగింది ?


1. జననం 2. మహాపరినిర్వాణం 3. సంబోధి 4. ధర్మచక్రపరివర్తన.

స్తూపం : —

→ బుద్ధుని అస్థికలపైన నిర్మించబడిన పవిత్ర కట్టడం.

→ స్తూపాలు 3 రకాలు.

1. ధాతుగర్భ స్తూపాలు :
   → అస్థికలపైన నిర్మించబడినవి.
2. పారిభోజక స్తూపాలు :
   → పవిత్ర గ్రంథాలపై నిర్మించబడినవి.
3. ఉద్దేశిక స్తూపాలు :
   → విలువైన వస్తువులను నిక్షిప్తం చేశారు.



స్తూపం.

బౌద్ధమత కట్టడాలు

→ 3 రకాలు.

- స్తూపాలు
- చైత్యాలు
  → ప్రార్థనా మందిరాలు
- విహారము / ఆరామము.
  → బౌద్ధ సన్యాసుల యొక్క నివాసము.

బౌద్ధమత వర్గాలు :

→ 2 రకాలు.

- భిక్షువు / భిక్షుణి
  → సన్యాసులు
- ఉపాసక / ఉపాసిక
  → సంసార జీవితాన్ని గడుపుతూ సన్యాస జీవితాన్ని గడిపేవారు.

01/11/12


బౌద్ధమత సిద్ధాంతాలు :—

Q: గౌతమ బుద్ధుని గురించి సరియైన వాక్యం.

a. Thiest (b) Athiest c. polythiest d. monothiest (e) Agnostic [అజ్ఞేయవాదులు]

1. నాలుగు ఆర్యసత్యములు.
   - a. దుఃఖ
   - b. కోరికలే దుఃఖానికి కారణం.
   - c. దుఃఖాన్ని నివారించవచ్చు [నిరోధ].
   - d. మార్గ

2. అష్టాంగ మార్గము.
   - a. సరైన మాట
   - b. సరైన క్రియలు
   - c. దృష్టి [సంపూర్ణమైన మంచి ఆలోచన].
   - d. మంచి లక్ష్యం
   - e. ప్రయత్నాలు సక్రమంగా వుండాలి.
   - f. జీవనోపాధి సక్రమంగా వుండాలి.
   - g. సరియైన చైతన్యము
   - h. సరియైన ధ్యానము.

→ అష్టాంగ మార్గాలను సూచించేది Symbol — 

3. ప్రతీత్య సముత్పాద సిద్ధాంతం [Cause & effect Relation effect].
   ↳ కార్యకారణ సంబంధ సిద్ధాంతం

4. మధ్యే మార్గము [middle path]

బౌద్ధమత సమావేశాలు —

S.NO.	నగరం	సం॥రం	అధ్యక్షుడు	సమకాలికులు	ఉద్దేశం/కారణం	ఫలితములు
1	రాజగృహ	483 B.C	మహాకశ్యప	అజాతశత్రువు	బుద్ధుని బోధనలను గ్రంథస్థం చేయడం	1. బుద్ధుని శిష్యుడు ఆనందుడు సుత్తపిటక గ్రంథాన్ని రాశాడు. [బుద్ధుని బోధనలు]. 2. ఉపాలి అనే శిష్యుడు వినయపిటక రాశాడు [ప్రవర్తనా నియమావళి].
2.	వైశాలి	383 B.C	సబాకమి	కాలశోకుడు	రెండు బౌద్ధ వర్గాల మధ్య సయోధ్య కోసం	→ బౌద్ధమతం రెండుగా చీలిపోయింది. 1. మహా సాంఘిక 2. స్థవిరవాదులు / థేరవాదులు
3.	పాటలీపుత్రం	250 B.C	మొగలిపుత్త తిస్స	అశోకుడు	వివిధ సంఘాలను చర్చించుటానికి.	1. అభిధమ్మ పిటక రాయబడింది. 2. ప్రచారక సంఘాలను ఏర్పాటు చేశారు.
4.	కాశ్మీర్‌లోని [కుండలవనం]	క్రీ.శ 1 A.D	వసుమిత్ర ఉపాధ్యక్షుడు: అశ్వఘోష	కనిష్కుడు	బౌద్ధమతంలోని 18 శాఖలను ఏకం చేయడం	→ 18 శాఖలు 2 ప్రధాన శాఖలుగా ఏర్పడ్డాయి. 1. హీనయానము 2. మహాయానము.

02/11/12

హీనయాన	మహాయాన
→ మార్పుని వ్యతిరేకించేవారు (Antichangers)	→ కాలానుగుణంగా మార్పులను ఆహ్వానిస్తారు.
→ పాళి భాషను కొనసాగించారు	→ సంస్కృత భాషను కొనసాగించారు.
→ విగ్రహారాధనను తిరస్కరించారు. బుద్ధుని యొక్క symbols ని పూజిస్తారు.	→ విగ్రహారాధనను పాటిస్తారు [India లో మొదటి సారి].
→ ప్రతి వ్యక్తి తన మోక్షం కోసం స్వయంగా ప్రయత్నం చేయాలి.	→ అందరికీ మోక్షం [solvation to all].
→	బోధిసత్వ విగ్రహాలను కూడా పూజించేవారు. ↓ [బుద్ధుని యొక్క పూర్వ జన్మలు].

1. అవలోకితేశ్వర [పద్మపాణి]
2. వజ్రపాణి
3. మంజుశ్రీ [అమితాభలో జన్మించాడు].
4. రత్నసంభవ
5. పద్మసంభవ
6. అమితాభ

NOTE
→ Future బుద్ధుడు – మైత్రేయ. [రాబోయే జన్మలను కూడా బోధిసత్వగా పూజిస్తారు].
→ 5th A.D – వజ్రయాన అనే మూడవ శాఖ ప్రారంభమయింది.

వజ్రయానం

→ మాంత్రిక శక్తులను నమ్మారు
→ తాంత్రిక సంపర్కం
} మోక్షం కోసం మార్గాలు.

→ వజ్రయానం జన్మస్థలం – అమరావతి.
→ బౌద్ధమతం అంతరించే కారణం అయ్యింది [India లో]

Imp → తారలు – బోధిసత్వుల భార్యలు.

బౌద్ధమత ప్రచారకులు:—

→ china [మహాయాన] — కుమారజీవ
— కేశ్యూపమాలంగ

→ శ్రీలంక [థేరవాదులు] — మహేంద్ర
— సంఘమిత్ర } అశోకుని యొక్క కుమారుడు, కుమార్తె.

→ థేరవాదం తరువాత మహాయానంలో కలిసిపోయింది [1వ శతాబ్దంలో].

→ నేపాల్ [వసుబంధు] — వసుబంధు
మహాయాన

→ ఆగ్నేయాసియా దేశాలు — [హీనయాన] — శ్రీజ్ఞాన
&
బర్మా

(*) → టిబెట్ [వజ్రయానం] [8th A.D] — పద్మసాంభవ
— శాంతరక్షిత
— అతీశదీపాంకర

జైనమతం:—

→ 24 మంది తీర్థంకరులు కలరు.

→ తీర్థంకర అనగా వంతెనను నిర్మించేవాడు

మొదటి తీర్థంకరుడు — వృషభనాథుడు (ఆదినాథుడు).
Symbol — ఎద్దు.

22 వ వాడు — అరిష్టనేమి (నేమినాథ).
Symbol — సముద్రపు గవ్వ

23 వ వాడు — పార్శ్వనాథుడు
Symbol — పాము.

24 వ వాడు — వర్ధమాన మహావీరుడు
Symbol — సింహం.

→ మొదటి 22 మంది – పౌరాణిక పురుషులు [mythological].

→ 23, 24 తీర్థంకరులు – చారిత్రక పురుషులు.

23 వ తీర్థంకరుడు : — [పార్శ్వనాథుడు]

→ క్రీ.పూ 8 వ శతాబ్దానికి చెందినవాడు.

→ కాశీ రాజైన అశ్వసేనకు జన్మించినాడు.

→ తల్లి – వామలాదేవి.

→ 30 వ ఏట సన్యాసం తీసుకున్నాడు.

→ స్థాపించిన నూతన మతం నిగ్రంథ.

→ ఈ మతం 4 సూత్రాలు

1. అహింస
2. అసత్య
3. అపరిగ్రహ [సంపదను ఆర్జించకండి].
4. అస్తేయ [దొంగతనాలు చేయకూడదు].

మహావీరుడు —

→ 24 వ తీర్థంకరుడు

→ 540 B.C లో కుండగ్రామంలో జన్మించాడు.

→ 468 B.C లో పావ లో మరణించాడు [సల్లేఖన వ్రతాన్ని ఆచరించడం ద్వారా].

→ జ్ఞాత్రిక వంశస్థుడు.

→ తండ్రి : సిద్ధార్థ

→ తల్లి : త్రిశాలదేవి.

→ భార్య : యశోధ

→ కుమార్తె : ప్రియదర్శ.

(imp) → అల్లుడు : జామాలి [మహావీరుడి మొట్టమొదటి శిష్యుడు].

→ నిగ్రంథ మతంలో చేరాడు. 42 వ ఏట తీర్థంకరుడయ్యాడు.

→ శిష్యులిచ్చిన బిరుదు

→ కేవలి [కైవల్య జ్ఞానమును పొందినవాడు]

→ జిన [జయించినవాడు / విజేత]

↳ పంచేంద్రియాలను.

(*) అప్పటినుంచి నిగ్రంథ మతానికి జిన అనే పేరు వచ్చింది [జైన]

→ మొత్తం కోసం సల్లేఖన వ్రతాన్ని పాటించాలి. [అన్న పానీయాలను వదిలివేయాలి].

(Imp) (NOTE) జైన మతస్థాపకుడు : 23వ తీర్థంకరుడు.

చారిత్రకంగా — 23 వ తీర్థంకరుడు

సాంప్రదాయ పరంగా - 24 తీర్థంకరుడు మొదటి

03/11/12

జైనమత ప్రధాన సిద్ధాంతాలు :—

1. పంచ సూత్రాలు
    1. అహింస
    2. అసత్య
    3. అపరిగ్రహ
    4. అస్తేయ } పార్శ్వనాథుడు
    5. బ్రహ్మచర్యం (మహావీరుడు చేర్చాడు).

2. త్రిరత్నాలు
    1. సమ్యక్ క్రియ
    2. సమ్యక్ జ్ఞానం
    3. సమ్యక్ విశ్వాసం

3. తత్వాలు
    1. శాద్వాద [బహుశా జరగవచ్చు]
    2. అనేకాంతవాద [ప్రతి జీవికి ఒక ఆత్మ].

4. సాహిత్యం
    → 14 పవిత్ర గ్రంథాలు. వాటికి పూర్వములు అని పేరు.

→ క్రీ.శ 6 వ శతాబ్దంలో వల్లభనగరంలో (Gujarath) లో జైనమత సమావేశం జరిగింది. అధ్యక్షుడు దేవర్ధి క్షమ శ్రమణ.

→ ఈ సభలో 14 పూర్వములను 12 అంగాలుగా రాసుతున్నారు.

→ ప్రాకృత భాషలో రాయబడ్డాయి.

జైనమతంలో చీలికలు :—

→ 300 B.C కాలంలో 2 గా చీలిపోయింది.

శ్వేతాంబర

→ స్థానికంగా ఉండాలనుకున్నవారు
స్థూలభద్ర.

→ తెల్లని వస్త్రాలు ధరిస్తారు

→ 23వ తీర్థంకరుల అనుచరులు

దిగంబర

→ భద్రబాహు

→ వస్త్రాలు ధరించరు.

→ 24వ తీర్థంకరుడి అనుచరులు

→ జైనమత చరిత్రకు సంబంధించిన సమాచారం కలిగిన జైన గ్రంథం - పరిశిష్టపర్వన్
- హేమచంద్రుడు రచించాడు

(imp) → తీవ్రమయిన కరువు కాటకాలు ఏర్పడటం వలన 12,000 మంది భద్రబాహు నాయకత్వంలో శ్రావణబెళగొళకు వలస వెళ్లడం జరిగింది. వీరు దిగంబరులుగా మారారు.
↓
(Karnataka)

- → మహావ్రత [సన్యాసులు]
  - → వారు మాత్రమే శ్వేతాంబర, దిగంబర Rules ని follow అవుతారు.
- → అనువ్రత
  - → వారు follow కావల్సిన అవసరం లేదు.

→ శ్రావణబెళగొళలో 56.5 అడుగుల కలిగిన ఏకశిలా విగ్రహం గోమటేశ్వర విగ్రహం.
(బాహుబలి).

→ గోమటేశ్వరుడు మొదటి తీర్థంకరుడి [వృషభనాథుడు] కుమారుడు.

(imp) → క్రీ.శ 10వ శతాబ్దంలో చాముండరాయలు అనే ఒక ప్రధానమంత్రి (mysore) ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాడు.

→ గోమటేశ్వరుడు మొత్తం నగ్నంగా ఉంటాడు.

(imp) → శ్రావణబెళగొళలో 12 సం॥ లకొకసారి జరిగే ఉత్సవం - మహామస్తకాభిషేకము.

అజీవిక మతం: —

→ స్థాపించిన వారు – మక్కలి గోసాల పుత్ర

→ వర్ధమాన మహావీరుడి స్నేహితుడు.

→ ప్రధానమైన సిద్ధాంతం నియతి. [లేదా విధి].

→ 6వ శతాబ్దంలో ఈ మతం ప్రారంభం.
[6 B.C]

→ 2 B.C తర్వాత ఇది కనుమరుగయింది.

చార్వాక / లోకాయత మతం: —

→ స్థాపించిన వారు అజిత కేశ కంబలి.

→ ప్రధాన సిద్ధాంతాలు:

1. materialism [భౌతికవాదం]

2. నాస్తిక వాదం [Athesim]

→

మౌర్యుల యుగం

→ 300 B.C — 200 B.C

→ మొదటిసారిగా భారత ఉపఖండం [ఇండియా, దాని చుట్టు పక్క దేశాలు]ను పాలించిన వారు.

→ తమిళనాడు, Kerala [కావేరి నదికి దక్షిణాన వున్న ప్రాంతం] లు తప్ప మిగతా భాగం అంతా ఆక్రమించారు.

→ 2వ శిలాశాసనం, 13వ శిలాశాసనాలలో కావేరి నదికి దక్షిణాన వున్న ప్రాంతాన్ని చోళ, పాండ్య, కేరళపుత్ర లు పాలించేవారు అని రాయబడింది.

→ మౌర్యుల పరిపాలనకు తెలుసుకొను ఆధారాలు : సాహిత్యం, శాసనాలు, నాణేములు.

1. సాహిత్యం —

05/11/12

రెండు రకాల గ్రంథాలు లభ్యమవుతున్నాయి

- విదేశీ గ్రంథాలు
- స్వదేశీ గ్రంథాలు

(A) → మెగస్తనీస్ రాసిన ఇండికా గ్రంథం [గ్రీకుభాష]

↳ సెల్యూకస్ నికేటర్ ఇతనిని పంపించాడు [రాయబారిగా]

→ చంద్రగుప్తుని ఆస్థానంలో వుండేవాడు.

Imp → **వివాదస్పద వ్యాఖ్యలు**: [ఈ గ్రంథంలో]

1. భారతదేశంలో బానిస వ్యవస్థ లేదు.
2. భారతీయులకు వడ్డీ వ్యాపారం లేదు [తెలియదు].

Imp NOTE India లో వడ్డీ వ్యాపారం గురించి మొదటి సారిగా వివరించిన గ్రంథం - శతపథ - బ్రాహ్మణ

[కుసీథన్ - వడ్డీ వ్యాపారం].

3. భారతదేశంలో ఏడు కులాలున్నాయి.
4. భారతదేశంలో కరువు కాటకాలు లేవు.

(B) Natural History (లాటిన్).

→ 72 A.D ప్లినీ రాశాడు.

→ ఇతడు రోమ్ నివాసి. → మౌర్యుల యొక్క సైనిక బలమును గురించి ప్రస్తావించాడు

చతురంగబలాలు ← [6లక్షల కాల్బలం, 30వేల అశ్వికదళం, 9వేల గజదళం, 8వేల ర బలం

C. దివ్యావదన గ్రంథం :

→ టిబెట్ లో రాయబడిన బౌద్ధ గ్రంథం [బుద్ధుడి గురించి రాయబడింది] - టిబెటన్ భాషలో

D. శ్రీలంక బౌద్ధ గ్రంథాలు :

1. మహావంశ
2. దీపవంశ
3. కులవంశ
4. వంశత్థపకాశిని

} 'పాళి' భాషలో రాయబడినవి.

E. చైనీస్ గ్రంథాలు:

→ ఫాహియాన్ [గుప్తుల కాలంలో వచ్చాడు].

→ హ్యూయన్‌త్సాంగ్ [హర్షుడి కాలంలో వచ్చాడు]

→ యిత్సింగ్ [ఇత్సింగ్] → 7వ శతాబ్దం చివరలో వచ్చాడు.

స్వదేశీ గ్రంథాలు:

1. అర్థశాస్త్రం:

→ కౌటిల్యుడు / చాణక్య / విష్ణుగుప్త [4th B.C].

→ 1905 లో R. శామశాస్త్రికి కౌటిల్యుడి అర్థశాస్త్రం లభించింది. [సంస్కృతం. ఇది గ్రంథ-లిపిలో రాయబడింది].
↳ English లోకి అనువదించాడు.

→ మౌర్యుల పరిపాలన గురించి తెలియజేస్తుంది.

→ చంద్రగుప్తుని యొక్క ప్రధానమంత్రి అని నమ్మకం.

2. ముద్రారాక్షసం

→ విశాఖదత్తుడు రాశాడు

→ క్రీ.శ 5వ శతాబ్దానికి చెందినవాడు.

→ చాణక్య, చంద్రగుప్తులు నందవంశాన్ని అంతమొందించి మౌర్యరాజ్యాన్ని స్థాపించారని తెలుపుతుంది.

3. హర్షచరిత్ర:

→ 7వ శతాబ్దంలో బాణుడు రచించాడు.

→ మౌర్యరాజులలో చివరివాడు బృహద్రధుడు. ఇతని సేనాపతి పుష్యమిత్రశుంగ ఇతని హతమొందించాడని తెలుపుతుంది.

రాజతరంగిణి: —

→ 12వ శతాబ్దంలో కల్హణుడు రచించాడు.

→ భారతదేశంలో తొలి చరిత్రకారుడు. [శాస్త్రీయంగా రాశాడు].

→ కాశ్మీర్ చరిత్ర గురించి రాశాడు [కాశ్మీర్‌ను పాలించిన రాజుల గురించి].

→ శ్రీనగర్‌ను అశోకుడు నిర్మించాడని ఈ గ్రంథం చెబుతుంది.

పురాణాలు: —

→ రాజుల వంశావళి (వంశవృక్షం)ని తెలియజేస్తున్నాయి.

Imp అశోకుని శాసనాలు: —

→ చరిత్రకారులు వాటికి రాజాజ్ఞ [EDICTS]లు అని పేరు పెట్టారు.

→ మొత్తం 181 శాసనాలు 47 ప్రాంతాలలో లభ్యమయ్యాయి.

Imp → ఆంధ్రలో అశోకుని శాసనాలు దొరికిన ప్రాంతాలు:

1. ఎర్రగుడి
2. రాజులమందగిరి } కర్నూలు జిల్లా

→ అశోకుని శాసనాలు ప్రాకృత భాషలో వ్రాయబడినవి.

→ ప్రజల భాష: రాజభాష: ప్రాకృతం.

→ 2 రకాల లిపులు ఉపయోగించబడ్డాయి.

1. ఖరోష్ఠి (2 ప్రాంతాలు) → కుడి నుండి ఎడమ
2. బ్రాహ్మి (44 ప్రాంతాలు) → ఎడమ నుండి కుడివైపు.

→ ఖరోష్ఠి లిపి కేవలం వాయువ్య భారతదేశం [Pakisthan] లో మాత్రమే ఉపయోగించబడింది.

Imp → కాందహార్ (గాంధార) [Afghanisthan] — ద్విభాషా శాసనం
↓
[గ్రీకు, అరమైక్ భాషలను ఉపయోగించా
↓ గ్రీకులిపి ↓ అరమైక్ లిపి

47వ శాసనం.

గ్రీకు లిపి : ఎడమ నుండి కుడి

అరమైక్ : కుడి నుండి ఎడమకు.

(Imp) **భాషలు** : గ్రీకు, ప్రాకృతం, అరమైక్

లిపులు : గ్రీకు, అరమైక్, బ్రాహ్మి, ఖరోష్ఠి.

(Imp) → 1837 లో జేమ్స్ ప్రిన్సెప్ అనే బ్రిటిష్ ఇండాలజిస్ట్ బ్రాహ్మి లిపిని కనుగొన్నాడు

→ నారిస్ అనే వాడు ఖరోష్ఠి లిపిని కనుగొన్నాడు.

→ దేవనాంప్రియ, ప్రియదర్శి, రాజమగధ [అశోకుని బిరుదులు].

(Imp) → 1915 లో కర్ణాటకలో మస్కి శాసనం లభించింది. శాసనంలో అశోకుడు అని రాయబడింది. దీని ద్వారా అశోకుని యొక్క గొప్పతనం తెలిసింది.

→ అశోకుడి పేరున్న శాసనాలు (4)

1. మస్కి
2. నిట్టూర్
3. ఉదేగోలం
} కర్ణాటక
4. గుజ్జర [మధ్యప్రదేశ్].

06/11/12

అశోకుడి శాసనాలను చరిత్రకారులు 3 వర్గాలుగా విభజించారు

1. Rock edicts [శిలా శాసనం]
→ కొండపై వున్న బండ రాయిపై శాసనం వేస్తారు

2. స్తంభ శాసనాలు [Pillar Edicts]
→ రాయి స్తంభాలపై

3. గుహాలయ శాసనం [Cave Edicts]
→ గుహల గోడలపై శాసనాలు.

Eg:→ 14 శిలా శాసనాలు
[బండ రాయిపై 14 శాసనాలు]

→ 8 ప్రాంతాలలో వున్నాయి.

1. ఎర్రగుడి
2. ఆంధ్ర
3. సొపార
4. మహారాష్ట్ర
5. గిర్నార్ (జునాఘడ్)
6. గుజరాత్
7. కల్సి [డెహ్రాడూన్]
8. ధౌలి [ఒరిస్సా]
9. జౌగడ [ఒరిస్సా]
10. మన్సెరా [pak]
11. షాబాజ్గర్ [pak]
} ఖరోష్ఠి లిపి

(Imp) Eg: 2. భబ్రు శాసనం [West Bengal]

→ బౌద్ధమతంపై అశోకునికి గల నమ్మకం, ఇష్టాన్ని తెలియజేస్తుంది.

→ బుద్ధం శరణం గచ్ఛామి

→ ధమ్మం శరణం గచ్ఛామి

→ సంఘం శరణం గచ్ఛామి

2. స్తంభశాసనాలు: —

1. అలహాబాద్
2. రాంపూర్వా [బీహార్]
3. ఢిల్లీ – మీరట్
4. ఢిల్లీ – తోప్రా

→ 14వ శతాబ్దంలో Delhi ని పాలించిన ఫిరోజ్‌షా తుగ్లక్ వీటిని Delhi కి తరలించాడు.

[Delhi – మీరట్, ఢిల్లీ – తోప్రా].

3. గుహాలయ శాసనం

→ one and only

→ బారాబర గుహాలయ శాసనం [బీహార్].

→ బారబర కొండల్లో 4 గుహలను నిర్మించి, ఆజీవికులకు దానం ఇచ్చినట్లుగా ఈ శాసనంలో రాయబడింది.

నాణెములు —

Q: మౌర్యుల చరిత్రకు పెద్దగా ఉపయోగపడని ఆధారం.

1. స్వదేశీ గ్రంథాలు 2. విదేశీ గ్రంథాలు 3. శాసనాలు (4) నాణెములు.

→ ఇవి మౌర్యుల చరిత్ర చదవడానికి పెద్దగా ఉపయోగపడవు.

రాజకీయ పరిస్థితులు: —

1. చంద్రగుప్త మౌర్యుడు:

→ [321 BC – 297 BC]

→ గ్రీకు గ్రంథాలలో ఇతనిని శాండ్రకొట్టస్ అన్నారు.

→ 305 B.C లో సెల్యూకస్ నికేటర్‌తో యుద్ధం చేశాడు. సెల్యూకస్ నికేటర్

→ ఓడిపోయాడు. శాంతి సంధి జరిగింది.

1. కాబూల్
2. కాందహార్
3. బెలూచిస్తాన్

} వాయువ్య ప్రాంతాలను చంద్రగుప్తుడికి ఇచ్చాడు. దానికి ప్రతిఫలంగా సెల్యూకస్ నికేటర్‌కు 500 ఏనుగులను ఇచ్చాడు.

→ సెల్యూకస్ నికేటర్ కుమార్తెను చంద్రగుప్తుడు వివాహమాడాడు.

→ సెల్యూకస్ నికేటర్ మెగస్తనీస్‌ను రాయబారిగా చంద్రగుప్తుడి రాజ్యానికి పంపాడు.

→ శ్రావణ బెళగొళలో సల్లేఖన వ్రతం ఆచరించి చనిపోయాడు. ఈ విషయాన్ని "పరిశిష్ట పర్వన్" అనే గ్రంథం తెలియజేస్తుంది [జైన మతం].

బిందుసారుడు: —

→ 297 B.C – 272 B.C

→ అజీవిక మతస్థుడు

→ 'అమిత్రఘాత' అనే బిరుదు కలదు [శత్రువులను సంహరించేవాడు].

→ గ్రీకు గ్రంథాలలో 'అమిత్రోకేటస్' అని రాసుకున్నారు.

→ ఇద్దరు రాయబారులు కలరు:

1. డైమకస్ — సిరియా పాలకుడు ఆంటియోకస్ పంపించాడు.
2. డయనాసియస్ — ఈజిప్టును పాలిస్తున్న గ్రీకు చక్రవర్తి, టాలెమి ఫిలడెల్ఫస్ పంపాడు.

→ "దివ్యావదన గ్రంథం" ప్రకారం – తక్షశిలలో ఒక ప్రజా తిరుగుబాటు జరిగింది. అప్పుడు యువరాజు అశోకుడు ఆ తిరుగుబాటును సమర్థవంతంగా అణచివేశాడు.

అశోకుడు —

→ 268 B.C — 232 B.C.

→ 'మహావంశ' గ్రంథం ప్రకారం అశోకుడు తన 99 మంది సోదరులను చంపి రాజ్యానికి వచ్చాడు.

(Imp) → అశోకుడు కాలంలో జరిగిన సంఘటన కళింగ యుద్ధం. దీనిని XIII వ శిలాశాసనం చెబుతుంది.

→ 8 వ రాజ్య సం॥లో కళింగ యుద్ధం జరిగింది.

→ లక్షమంది సైనికులు చనిపోయారు, 1,50,000 మంది ఖైదీలుగా చిక్కారు.

→ చివరకు భేరీఘోష ను పూర్తిగా వదిలేసి, ధమ్మఘోషను ఆచరిస్తానని రాయబడినది

→ అశోక ధర్మానికి symbol — 

[24 చువ్వలుంటాయి].

→ 24 గంటలు ధర్మాన్ని పాటించాలి అని దానికి 24 గీతలు తెలుపుతాయి.

→ ధర్మప్రచారానికి పంపించబడిన అశోకుడి కుటుంబ సభ్యులు:

1. చారుమతి [కుమార్తె] – Nepal
2. మహేంద్ర, సంఘమిత్ర [కుమారుడు, కుమార్తె] – శ్రీలంక
   ↓
   [తామ్రపర్ణి] అని పేరు కలదు
3. సోనా, ఉత్తర – బర్మాకు వెళ్ళారు.
   ↓
   [సువర్ణభూమి]

→ అశోకుడు తన చివరికాలంలో 2 రాజ్యాలుగా విభజించాడు.

East భాగాన్ని – దశరథుడు [మనవడు].

పశ్చిమ భాగం – కునాల కు అప్పగించాడు [కుమారుడు]

→ దశరథుడు వేసిన శాసనం నాగార్జుని గుహాలయ శాసనం [బీహార్].

3 గుహాలను నిర్మించి ఆజీవకులకు దానమిచ్చాడు.

→ కునాల కుమారుడు – సంప్రతి [జైన మతస్థుడు] రెండు రాజ్యాలను ఏకం చేశాడు.

బృహద్రథుడు: —

→ పుష్యమిత్ర శృంగుడు × సేనాపతి (సేనాని) ఇతనిని అంతం చేశాడు.

→ మౌర్యుల పాలన అంతమయింది.

07/11/12

మౌర్యుల పరిపాలన విధానం :—

→ కేంద్రీకృత పరిపాలన [Centralised].

(Imp) → **అధికారగణము**

1. సమాహర్త — పన్నుల శాఖకు అధిపతి [chief tax collector].
2. సన్నిధాత — Treasury (కోశాధికారి)
3. 34 మంది అధ్యక్షులు: [ప్రస్తుతం principal secretary లాంటి వారు].

ఆకరాధ్యక్ష — గనులు, ఖనిజాలు

కుప్యాధ్యక్ష — అటవీశాఖ

* సీతాధ్యక్ష — వ్యవసాయ శాఖ

పణ్యాధ్యక్ష — వ్యాపార వాణిజ్యము

వివీతాధ్యక్ష — పచ్చిక బయళ్ల అధికారి.

పట్టణాధ్యక్ష — రేవు పట్టణాలకు అధిపతి

పౌతవాధ్యక్ష / మానాధ్యక్ష — కొలతలు, తూనికల అధికారి.

అక్షపాల అధ్యక్ష — గణాంకాల శాఖ

లక్షణాధ్యక్ష — నాణేలు ముద్రించే టంకశాల అధికారి.

→ **పరిపాలనా విభాగాలు**

మొత్తం రాజ్యం 4 రాష్ట్రాలుగా విభజించబడ్డాయి.

1. ఉత్తరాపథం — తక్షశిల [ప్రస్తుతం pak లోని ఇస్లామాబాద్].
2. అవంతీ పథం — ఉజ్జయిని [m.p]
3. దక్షిణాపథం — సువర్ణగిరి [ఎర్రగుడి, కర్నూలు]
4. ప్రాచ్య పథం (↓ East) — తోసాలి [ఒరిస్సాలోని ధౌళి] (→ present).

→ ప్రతి రాష్ట్రాన్ని పరిపాలించేది Governor — ఆర్యపుత్ర.

→ ప్రతి రాష్ట్రాన్ని ఆహారాలుగా విభజించారు. ప్రతి ఆహారానికి (↓ [జిల్లా]) ఇద్దరు అధికారులు.

రజుక — రెవెన్యూ పాలన

ప్రాదేశిక — పోలీసు అధికారి

→ ప్రతి గ్రామానికి గ్రామణి అధిపతిగా ఉండేవారు.

→ మెగస్తనీస్ ప్రకారం ప్రతి పట్టణంలో 30 మందితో కూడిన muncipal council ఉండేది. ఇది 6 కమిటీలుగా విభజించబడింది. [5గురు సభ్యులు ప్రతి కమిటీలో]

Eg: జనాభా లెక్కల కమిటీ —

సైనిక పాలన:—

→ 30 మందితో కూడిన council సైనిక పాలన నిర్వహిస్తుంది. వీరు 6 కమిటీలుగా విభజించబడ్డాయి. ఇందులో 6 విభాగాలుంటాయి.

1. కాల్బలం
2. అశ్వికదళం
3. గజదళం
4. రథబలం
5. నౌకాదళం
6. రవాణాశాఖ

NOTE

→ వీటికి అనుబంధంగా పటిష్ఠమైన గూఢచార వ్యవస్థ. ఇండికా గ్రంథంలో వారిని 'ఓవర్‌సీర్స్' అని పదం వాడారు.

↳ గ్రీకు [పర్యవేక్షకులు].

న్యాయపాలన:—

→ 2 రకాల న్యాయస్థానాలు:

- ధర్మస్థీయ
  → civil కేసులు విచారించేవాటికి
- కంటకశోధన
  → Criminal court

→ ఇండికాలో దొంగతనాలు లేవని, నేరాల సంఖ్య తక్కువని రాయబడింది. కారణం కఠిన శిక్షాస్మృతి.

→ న్యాయ వ్యవస్థలో ప్రధానాంశం: దివ్యపరీక్షలు [ordeal].

→ ప్రస్తుతం న్యాయ వ్యవస్థలో 'Jury' వ్యవస్థ ఉంది.

Imp వాస్తు శిల్ప కళలు :—

→ ఇది మౌర్యులతోనే ప్రారంభమయింది [History of architecture].

1. అశోకుని స్తంభాలు
2. గుహాలయాలు
3. స్తూపాలు
4. శిల్పము [sculpture].

1. అశోకుని స్తంభాలు


→ ప్రధానంగా 2 భాగాలుంటాయి.

రాంపూర్వ : ఎద్దు శిల్పం [Bull capital].

రుమ్మిందై (లుంబిని) : Horse capital.

సంకిస్స [U.P] : Elephant capital.

లౌరియా నందన్‌ఘర్ : Lion capital.



సారనాథ్ :

→ నాలుగు దిక్కులకు గర్జిస్తున్న సింహాలు.

→ సింహాల క్రింద 24 ఆకులు కలిగిన అశోకుని చక్రం.

→ ఈ చక్రం చుట్టూ 4 చిన్న జంతువులు.

1. గుర్రం
2. ఎద్దు
3. ఏనుగు
4. సింహం

→ బోర్లించిన తామరపుష్పం

జాతీయ చిహ్నం:
→ తామరపుష్పాన్ని తీసి దాని స్థానంలో 'సత్యమేవ జయతే' అనే పదాన్ని తీసుకున్నారు.
→ సింహం, ఏనుగు ను తొలగించారు.

→ స్తంభాలు తయారు చేయడానికి వాడిన రాయి:

1. Red sand stone [మధుర ప్రాంతం నుంచి తీసుకున్నారు]
2. గోధుమ రంగు ఇసుక రాయి [చునార్ ప్రాంతం నుంచి].

2. గుహాలయాలు :—

Imp → మొట్టమొదటి గుహాలయాలను అశోకుడు నిర్మించాడు. 4 గుహాలయాలను బరాబర్ ప్రాంతంలో నిర్మించి ఆజీవకులకు దానం చేశాడు.

→ అశోకుడి మనవడు నాగార్జున కొండలో 3 గుహాలయాలను నిర్మించాడు.

→ మొట్టమొదటి గుహాలయాలలో ఆజీవకులు వున్నారు.

3. స్తూపాలు:

→ దివ్యావదన అనే గ్రంథం అశోకుడు 84,000 స్తూపాలను నిర్మించాడని చెబుతుంది.

1. తక్షశిల
2. సాంచి [m.p]
3. బర్హుత్ [m.p]
4. అమరావతి } Guntur
5. భట్టిప్రోలు } Guntur
6. శాలిహుండము (శ్రీకాకుళం).

శిల్పాలు:-

→ భారీ ఏనుగు శిల్పం — ధౌలి [ఒరిస్సా].

→ యక్షిణి శిల్పం [మధుర].

→ యక్షిణి శిల్పం — దీదార్‌గంజ్ [బీహార్].

మౌర్యుల తదనంతర యుగం

→ 200 B.C — 300 A.D. [post mouryan period].

→ గుప్తుల పూర్వయుగం అని కూడా పిలుస్తారు.

విదేశీ రాజ్యాలు:

1. ఇండో – గ్రీకు:

→ యవన అని కూడా పిలుస్తారు [Indian literature ప్రకారం]

2. సిథియన్స్:

→ Indian literature ప్రకారం 'శకులు' అని పిలుస్తారు.

3. పార్థియన్స్:

→ పహ్లవులు అని పిలుస్తారు [Indian literature ప్రకారం].


4. యూచి / కూషాలయన్స్:

→ కుషాణులు [Indian literature].

స్వదేశీ రాజ్యాలు

North India లో:

1. శుంగ రాజ్యం
2. కణ్వ రాజ్యం



DECCAN లో:

1. శాతవాహనులు

కళింగలో:

మహామేఘవర్మ వంశం

South India:

1. చోళ
2. పాండ్య
3. చేర

16/4/12

విదేశీ రాజ్యాలు

1. ఇండో - గ్రీకు

→ ఇండో గ్రీకులు యవనులు అని పిలిచారు.

→ బాక్ట్రియా [ఆఫ్ఘనిస్తాన్‌లోని ఉత్తర ప్రాంతం] నుండి India లోకి వచ్చారు.

→ డెమిట్రియస్ వాయువ్య భారతదేశాన్ని జయించిన 2 వ గ్రీకు రాజు.

ఈ ప్రాంతానికి మినాండర్ ను Governor గా నియమించాడు.

→ డెమిట్రియస్ మరణానంతరం మినాండర్ స్వతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నాడు.

→ క్రీ.పూ 2 వ శతాబ్దంలో సకల రాజధానిగా పాలన [ప్రస్తుతం pak లో]

ప్రాచీన సాహిత్యంలో భూతల స్వర్గంగా పిలవబడింది.

→ బౌద్ధమతాన్ని స్వీకరించాడు.

→ ఈయన ఆస్థానంలో నాగసేనుడు అనే బౌద్ధ సన్యాసి.

(imp) → మిళిందుని ప్రశ్నలు, నాగసేనుడు జవాబులు గ్రంథస్థం చేయబడినవి - మిళిందపన్హ → [పాళీ భాషలో]

"నాగసేన బిక్షు సూత్ర".


(imp) → మొదటి బంగారు నాణాలు ప్రవేశపెట్టాడు [India లో].

→ రెండు వైపులా ముద్రించబడిన నాణాలు.

→ మిళిందుని నాణాలపై ఉన్న బొమ్మలు:

→ దేవతల
→ సుదేవతల } ఒక వైపు

ఇష్టదైవం → ధర్మచక్రం → రెండవ వైపు.



2. సిథియన్స్ —

→ శకులు అని పిలుస్తారు.

→ మధ్య ఆసియాకు చెందినవారు.

→ 5 స్వతంత్ర్య రాజ్యాలను స్థాపించారు.

1. కపిస (Afghanisthan) రాజధానిగా
2. తక్షశిల రాజధానిగా
3. మధుర రాజధానిగా ఒక రాజ్యం.

→ మాండ్సౌ రాజధానిగా [m.p].

4. గుజరాత్ } → ఉజ్జయిని రాజధానిగా.

5. బయకచ్ఛ రాజధానిగా

→ శకులకు క్షత్రపులు అని కూడా పిలుస్తారు.

→ గొప్పవారు ఉజ్జయినిని పాలించిన కార్ధమాక వంశస్థులు.

1. రుద్రదాముడు :— శక.

→ 130–150 A.D.

(imp) → ఇతని శాసనం జునాఘడ్‌లో లభించింది. ప్రశస్తి శాసనం.
↓ (or)
[గిర్నార్]

→ సంస్కృతంలో వేయబడిన తొలి శాసనం.

→ సుదర్శన తటాకము చరిత్రను తెలుపుతుంది. దీనిని చంద్రగుప్త మౌర్యుని కాలంలో ఈ తటాకం నిర్మించబడినది. అతని మనవడు దీనికి [అశోకుడు] మరమ్మత్తు చేశాడు. తరిగి తాను మరమ్మత్తు చేశానని రాసుకున్నాడు.

→ పశ్చిమ భారతదేశం చంద్రగుప్తుని పరిపాలనా కాలంలో వుందని ఈ శాసనం తెలుస్తుంది.

క్షహరాట వంశం —

నహపాన :

→ A.P History.

పార్థియన్లు —

→ పహ్లవులు

→ ఇరాన్‌లో ఉత్తరభాగం పార్థియన్.

a. గండోఫెర్నస్ :—

→ 19–45 A.D.

→ Jesus christ సమకాలికుడు

→ Jesus శిష్యుడైన సెయింట్ థామస్ సిరియా నుండి వచ్చి గండొఫెర్నస్ ఆస్థానానికి వచ్చాడు. [India కి వచ్చిన మొదటి christian]

→ 1292 లో మార్కోపోలో [ఇటలీ] అనే యాత్రికుడు china కు వెళుతూ India లో hault చేశాడు.


→ సెయింట్ థామస్ సమాధిని దర్శించుచున్నారు అని రాసుకున్నాడు.
↓
[మైలాపూర్]

కుషాణులు — [యూయాచీలు / తొచారియన్లు]

→ చాళుక్యుల ప్రాబల్యం ప్రారంభం: నాగార్జునకొండలోని విహారాలను వీరు ధ్వంసం చేశారు.

సింహవర్మ – 5 : —

→ పల్లవులలో చివరివాడు.

→ బాదామి చాళుక్యులు సింహవర్మను 550 A.D లో ఓడించారు.
↓
ఆంధ్ర పల్లవులను.

* 3. బృహత్పలాయనులు : —

→ 4th A.D.

→ కోడూరు రాజధాని.

→ కొండముది తామ్రశాసనం. [A.P లో first తామ్ర శాసనం].
↳ ప్రాకృత భాష.

→ జయవర్మ ఈ శాసనాన్ని వేయించాడు. [10వ రాజ్య సం॥లో], పాండూరు 6 గ్రామాల్ని 8 మంది బ్రాహ్మణులకు "బ్రహ్మదేయము"గా (↓ అగ్రహారము) ఇస్తున్నట్లుగా చెప్పుకొన్నాడు

→ శివుడి భక్తుడిగా చెప్పుకున్నాడు.

*4. శాలంకాయన రాజ్యము :—

→ 4th – 5వ శతాబ్దాలలో గోదావరి ప్రాంతాన్ని పాలించారు.

→ రాజకీయ చరిత్ర – సంధి.

శాలంకాయన – సంధి.

→ రాజధాని : వేంగి.

→ దాన శాసనాలు : సంస్కృతం, ప్రాకృతం
↓
10 శాసనాలు :

→ ఖండశాలలో 4 సీసపు నాణాలు దొరికాయి..

→ వాటిపై ఎద్దు బొమ్మ ఉంటుంది.

→ ఈ శాసనంలో ఆయన వశ్యాయతన సంఘటి అని చెప్పుకున్నారు.

(imp) → 'బప్పభట్టారక పాదభక్త' అని పిలుచుకున్నారు.

→ కులదైవం – చిత్రరథస్వామి [సూర్యుడు].

1. హస్తివర్మ :—

→ అలహాబాద్ శాసనంలో పేర్కొనబడిన శాలంకాయన రాజ్యపు రాజు.

→ సముద్రగుప్తుడి చేతిలో ఓడిపోయాడు.

→ ఇతని పెదవేగి శాసనం :
↓
వేంగి

→ ఇతని పేరు అత్తివర్మ అని ఉంటుంది.

2. నందివర్మ – I :

→ విజయ వర్మ 'ప్రధానస్య' అనే బిరుదు కలదు.

↳ అన్ని మతాలకు దానం చేశాడు.

3. విజయదేవ వర్మ :—

→ ఇతను ఏలూరు శాసనం ప్రకారం :

: అశ్వమేధ యాగం చేశాడు.

4. విజయస్కంధవర్మ :—

→ ఇతని గుంటుపల్లి శాసనం ప్రకారం
→ బౌద్ధ విహారాన్ని నిర్మించాడు.

→ 'పరమభాగవత' అనే బిరుదు కలదు.

* 5. ఆనందగోత్రికులు :—

→ 4th A.D – 5th A.D

→ కృష్ణా ప్రాంతం ముఖ్యంగా Guntur జిల్లాను పాలించారు.

(Imp) → రాజధాని : కందారపురం [చేజెర్ల – Guntur].

↓

నేటికి పూజలందుకుంటున్న ప్రాచీన హిందూ దేవాలయం — కపోతేశ్వర ఆలయం. [A.P లో].

→ దీనిని ఆనందగోత్రికులు నిర్మించారని భావన కలదు.

బిరుదులు :

→ త్రికూటపర్వతాధిపతులు.
↓
కోటప్పకొండ ప్రాంతం.

→ కృష్ణవేణి అధిపతులు.

→ కపిధ్వజులు.

చేజెర్ల శాసనం :—

→ త్రికూటాధిపతి కందారరాజు అని వేయించబడింది.

గోరంట్ల శాసనం :

→ అత్తివర్మ అనే రాజు ప్రస్తావన ఉంది.

మట్టిపాడు శాసనం

→ దామోదర వర్మ అనే రాజు ప్రస్తావించబడ్డాడు.

* 6. విష్ణుకుండినులు :—

→ 5th – 7th A.D

→ వారికి సంబంధించి : 9 శాసనాలు
సామంతులవి : 7 శాసనాలు } అన్నీ సంస్కృత శాసనాలే.

→ శ్రీపర్వతస్వామి భక్తులమని చెప్పుకున్నారు.
↓
శ్రీశైలమల్లికార్జునస్వామి may be.

→ రాజధాని : కీసరగుట్ట [ఆరంభం].
↳ రంగారెడ్డి.

→ వాకాటకులకు సామంతులుగా ప్రారంభంలో కీసరగుట్టను పాలించారు.
తరువాత కోస్తాంధ్రను జయించారు.

→ అమరపురానికి రాజధాని ——→ దెందులూరు కు రాజధాని మార్పు.
↓
ప.గో.జి.

→ ప్రస్తుతపు ప్రాంతం : అమరపురం → వెల్పూరు.

→ కీసరగుట్టలో నరమేధ యజ్ఞాలు చేశారు.

a. ఇంద్రవర్మ —

→ వంశస్థాపకుడు

b. మాధవవర్మ – I :

→ అవసిత వివిధ దివ్య అనే బిరుదు కలదు.
↳ దివ్య పరీక్షల ద్వారా న్యాయం.

c. గోవిందవర్మ : —

→ తుమ్మలగూడెం [NLG] శాసనం :
a. 2 గ్రామాలను గోవిందరాజ విహారానికి దానం చేస్తున్నాడు.
b. దానిని తన భార్య "మహాదేవి" ఇంద్రపురంలో నిర్మించిం

(Imp) d. రెండవ మాధవవర్మ – II : —

→ రాజధానిని అమరపురం నుండి దెందులూరుకు మార్పు.

(Imp) → 11 అశ్వమేధ యాగాలు, 1 హిరణ్యగర్భయాగము, 1000 ఇతర యాగాలు.
↓
[A.P లో ఎక్కువగా చేసిన రాజు]

బిరుదులు :—

1. దేవాధ దేవ
2. పరమ బ్రాహ్మణ
3. పరమేష్టి

(Imp) → వేల్పూరు శాసనం ప్రకారం :

→ ఇతను దంతముఖ స్వామి అలయాన్ని నిర్మించాడు.

↓

[వినాయకుడు]

↓

మొదటి ప్రస్తావన వినాయకుడి నది గురించి.

→ ఖానాపూర్ [మహారాష్ట్ర] శాసనం ప్రకారం :

వాకాటకులను ఓడించి యువరాణిని పెళ్ళిచేసుకున్నాడు.

→ శాలంకాయన రాజ్యాన్ని అంతం చేసి వేంగిని ఆక్రమించుకున్నాడు.

విక్రమేంద్రవర్మ — I :—

→ ఇతని శాసనంలో : ఇంద్రపురంలోని బౌద్ధవిహారాలకు దానం ఇచ్చాడు.

↓

య.గా.జి.

విక్రమేంద్రవర్మ — II :—

→ చివరివాడు.

→ 616 A.D లో రెండవ పులకేశి ఇతనిని ఓడించాడు.

↓

రెండవ పులకేశి వేసిన 'మార్టూరు' [ప్రకాశం జిల్లా] శాసనం తెలియజేస్తుంది.

*** 7. రణదుర్జయ రాజ్యం** :—

→ రాజధాని : పిష్టపురం [తూ.గో.జి].

→ గొప్పవాడు : పృథ్వీ మహారాజు : ఇతని శాసనాలు రెండు లభించాయి.

1. పరిజ
2. తాండివాడ శాసనాలు. } దాన శాసనాలు,

→ రాయ[illegible] అని తెలియజేయబడింది.

→ రెండవ పులకేశి రణదుర్జయుని జయించి హస్తగతం [మార్టూరు శాసనం].

తన సోదరుడు కుబ్జవిష్ణువర్ధనుడిని Governor గా నియమితం.

↳ వేంగి రాజధానిగా పరిపాలన.

→ ఇతను వేంగి రాజ్యంగా తరువాత స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటుచేసుకున్నాడు.

13/12/12

ఉత్తరకోస్తాంధ్ర భాగాలను 'త్రికళింగ' రాజ్యాలుగా విభజిస్తారు.

1. సింహపుర రాజ్యం :—

→ ఉత్తరకళింగ రాజ్యం / సింహపుర రాజ్యం

→ రాజధాని సింహపురం (శ్రీకాకుళం).

→ పితృభక్తులు అని పిలువబడుతున్నారు.

శాసనాలు —

1. సింహపురం
2. టెక్కలి
3. బొబ్బిలి

2. మధ్యకళింగ —

→ [illegible] వశిష్ఠ వంశం పాలించినది.

→ రాజధాని : దేవరాష్ట్రం [శృంగవరపుకోట, విజయనగరం].

→ వశిష్ఠుడు పాలించాడు

శాసనాలు :

→ శృంగవరపుకోట
→ శ్రీపురము
} దానశాసనాలు - వశిష్ఠుడు.

3. దక్షిణ కళింగ :—

→ మాఠర వంశం

→ రాజధాని పిష్టపురం [పిఠాపురం]

→ శాసనాలు : పిఠాపురం

: కళింగాధిపతులు 6వ బిరుదు.


4. తూర్పు గాంగులు :—

→ గాంగ వంశం. [original గా వీరిని అంటారు].
↓
[5th A.D – 15th A.D] పాలన.

→ ప్రారంభంలో రాజధాని : దంతపురం

[SKLM లోని దంతవరపుకోట]

→ తరువాత కళింగనగర్ మార్పు.



ప్లేట్ ప్రకారం
↓
British దొరికాయి

కళింగనగరం ఇప్పటి కళింగపట్నం
↓
[SKLM]

రాళ్లబండి సుబ్బారావు

→ నేటి ముఖలింగం [SKLM]

(imp) **దేవాలయాలు :—**

ఒడిశా:

ముఖలింగంలో:

1. మధుకేశ్వరాలయం.
2. భీమేశ్వరాలయం
3. సోమేశ్వరాలయం
4. మహేంద్రగిరి
5. గోకర్ణేశ్వరాలయం

(Imp) 6. అరసవల్లి [సూర్యదేవాలయం]

↳ A.P లో ప్రసిద్ధ పవిత్ర సూర్యదేవాలయం

⇒ శాసనం (క్రీశ. 672 A.D లో — దేవేంద్రవర్మ]

ఒరిస్సా —

1. అనంతవర్మ చోడగాంగ
   - a. జగన్నాథాలయం [పూరి]
   - b. లింగరాజాలయం [భువనేశ్వర్].

2. నరసింహ
   - a. సూర్యదేవాలయం [konark] — 13th A.D.

↓ India లో famous.

దీనికి 'Black pagoda' అని పేరు కలదు.

[నల్లటి రాయితో, రథాకారంలో నిర్మించారు].

రేనాటి చోళులు :—

→ రాయలసీమను 6–9 శతాబ్దంలో

→ కరికాళ చోళుల వారసులమని చెప్పుకొన్నారు.

→ రేనాడును పరిపాలించారు.

రాజధాని : చిప్పిలి [కడప లోని పెద్ద చాపలి].

శాసనాలు :

రేనాడు — 7000 అని ఉంటుంది [అనగా 7000 గ్రామాలు — రాజ్యం]

ధనుంజయుడు :—

(Imp) → 575 A.D లో 'కలమళ్ళ శాసనం' [కడప]

↳ తెలుగులో మొట్టమొదటి శాసనం.

2. ఎర్రగుడి శాసనం : [కడప]

→ 2 వ తెలుగు శాసనం.

పరిపాలనా విధానం :—

1. హిరహడగళ్లి శాసనం [పల్లవులు] :—

→ శివస్కంధ వర్మ వేశాడు

→ పల్లవుల కాలం నాటి అధికారులు పేర్కొనబడింది.

a. దేశాధ్యక్ష — రాష్ట్రాలకి Governor

b. రథిక — జిల్లా అధికారి.

c. మడంభిక — గ్రామాధికారి [కొన్ని గ్రామాలకు].

d. గ్రామభోజక — పన్నుల వసూలు చేసే గ్రామాధికారి.

2. విలవట్టి శాసనం :—

→ రెండవ సింహవర్మ [పల్లవులు]

→ పన్నుల గురించి ప్రస్తావన.

a. అర్థిక — భూమిశిస్తు [50%].

b. లోహకార — ల

c. చర్మకార

d. నపిత [Barber].

e. ప్రావరనకార [Blankets].

f. రజ్జు ప్రతీహార [Ropes].

g. అంటువాయ [బట్టలు నేసేవారు].

(b–g) } వృత్తి పన్ను.

శాలంకాయనులు :—

a. భోజక — పన్నుల అధికారి [గ్రామాలలో].

b. మూలకార భోజక — పన్నుల వ్యవస్థకు అధిపతి.

c. వల్లభ — ఉన్నతాధికారి.

d. ముటుడ — గ్రామాధికారి.

పరిపాలనా - విభాగాలు :—

1. బృహత్ఫలాయనులు :—

రాష్ట్రాలను → ఆహారాలుగా devide
↓
అధిపతి
వ్యాపృతుడు

2. శాలంకాయనులు :—

రాష్ట్రాలను — విషయ
↓
విషయపతి

3. ఇక్ష్వాకులు :—

రాజ్యము → రాష్ట్రము
↓
మహాదండనాయక.

4. విష్ణుకుండినులు :—

రాజ్యము → రాష్ట్రము
↓
మహత్తర

మతము :—

→ జైనమతం కనిపించట్లేదు [ఆనవాళ్ళు లేవు].

→ హిందూమత ఆవిర్భావం. [వైదిక + శైవ + భాగవత మతం].
↓
హిందూ.
↓ ↓
శైవ / వైష్ణవ శాఖలు.

ఆం-3

బౌద్ధమతం:—

→ 300 B.C — 300 AD కాలంలో ఆంధ్రలో ప్రజాదరణ పొందిన మతం.
↓
[శాతవాహనులు + ఇక్ష్వాకుల కాలం]

→ 300 A.D — 600 A.D వరకు క్రమంగా క్షీణించింది.

→ 600 — 700 A.D కాలంలో A.P లో బౌద్ధమతం కనిపించడంలేదు.

→ శాతవాహనుల తరువాత కాలంలో ప్రముఖ బౌద్ధ ఆచార్యులు A.P లో నివసించారు.

హీనయానం:—

: బుద్ధఘోషుడు

: 5వ శతాబ్దంలో నివసించాడు

: జన్మస్థలం: నెమలిపురం [Guntur].

: ఇండియాలోనే హీనయానంలో గొప్పవాడు.

: శ్రీపర్వతంలోని సింహళవిహారంలో జీవించాడు

గ్రంథాలు:

: విసుద్ధిమగ్గ [త్రిపిటకాలపై వ్యాఖ్యానం].

: ధాతుకథా ప్రకరణ
: కథావత్థు ప్రకరణ
: సమ్మోహవినోదిని.
} పాళీ భాషలో

మహాయానం:—

→ రెండు శాఖలు కలవు

a. మాధ్యమిక వాదం

b. విజ్ఞానవాదం / యోగాచార వాదం.

a. మాధ్యమిక వాదం

బుద్ధపాలితుడు : 5th – 6th A.D
: దంతపురం Native place.
: ప్రాసంగిక మాధ్యమిక వాదాన్ని followed.

గ్రంథాలు:—
: మాధ్యమిక వృత్తి

భావవివేకుడు
: 5th – 6th A.D
: మల్లగిరి Native
→ Guntur జిల్లాలో.
: ధాన్యకటక విహారంలో జీవించాడు
— హ్యూయాన్‌త్సాంగ్.
: స్వతంత్ర మాధ్యమిక వాదం.

గ్రంథాలు:—
: ప్రజ్ఞ ప్రదీప
: ప్రజ్ఞాలంకారశాస్త్ర
: తర్కజ్వాల.
: కరతల రత్న

హీనయానం	పాళి
మహాయానం	సంస్కృతం
జైన	ప్రాకృతం

b. యోగాచార వాదం:—

మైత్రేయ నాథ
: అయోధ్యవాసి
: లంకావతార సూత్ర 6వ గ్రంథం.

దిగ్నాగుడు
: కంచిలో జన్మించాడు.
: వెంగి విహారంలో జీవించాడు
— హ్యూయాన్‌త్సాంగ్.
: తర్కశాస్త్ర పితామహుడు [Logic].

గ్రంథాలు —

- : ప్రమాణ సముచ్చయం.
- : న్యాయప్రవేశ
- : హేతుచక్రమము
- : ఆలంభనపరీక్ష
- : ప్రజ్ఞాపారమిత పిండార్థ.

ధర్మకీర్తి :

→ 7వ A.D

: నలంద విశ్వవిద్యాలయానికి V.C గా పనిచేశాడు.
[కులపతి]

గ్రంథాలు —

- : ప్రమాణవినిశ్చయ.
- : న్యాయ బిందు.
- : హేతుబిందు
- : 'KANT OF INDIA' [Germany తత్వవేత్త – ఇమ్మాన్యుయేల్ కాంట్].

వజ్రయానం :—

సిద్ధనాగార్జునుడు

: 600 A.D లో శ్రీపర్వత ప్రాంతంలో జీవించాడు.

వాస్తు – శిల్పకళలు —

→ ముఖ్యమైనవి : ఇక్ష్వాకుల కాలం ఆలయాలు. [శైవ ఆలయం లేదు].

- : పుష్పభద్రస్వామి ఆలయం
- : సర్వదేవాలయము.
- : నొడగేశ్వరాలయము
- : జీవస్వామి ఆలయం
- : ఘటక్రోశాలయం
- : మాలంపుర స్వామి ఆలయం. [శివుడు]

} శివాలయాలు

: పుష్పభద్రస్వామి ఆలయం [పవిత్ర విష్ణు ఆలయం].

: హారతి దేవాలయం

: లజ్జాగౌరి శిల్పాలు [సంతాన ప్రాప్తి కోసం మహిళలు పూజించేవారు].

హిందూ గుహాలయాల నిర్మాణం:

: మొగల్రాజపురం [విజయవాడ].

→ 5 శివగుహాలయాలు.

: ఉండవల్లి [Guntur D]

→ 5 అంతస్థుల అనంతశయనస్వామి గుహాలయము

} బహుశా విష్ణుకుండినులు నిర్మించి వుండవచ్చు

: భైరవకొండ [Nellore D]

→ 8 శివ గుహాలయాలు. [బహుశా రేనాటి రాజులు నిర్మించి వుండవచ్చు].

: చేజర్లలోని కపోతేశ్వరాలయం.

↳ నేటికి పూజలందుకుంటున్న పురాతన

→ బహుశా ఆనంద గోత్రికులు నిర్మించి వుండవచ్చు

బౌద్ధ కట్టడాలు:—

→ అనేక స్థూపాలు, విహారాలు నిర్మించబడ్డాయి.

→ అంతఃపుర స్త్రీలు, ఇతర స్త్రీలు: దాదాపు 30 విహారాల నిర్మాణం.

: శాంతిసిరి పునర్నిర్మించిన "మహాచైత్యవిహారాన్ని".

: అమరావతి శిల్పకళ ఉన్నతంగా అభివృద్ధి చెందింది.

అమరావతి శిల్పకళ:—

→ విష్ణుకుండినుల కాలంలో గోవిందరాజ విహారం నిర్మాణం [illegible].

Gr-I Q: 2012.

1. శాతవాహనుల సామాజిక చరిత్ర
(or) [same Answer]
2. శాతవాహన అనంతర ఆయుగం నాటి సామాజిక, మత, సాంస్కృతిక పరిస్థితులు

మధ్యయుగ భారతదేశ చరిత్ర

→ 8th A.D — 18th A.D.

1. ఆది మధ్యయుగము.
2. ఢిల్లీ సుల్తానుల యుగము
3. ప్రాంతీయ రాజ్యాల యుగము
4. మొఘల్ యుగము
5. మరాఠా యుగము.

1. ఆది మధ్యయుగము :—

→ 750 A.D — 1200 A.D.

ఉత్తరభారతదేశం :—

→ 36 రాజపుత్ర రాజ్యాలు వున్నాయి. [36 వంశాలు].

చరిత్రకారుల ప్రకారం వారు హూణులు [విదేశీయులు అని వారు].

పూర్వ భారతదేశం —

→ Bihar & Bengal

→ పాలవంశం, సేన వంశం [100 సం॥]
(30 సం॥).

దెక్కన్

1. రాష్ట్రకూటులు · [బాదామి చాళుక్యులను అంతం చేసి]
2. కళ్యాణి చాళుక్యులు.

దక్షిణ భారతదేశం

1. చోళులు [350 సం॥] — [బృహత్ పల్లవులను అంతం చేసి

NORTH INDIA

1. రాజపుత్రులు :—

a. గూర్జర ప్రతీహారులు [Ghurjara prathiharulu].

→ కనౌజ్ రాజధానిగా
↓
[యు.పి].

b. పాలరాజులు

→ సులేమాన్ అనే అరబ్ యాత్రికుడు సందర్శించాడు.

c. మహేంద్రపాలుడు [10th A.D]

→ రాజశేఖర అనే సంస్కృత కవి

గ్రంథాలు

1. కర్పూరమంజరి
2. కావ్యమీమాంస
3. భువనకోశము
4. హరవిలాసము
5. విద్ధసాలభంజిక.

d. రాజ్యపాలుడు —

→ 1018 లో ఇతని రాజధాని కనౌజ్ మహ్మద్ గజని దండయాత్ర.

2. చాందేలులు —

రాజధానులు
- mahoba [U.P]
- ఖజురహో [UNESCO] [M.P]

India పై దండెత్తిన ముస్లింలు.

1. మహ్మద్ బిన్ ఖాసిం [712]
2. M. గజని [1018] (1000-1027 — 17 సార్లు) — సంపద
3. M. ఘోరీ [1150] (1175 - 1206) (6 times) — రాజ్య కాంక్ష

→ బుందేల్‌ఖండ్‌ను పాలించారు.

→ 11th c A.D లో [illegible] దేవాలయాల నిర్మాణం.

→ శృంగారశైలిలో నిర్మించిన దేవాలయాలు ఖజురహోలో ముఖ్యమైనవి. కావ్య.

1. కందరియ దేవాలయం.
2. లక్ష్మణ దేవాలయం
3. విశ్వనాథ
4. దేవి జగదాంబ
5. చతుర్భుజ ఆలయం.
6. చిత్రగుప్త

} కామసూత్ర theme.

*.

→ **జైన ఆలయాలు**

a. ఆదినాథాలయం
b. పార్శ్వనాథాలయం

*.

రాజులు :—

గండ

1. గండ

*. విద్యాధరుడు [గజనీతో రెండుసార్లు యుద్ధంచేసి ఓడిపోయాడు
→ గండ కుమారుడు.

→ ధాంగేజ్ రాష్ట్రాన్ని పాలించేవారు.

18/12/12

3. **పరమార రాజ్యం :—**

→ రాజధాని : ధార్.

→ మధ్యప్రదేశ్‌ను పాలించారు.

a. భోజుడు :—

→ కవిరాజ అనే బిరుదు కలదు.

గ్రంథాలు : దాదాపు 24 గ్రంథాలు రాశాడు.

1. ఆయుర్వేద సర్వస్వం [వైద్యశాస్త్రం].
2. తత్త్వ ప్రకాశ [శైవ మతంపై].
3. యుక్తి కల్పతరు [రాజపాలనపై].
4. రాజ మృగాంక [యోగాపై].
5. సమరాంగణ సూత్రధార [వాస్తు శిల్పకళలపై]
6. సరస్వతీ కంఠాభరణం [కావ్యం]

→ m.p లో భోజపూర్ అనే నగరం, ఇందులో భోజశాల అనే సంస్కృత విద్యాలయాన్ని నిర్మించాడు.

[సరస్వతి దేవి మందిరం కూడా ఇందులో నిర్మించాడు].

→ భోజశాలకు మరో పేరు — సరస్వతి కంఠాభరణ మహావిద్యాలయ.

4. సోలంకి రాజ్యం :—

→ 10 – 13th c

→ గుజరాత్ ను అన్హిల్వార రాజధానిగా పాలన.

(Imp) ముఖ్యాంశాలు : / దిల్వార దేవాలయాలు

→ జైన దేవాలయాలు [India లోనే famous].

→ సోలంకి మంత్రులు నిర్మించారు.

a. విమలశాహి ఆలయాలు.
b. వస్తుపాల ఆలయం
c. తేజపాల

} mount-Abu groups.

a. మొదటి భీముడు :—

(Imp) → 1020 లో ఘజని సోమనాథ్ పై దాడి చేశాడు.

b. జయసింహసిద్ధరాజ :—

& కుమారపాల [son].

→ వారి ఆస్థానంలో హేమచంద్ర అనే జైనకవి.

→ కలికాలసర్వజ్ఞ అనే బిరుదును హేమచంద్ర తీసుకున్నాడు.

గ్రంథాలు :—

: పరిశిష్టపర్వన్
: కుమారపాల చరిత
: సోమనాథ చరిత
: అభిధాన చింతామణి
: త్రిషష్టిశలాకాపురుష

→ 24 తీర్థంకరుల తర్వాత 11 మంది గణాధరులు :
↓
మొదటి వాడు సుధర్మ.

→ 11 మంది గణాధరుల తర్వాత 63 మంది శలక పురుషులు :
↓
[జైన మునులు].

తీర్థంకర
↓
గణాధర
↓
శలక

c. రెండవ భీముడు :—

→ 1178 m. ఘోరి దండెత్తి వచ్చాడు.

→ mount Abu యుద్ధంలో ఘోరి ఓడిపోయాడు. [II భీముడు / (or) II మూలరాజు]

5. చౌహాన్ వంశం :—

→ అజ్మీర్ రాజధానిగా. [అజయ మేరు actual name] అజయరాజు స్థాపించాడు.

a. విగ్రహరాజ – IV :—

→ సంస్కృతంలో హరికేళి నాటకాన్ని రాశాడు.

b. పృథ్వీరాజ్ – III : [1179–92].

→ ఆస్థానంలో చాంద్ బర్దాయ్ అనే కవి.

→ పృథ్వీరాజరాసో అనే గ్రంథాన్ని రాశాడు.
↓
Hindi లో రాయబడిన తొలి గ్రంథం [12th c చివరికాలం].

→ 1191 → మొదటి స్థానేశ్వర్ యుద్ధం } ఘోరి ఓడిపోయాడు [మొదటి యుద్ధం]
1192 → రెండవ స్థానేశ్వర్ యుద్ధం.
↓
(తరైన్)

Imp → రెండవ యుద్ధంలో గెలిచి ఆ రాజ్యానికి "కుతుబుద్దీన్ ఐబక్‌ను Governor గా నియమించాడు. [ముస్లిం పాలనకు నాంది India లో].

→ చౌహాన్ వంశం అంతమైంది.

6. గహడ్వాల వంశం :—

→ కనౌజ్ రాజధాని.

జయచంద్రుడు

→ ఇతని ఆస్థానంలో శ్రీహర్ష 6వ సంస్కృత కవి కలడు.

: నైషధచరిత 6వ గ్రంథాన్ని రాశాడు.
↓
[శృంగార నైషధము — శ్రీనాథుడు based on నైషధచరిత].

(imp) → 1194 లో చాందవార్ యుద్ధంలో ఘోరీ ఇతనిని ఓడించి చంపాడు.

EAST INDIA :—

[Bihar, Bengal].

* పాల వంశం

: 750 – 1095

: వజ్రయాన మతాన్ని ఆదరించింది. [బౌద్ధమతాన్ని ఆదరించిన చివరి వంశం].

ధర్మపాల

: బీహార్ లో బౌద్ధ విశ్వవిద్యాలయాలు నిర్మించాడు

: విక్రమశిల
: సోమపుర
: ఉదంతపుర
} బీహార్ వజ్రయానానికి చెందిన universities.

: వల్లభి [గుజరాత్] — హీనయాన university.

దేవపాల

: నలందలో cu plate inscription లభ్యం

: నలందలో వున్న బౌద్ధ విహారానికి 5 గ్రామాలు దానంగా ఇచ్చినాడు.

1. తక్షశిల
2. నాగార్జున
3. నలంద
4. విక్రమశిల
[క్రమము]

: ఈ విహారాన్ని బలపుత్రదేవ అనే ఇండోనేషియా రాజు నిర్మించాడు.

మహిపాల : —

→ రాజేంద్ర చోళుడు ఇతనిని ఓడించి 'గంగైకొండ' అనే బిరుదును తీసుకున్నాడు.

కొండ = విజేత

→ గంగై-కొండ చోళపురం అనే నగరాన్ని కూడా నిర్మించాడు.

రామపాల

: 'సంధ్యాకరనంది' అనే కవి ఆస్థానంలో కలడు.

: గ్రంథం : 'రామచరిత'

మదనపాల

: చివరివాడు.

: 1098 లో విజయసేనుడు అనే సేనుని ఇతనిని ఓడించాడు.

సేనవంశం

లక్ష్మణసేన :

: ఆస్థానంలో 'పంచరత్నాలు' అనబడే కవులు.

: వారిలో ముఖ్యుడు : జయదేవుడు : [ప్రముఖ వైష్ణవ మతాచారుడు

: గ్రంథం : గీతాగోవిందం.

: 1194 లో ఘోరి 'భక్తియార్ ఖిల్జీ' అనే సేనాని దండెత్తి, యుద్ధం లేకుండా జయించాడు. [లక్నౌతిని].

↳ రాజధాని.

: భక్తియార్ ఖిల్జీ : బౌద్ధ విశ్వవిద్యాలయాలు [బీహార్‌లో] అన్నింటిని ధ్వంసం చేశాడు.

: బౌద్ధమతం పూర్తిగా అంతమయింది.

: లక్ష్మణసేనుడు బెంగాల్‌ను పాలించిన చివరి హిందూ రాజు.

19/12/12

దక్కన్ రాజ్యం :—

రాష్ట్రకూటుల వంశం (753 – 973)

: ఈ రాజ్యస్థాపకుడు దంతిదుర్గుడు.

: ఎల్లోరా రాజధానిగా.

దంతిదుర్గుడు

: ఎల్లోరాలో 2 గుహాలయాలు నిర్మించాడు

1. దశావతారాలయం
2. రావణ్ క ఖై [శివాలయం].

మొదటి కృష్ణుడు (imp)

↱ ఎల్లోరా

: కైలాసనాథ ఆలయం [ప్రపంచంలోనే పెద్ద గుహ].

↳ UNESCO

[2వ నరసింహవర్మ నిర్మించిన కైలాసనాథ ఆలయానికి copy].

↓ (పల్లవుడు)

[కంచి]

↓

[structural దేవాలయం]

అమోఘవర్షుడు

: 814 – 878

: మాన్యఖేటం అనే నగరాన్ని నిర్మించి రాజధానిగా మార్చాడు.

[ఎల్లోరా నుండి].

: సులేమాన్ [అరబ్ యాత్రికుడు] ప్రకారం ప్రపంచంలోని 4గురు గొప్ప చక్రవర్తులలో ఒకడు.

: స్వయంగా కవి, కవిపోషకుడు

'కవిరాజు' — బిరుదు.

గ్రంథాలు

: 1. కవిరాజమార్గము [కన్నడంలో రాయబడిన తొలి గ్రంథం] (imp)

[వ్యాకరణంపై]

2. రత్నమాలిక [సంస్కృతము]

→ జైనమతంపై రాశాడు

: యుంగా భద్రాసనంలో జల సమాధి ద్వారా సల్లేకన వ్రతాన్ని ఆచరించాడు. [జైనుడు].

కవులు

1. జినసేన
   : ఆదిపురాణం

(Imp) 2. మహావీరాచార్య
   : గణితసారసంగ్రహము.

3. శాకటాయన
   : అమోఘవృత్తి [వ్యాకరణ గ్రంథం].

కృష్ణ — III

: 949లో 'తక్కోళం యుద్ధంలో' పరాంతక చోళుడ్ని ఓడించాడు.
↓
(తమిళనాడు)

: 'తంజావూరు కొండ' అనే బిరుదు

: రామేశ్వరంలో విజయస్తంభాన్ని నాటాడు.

కర్క

: చివరివాడు

: ఇతని సామంతుడు 'తైలప' ఇతనిని అంతం చేశాడు.

కళ్యాణి చాళుక్యులు :—

విక్రమాదిత్య — VI

: ఆస్థానంలోని కవులు

a. బిల్హణ [కాశ్మీర్ వాడు]
   — 'విక్రమాంకదేవచరిత' అనే గ్రంథం.

(Imp) b. విజ్ఞానేశ్వరుడు
   — 'మితాక్షర' అనే ధర్మశాస్త్రాన్ని రాశాడు.
   ↳ 'యాజ్ఞవల్క్య స్మృతి' ఆధారంగా రాశాడు
   ↳ (A.P)

→ 'ప్రస్తుతం హిందూ వారసత్వ చట్టాలు' based on మితాక్షర. [Except బెంగాల్, అస్సాం]

→ బెంగాల్, అస్సాంలో దయాభాగ చట్టం అమలులో వుంది.

↳ మనుస్మృతి ఆధారంగా

→ జీమూతవాహనుడు - దయాభాగ ను రాశాడు.

→ రెండింటిలో ప్రధాన తేడా :

Acc. to దయాభాగ — తండ్రి జీవించి వున్నంతవరకు ఆస్తి వారసులకు సంక్రమించదు.

Acc to మితాక్షర : పిల్లవాడు పుట్టినప్పుడే ఆస్తిలో వాటా.

సోమేశ్వరుడు — III

: సర్వజ్ఞ అని బిరుదు.

: మానస ఉల్లాస అనే గ్రంథం రాశాడు
(or)
అభిలషితార్థ చింతామణి.

సోమేశ్వరుడు — IV

: చివరివాడు

: సామంతరాజు భిల్లముడు [యాదవరాజు] ఇతనిని అంతం చేశాడు.

: దేవగిరి రాజధానిగా స్వతంత్ర రాజ్యం.

: ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆంధ్రలో కాకతీయులు స్వతంత్ర రాజ్య స్థాపన జరిగింది.

SOUTH INDIA :

చోళులు

: 850 — 1175.

: తంజావూరు రాజధాని.

: విజయాలయ — వంశ స్థాపకుడు [పల్లవులకు సామంతుడు].

ఆదిత్యచోళ :

: పల్లవులను అంతం చేసి స్వతంత్ర రాజ్యం

పరాంతక

: మధురై కొండ అనే బిరుదు.

రాజరాజ – I

: 985 – 1014.

: అసలు పేరు : అరుమొళివర్మ.

: చోళమార్తాండ
: జయంగొండ
: రాజకేసరి
: ముమ్మడి చోళదేవ ము
} బిరుదులు

విజయాలు

: లక్షద్వీపులను [12,000] జయించాడు.

: మాల్దీవులు

(Imp) : ఉత్తర శ్రీలంక [మహింద – 5 ను ఓడించి, రాజధాని అనురాధపురంను ధ్వంసం చేశాడు].
↓
ముమ్మడి చోళమండలం అనే పేరు ఇచ్చాడు.

రాజేంద్ర – I

: 1014 – 1044.

: పండిత చోళ
: ముడికొండ చోళ
: ఉత్తమ చోళ
: గంగైకొండ
} బిరుదులు.

: ఇండోనేషియా రాజధాని కదారంను జయించాడు.
↓
[కదారం కొండ – బిరుదు – తీసుకున్నాడు]

(Imp) : దక్షిణ శ్రీలంకను జయించి మహింద – 5 ను బందీగా తంజావూరు తీసుకువచ్చాడు. [L.T.T.E కి స్ఫూర్తి ఇదే].

కులోత్తుంగుడు – I [1070–1122]

: వేంగి చాళుక్య రాజు [not చోళుడు].

: చోళ రాజకుమార్తెను వివాహమాడి, వేంగి, చోళ రాజ్యాలను కలిపి 'కులోత్తుంగ చోళ' అనే పేరుతో పరిపాలన.

: సుంగం తవిర్త – అనే బిరుదు
↓
[అనేక పన్నులను రద్దు చేసినవాడు]

: 1077 లో 72 మంది తో కూడిన వాణిజ్య బృందాన్ని China కు పంపించాడు.

: శ్రీలంక చేజారిపోయింది.

(imp) : కంబోడియా రాజు సూర్యవర్మ – II తో వాణిజ్య సంబంధాలు.
↓
'అంకోర్‌వాట్' విష్ణు దేవాలయం
12th c
[ప్రపంచంలోనే పెద్ద హిందూ దేవాలయం].

కులోత్తుంగుడు – III


: చివరివాడు.

: ఇతని తరువాత 2 రాజ్యాల ఆవిర్భావం [South India].

1. పాండ్యులు
   – మధురై రాజధాని
2. హోయసాల రాజ్యం.
   – ద్వార సముద్రం రాజధాని.
   [బల్లాలుని పాలకుడు].
   (హళేబీడు).

హోయసాలులు నిర్మించిన ఆలయాలు :–

a. హోయసాలేశ్వరాలయం.
[b. హళేబీడు]
b. చెన్నకేశవాలయం [బేలూరు].



20/12/12

పరిపాలన — చోళులు :

మంత్రి మండలి : ఉడంకుట్టన్

: మండలం [రాష్ట్రం]
↓
వలనాడు [జిల్లా]
↓
నాడు
↓
గ్రామం

గ్రామపాలన

: గ్రామ పరిపాలనకు నాంది. [స్వతంత్ర పాలన].

: గణతంత్ర గ్రామాలు.

శాసనాలు

: ఉత్తరమేరూర్ అనే ప్రాంతంలో 2 శాసనాలు లభ్యం.

: ప్రథమ పరాంతక చోళులు వేశారు. [919, 921].

: గ్రామ పాలనకు ఒక అసెంబ్లీ

: కొన్ని గ్రామాలలో అసెంబ్లీని 'సభ' అనేవారు.
  └→ కేవలం బ్రాహ్మణులకు ఈ పేరు.
  [అగ్రహారము].
  ↓
  సభలో సభ్యులు కేవలం బ్రాహ్మణులు.

: కొన్ని గ్రామాలలో 'నగర' అని పేరు
  └→ వ్యాపార, వాణిజ్యం ప్రధానంగా గల గ్రామాలు.
  → సభ్యత్వం : కేవలం వర్తకులు.

: సాధారణ గ్రామాలు : ఊర్ [వ్యవసాయ గ్రామాలు]
  సభ్యులు : భూస్వాములు.

→ గ్రామ సభలో పనిచేయుటకు [సహాయపడుటకు] కమిటీలు కలవు.
  └→ అసెంబ్లీ ఆధ్వర్యంలో పనిచేస్

: కమిటీలను 'వరియమ్' అంటారు.

: సభ్యులు 6–12 మంది. [సభ్యులను వరియర్ అంటారు]

: ఎన్నుకునే పద్ధతి : కుడవోలై అనే పద్ధతి. [Lottery]

అభ్యర్థులు - అర్హతలు :

- 2 వ శాసనంలో ప్రస్తావన.
- 35–70 సం|| ల వయస్సు
- స్థిర నివాసి
- ధర్మ-శాస్త్రాలు తెలిసి వుండాలి.
- నేరాలు చేసి ఉండకూడదు.

చోళులు : సమాజం – ఆర్థిక పరిస్థితి

- 2 వర్గాలు
  - వలంగై [కుడిచేతివారు]
  - ఇడంగై [ఎడమ చేతివారు]
- ఈ రెండు వర్గాల మధ్య పరస్పర వాదాలు జరుగుతుండేవి.
- శ్రేణులు :
  (వర్తక సంఘాలు)
  → ప్రపంచ దేశాలతో వర్తక సంబంధాలు

1. నానాదేశి

→ బర్మాలో దొరికిన శాసనం ప్రకారం "నానాదేశ విణ్ణగార" ఆలయం [విష్ణు ఆలయం] బర్మాలో నిర్మించారు.

2. మణిగ్రామ

→ సయాం [థాయిలాండ్] లో లభ్యమయిన శాసనంలో ప్రస్తావన.

3. అయ్యవోలు

4. వీరవలంజిగార్

సాహిత్యం

: తమిళ సాహిత్యాన్ని ఆదరించారు.

కంబన్

: తమిళ రామాయణాన్ని రాశాడు [12th C].

జయంగొండార్ :—

: కళింగ

: కళింగత్తు పరాని

సెకిలార్

: పెరియా పురాణం

(Ut-I) వాస్తు – శిల్పకళలు

a. దేవాలయాలు :—

: ద్రావిడ శైలిని శిఖరం స్థాయికి. [పల్లవులు ప్రారంభించారు].

: బహుళ అంతస్తు విమానం

: బహుళ అంతస్తుల గోపురాలు.

: మండపము.

(Imp) **బృహదీశ్వరాలయం** — తంజావూరు

— రాజరాజేశ్వరాలయం

— 1010లో రాజరాజ – I నిర్మించాడు.

— UNESCO గుర్తింపు.

— విమానం ఎత్తు 180 అడుగులు, 13 అంతస్తులు. [Tallest Temple in India].

బృహదీశ్వరాలయం

— గంగైకొండ చోళపురం.

— రాజేంద్రుడు – I నిర్మించాడు.

ఐరావతేశ్వరాలయం

— దరసురాం

— రాజేంద్రుడు – II

కంపహరేశ్వరాలయం

: త్రిభువనవర్మన్

: మొదటి కులోత్తుంగ

కురంగనాథాలయం

: శ్రీనివాస నల్లూరులో

:

బాలసుబ్రహ్మణ్యాలయం — ఆదిత్యచోళ

నిశుంభసూదని ఆలయం — తంజావూరు

— విజయాలయ -1

నటరాజ విగ్రహం

: లోహ శిల్పం

: కాంస్యంతో చేసినది.

: శివునికి 4 చేతులుంటాయి.

: తంజావూరు.

ఇస్లాం – చరిత్ర

→ స్థాపకుడు మహ్మద్ ప్రవక్త మక్కాలో జన్మించాడు. [571 A.D].

→ 632 A.D మదీనాలో మరణించాడు.

→ ప్రవక్త ఖురేషీ లోని గిరిజన తెగకు చెందినవాడు.

→ ఉన్నతమయిన నాగరికతలను రచించాడు.

→ 5 సూత్రాలను రచించాడు:

1. కల్మ
2. నమాజ్.
3. రోజా. [రంజాన్ మాసం – ఖురాన్ అవతరించింది].
4. జకాత్ [సంపాదనలో 2.5% పేదలకు దానం]
5. హజ్. [మక్కా తీర్థ యాత్ర]

మక్కాలో కాబా లో బహు విగ్రహారాధన వుండేది.

ముసల్మాన్ – విశ్వాసం కలిగినవాడు ↓ అరబిక్
కాఫిర్ – అవిశ్వాసుడు

21/12/12

→ **622** A.D లో ప్రవక్త మదీనాకు వలస పోయాడు.
[వలసను అరబిక్ భాషలో – హిజ్రా]
→ ముస్లిం calender ఈ సంఘటనను ఆధారంగా లెక్కించడం]

Imp

CALENDERS IN INDIA:

AD = Anno dominy
AH = Anno Hizra

606 AD – హర్ష శకం

319 – 320 A.D – గుప్తుల శకం [చంద్రగుప్తుడి పట్టాభిషేకం].

78 A.D – శక యుగం [Incident తెలియదు].

↳ Indian Govt. ఈ calender ను follow చేస్తుంది.
↓
(అధికార లావాదేవీలకు)

57 B.C – [విక్రమ శకం]

3102 B.C – [కలియుగం].

→ హిజ్రా 10 వ సం॥ [632 A.D] లో ప్రవక్త మరణించాడు.

→ ప్రవక్త కాలంలోనే ఒక కొత్త రాజ్యం ఏర్పడింది [ప్రవక్తనే రాజ్యాధిపతి, మతాధిపతి].

→ ఆయన మరణానంతరం ఖలీఫా [వారసుడు] —

→ ఎంపిక విధానం : వ్యక్తి ప్రవర్తన : రాజ్యపాలన etc.

1. మహ్మద్ అలీ [అల్లుడు]

② అబుబకర్ [మామగారు]. — మొదటి ఖలీఫా.

→ అలీ మద్దతుదారులు షియాలు గాను, అబుబకర్ మద్దతుదారులు సున్నీలు గాను విడిపోయారు. [సంప్రదాయవాదులు].

→ India లో 3% షియా, 97% సున్నీలు కలరు.

↓

[Hyd & Lucknow లో more]

↓

b/c మొఘల్ ఆక్రమణలో షియా రాజుల పాలన ఉండేది.

↓

ఇరానియన్స్ లు ఇక్కడ ఉన్నారు.

→ 100% షియాలున్న ఏకైక దేశం — ఇరాన్.

→ ఉలేమా [మతపెద్దల వర్గం].

— షరియత్ ఉల్లంఘన జరిగితే రాజుపై చర్య

— ఫత్వా జారీ చేసే అధికారం.

Imp — ఖలీఫా ఇచ్చే బిరుదు — సుల్తాన్.

Imp → India లో సుల్తాన్ బిరుదున్న రాజులు : —

1. ఇల్టుట్ మిష్.
2. మహ్మద్ బిన్ తుగ్లక్
3. ఫిరోజ్ షా తుగ్లక్ [2 సార్లు] (ఏకైక రాజు)

మహ్మద్ బిన్ ఖాసిం :—

→ 712 A.D లో ఇండియాపై దండెత్తి సింధ్ ప్రాంతాన్ని ఆక్రమించాడు.

→ India ను జయించిన మొదటి ముసల్మాన్ [అరబ్] — బాగ్దాద్

→ సింధ్ ను 'చచ్' అనే బ్రాహ్మణవంశం పాలన — 'దాహిర్' → అనేవాడు.

→ ఖలీఫాకు పంపబడిన ఆభరణాలు 'సింధ్' ప్రాంతంలో — దొంగిలించబడ్డాయి.
↓ (శ్రీలంక నుండి
↓ (దేబాల్ వద్ద) రేవుపట్టణం

→ [illegible] ఖాసింను పంపి దాహిర్ ను ఓడించాడు. 712 A.D లో 'బ్రాహ్మణాబాద్ యుద్ధం' లో దాహిర్ ఓటమి.

→ జిజియా పన్ను ను విధించిన మొదటి రాజు — ఖాసిం [India].
└→ ముస్లిమేతరులపై తల పన్ను.

(Imp) → ఎల్ఫిన్‌స్టోన్ అనే బ్రిటిష్ చరిత్రకారుడు — "అరబ్బుల సింధు దండయాత్ర ఫలితాలు లేని విజయం".
[Great victory without Results]

→ 'చచ్‌నామా' అనే గ్రంథం — ఖాసిం గురించి మొత్తం సమాచారాన్నిస్తుంది.
↓ అరబిక్ [అబు బకర్ రాశాడు]

మహ్మద్ ఘజని: —

→ 1000 — 1027

→ 17 సార్లు India పై దండయాత్రలు.

→ సంపద, మతోన్మాదం.

మొదటి దాడి

: 1000 సం॥ లో 'జయపాలుడు' [హిందూషాహీ వంశం] — వాయువ్య భారతదేశం.
↓ రాజపుత్రుడు.

: ఓడి, ఆత్మహత్య చేసుకున్నాడు.

1008

: రాజపుత్రుల కూటమి — నాయకుడు — ఆనందపాలుడు.

'వైహింద్ యుద్ధం' — కూటమి — ఓటమి.

1025

→ 16 వ దాడి

→ సోమనాథాలయాన్ని ధ్వంసం చేసి సంపద - దోపిడీ.

ఆస్థాన కవులు —

ఫిరదౌసి

: 'షానామా' అనే గ్రంథాన్ని రాశాడు [పర్షియన్ భాషలో].

: HOMER OF THE EAST.

↓

[ప్రపంచంలోని తొలి ఇతిహాసాలు రాసిన గ్రీకు వ్యక్తి]

1. ఇలియడ్
2. ఒడిస్సీ

} ప్రపంచంలోనే తొలి ఇతిహాసాలు (గ్రీకు).

అల్‌బెరూని (imp)

: 1019 – 1030 [Indian].

: First ముస్లిం ఇండాలజిస్ట్.

: బృహత్‌సంహితను అరబిక్ భాషలో అనువాదం.

: తహకీక్ - ఇ - హింద్ (or) కితాబ్ - ఉల్ హింద్

[ఇండియా గురించి].

[11వ శతాబ్దానికి దర్పణం అని ఈ పుస్తకాన్ని పిలుస్తారు].

(imp) : దీనిని English లో రాసిన వారు — E.C. SACHAU

↓

[అల్‌బెరూనీస్ ఇండియా]

మహ్మద్ ఘోరి

22/12/12

: 1175 – 1206. [అసలు పేరు మయిజుద్దీన్ మహ్మద్]

: 1178 – మౌంట్ అబు యుద్ధం [ఘోరి ఓటమి].

: 1191 → మొదటి తరైన్ [ఓటమి]

: 1192 → రెండవ తరైన [గెలుపొందాడు]

కుతుబుద్దీన్ ఐబక్ అనే Governor నియమించెను.

1194 → చాందావార్ యుద్ధం → గహద్వాల రాజ్యాన్ని గెలిచాడు.

→ 1206 లో. ఘోరీ చంపబడ్డాడు.

→ తరువాత కుతుబుద్దీన్ ఐబక్ స్వతంత్ర ఢిల్లీ సామ్రాజ్య స్థాపన చేశాడు.

2. ఢిల్లీ సుల్తానులు

సల్తనత్ - సామ్రాజ్యము

→ 1206 – 1526 A.D.

→ 5 వంశాలు పాలించాయి.

1. బానిస వంశం 1206 – 1290 A.D [84Y]
2. ఖిల్జీ వంశం 1290 – 1320 A.D. [30Y]
3. తుగ్లక్ వంశం 1320 – 1414 A.D [94Y]
4. సయ్యద్ వంశం 1414 – 1451 A.D [37Y]
5. లోడి వంశం 1451 – 1526 A.D [75Y]

3 > 1 > 5 > 4 >

HISTORY OF DELHI :—

→ పాండవ రాజధానిగా దీనిని 'ఇంద్రప్రస్థ' అని పిలిచేవారు. [మహాభారత కాలం].

→ తరువాత 8th C A.D అనంగపాలుడు [తోమార వంశం - రాజపుత్రరాజు] దీని స్థానంలో కొత్త నగరాన్ని నిర్మించి ధిల్లికాపురం అని పేరు పెట్టాడు.

→ Delhikapuram చుట్టూ India ను పాలించిన ముస్లిం రాజులు దీని చుట్టూ 7 నగరాలు నిర్మించారు. → 7 నగరాలు + ధిల్లికాపురం → నేటి Delhi.

1. మెహ్రౌలి – కుతుబుద్దీన్ ఐబక్.
2. సిరి – అల్లాఉద్దీన్ ఖిల్జీ
3. తుగ్లకాబాద్ – ఘియాజుద్దీన్ తుగ్లక్.
4. జహాపన – మహమ్మద్ బిన్ తుగ్లక్ → అసలు పేరు జునాఖాన్
5. ఫిరోజాబాద్ – ఫిరోజ్ షా తుగ్లక్

} (1–5) Delhi సుల్తానులు

6. దీన్‌పన – హుమయూన్
7. షాజహానాబాద్ – షాజహాన్

} (6–7) మొగల్ చక్రవర్తులు

1. బానిస వంశం

a. కుతుబుద్దీన్ ఐబక్

: 1206 – 1210 A.D.

: లాహోర్ రాజధానిగా

: సుల్తాన్ అనే బిరుదు తీసుకోలేదు.

: మాలిక్
: లక్ భక్ష్ } బిరుదులు.

: ఇండియాలో మొదటి మసీదుని నిర్మించినవాడు.

ఆస్థానంలోని – చరిత్రకారులు

హసన్ నిజామి :

: తాజుల్ మాసిర్ అనే గ్రంథం.

: చౌగాన్ [Horse polo] ఆడుతూ మరణించాడు.
↓
కుతుబుద్దీన్ ఐబక్.

b. ఇల్‌టుట్‌మిష్.

: 1211–36

: కుతుబుద్దీన్ ఐబక్ యొక్క బానిస. బదౌన్ కు Governor గా నియమించబడ్డాడు. [అల్లుడు also].

: టర్కీస్ కు more importance, ఖాజీలు → ఉన్నతస్థానాలను పొందు-తున్నారు.
↓
[ముస్లిం యోగులు స్వతంత్రమైన నాయకులు]

: రాజధానిని Delhi కి మార్చాడు.

: కొత్త నాణాలు ముద్రించాడు.

a. టంకా [వెండి]
b. జిటల్ [రాగి] } 1:48

లాడేలు – ఘష్టనేలు
యగాలాలు – టర్కీలు

1 టంకా = 48 జిటల్

: ఇక్తా వ్యవస్థను ప్రవేశపెట్టాడు. [సైనికాధికారులకు జీతభత్యాలు, నగదు రూపంలో కాకుండా భూమి రూపంలో చెల్లించడం].

: 40 మంది ఇక్తేదారులు సంఘంగా ఏర్పడి – 'చహల్గని' గా
(or)
చాలీస.

: చహల్గాని : dufault ఆధారంగా మార్పు చెందింది. [original].

చరిత్రకారుడు

: మిన్హాజ్ - ఉస్ - సిరాజ్

: తబాఖత్ - ఐ - నాసిరి అనే గ్రంథం.

: బరాత్ గని power ని తెలియజేస్తుంది.

→ 1221 లో తన పాలసీల ద్వారా చెంఘిజ్‌ఖాన్ దాడిని ఆపాడు.

చెంఘిజ్‌ఖాన్ ↓ (or) (తెముజిన్) → మంగోలు తెగకు చెందినవాడు.

↓

[China — రష్యా వరకు రాజ్యస్థాపన — పెకింగ్ రాజధాని]

↓ 13th C.

→ చెంఘిజ్‌ఖాన్ మధ్య ఆసియాలోని ఖ్వారిజ్మ్ [జలాలుద్దీన్ మంగబర్ని] ని ఓడించాడు

↓ ఇల్టుట్‌మిష్‌ను శరణు ↓ తిరస్కరణ ↓ చెంఘిజ్‌ఖాన్ అటు రాలేదు

→ చెంఘిజ్‌ఖాన్ - బౌద్ధమతస్థుడు.

రజియా

: 1236-40

: India ను పాలించిన ఏకైక ముస్లిం మహిళ.

: రజియాకాలంలో 'హబ్సి' బానిస (ఇథియోపియా) జమాలుద్దీన్ యాకుత్ → ప్రాధాన్యత ఇచ్చింది.

: వారిద్దరూ హత్యకు గురయ్యారు.

: రాజు చేసే చట్టాలను "ఫర్మానా" అని అంటారు.

బాల్బన్

: 1266-86

: బానిసవంశంలో గొప్పవాడు.

: ఇల్టుట్‌మిష్ బానిస.

: సుల్తాన్ ప్రతిష్ఠను పెంచాడు.

చర్యలు

: రాజు దైవాంశ సంభూతుడు.

: జిల్లెల్లాహి అనే బిరుదు. [జిల్ - నీడ : ఇలాహి - దేవుడు]

: ఇరాన్ దర్బారులోని 3 సంప్రదాయాలు ప్రవేశపెట్టాడు.

1. సిజ్దా [సాష్టాంగనమస్కారం].
2. పైబోస [కాలి పాదాల ముద్దాడాలి].
3. నౌరోజ్ [నూతన సం॥ రోజు ఇరాని చక్రవర్తి కానుకలు సమర్పించాలి.].

(Imp) → చహల్గనిని అంతం చేశాడు.

→ దర్బారు లో బంగారు నాణాన్ని ప్రవేశపెట్టాడు.

→ మియోలు లో దారి దొంగలను అంతం చేశాడు.

→ బెంగాల్ Governor తుగ్రిల్‌ఖాన్ తిరుగుబాటును అణచివేశాడు.

(Imp) → కొత్త సైనిక శాఖ - ప్రారంభం - దివాని అరీజ్ [ఇంతకు ముందు ఆర్థిక శాఖ చూసేది].

→ ఆర్థిక శాఖ - దివాని వజారత్.

కైకుబాద్

: 1286-90

: బాల్బన్ మనవడు

: పక్షవాతంతో బాధపడుతున్నాడు.

: దివాని అరీజ్ సేనాని జలాలుద్దీన్ ఖిల్జీ ఇతనిని అంతంచేయడంతో బానిసవంశం అంతమయింది.

(23/12/12)

2. ఖిల్జీ వంశం

: స్థాపకుడు జలాలుద్దీన్ ఖిల్జీ. [1290-96].

అల్లా ఉద్దీన్ ఖిల్జీ

: కారా కు Governor గా

: ఇతను మామ జలాలుద్దీన్ ఖిల్జీని హత్య చేసి రాజ్యాన్ని పొందాడు.

: 1296-1316 [ఖిల్జీ విప్లవం].

↓

విప్లవాత్మక సంస్కరణలు చేపట్టాడు.

&

సైనిక విజయాలు.

: ఢిల్లీ సుల్తానులలో గొప్పవాడు.

సైనిక విజయాలు

NORTH INDIA :

: గుజరాత్ [రాజు: కరణ్‌సింగ్‌ను అంతంచేసి ఇతని భార్య కమలాదేవిని పెళ్ళిచేసుకున్నాడు].

: రణథంబోర్ [రాజస్థాన్‌లోని చిన్న రాజ్యం].

↓

రాజు: హమ్మీరదేవ.

: మేవార్ → రాజధాని : చిత్తోడ్.

↳ రాణారతన్‌సింగ్ [రాజు].

→ పద్మావత్ అనే గ్రంథం మాలిక్ మహ్మద్ జైసీ అనేవాడు రాశాడు.

↳ రతన్‌సింగ్ భార్య [హిందీలో 2వ గ్రంథం].

→ 30 వేల మంది ఆడ [మహిళలు] పద్మావతితో కలిసి జౌహర్ చేసింది.

[acc. to పద్మావత్ గ్రంథం].

→ సివానా, జాలోర్ అనే రాజస్థాన్‌లో ఉన్న రాజ్యాలను.

SOUTH INDIA

: దక్షిణాదిపై దండెత్తిన మొదటి ముస్లిం : అల్లా ఉద్దీన్ ఖిల్జీ.
↓
[అడుగుపెట్టిన].

: ఇతని సేనాని మాలిక్‌కాఫర్‌ను పంపించాడు [converted muslim].

: ఇతనికి హజార్‌దినారి అనే పేరు కలదు. మాలిక్‌కాఫర్ జయించిన రాజ్యాలు

	రాజ్యం పేరు	సం॥రం	ప్రాంతం	రాజధాని	రాజు
1.	యాదవ రాజ్యం	1308	మహారాష్ట్ర	దేవగిరి	రామచంద్ర దేవ
2.	కాకతీయ రాజ్యం	1309	A.P	వరంగల్	2వ ప్రతాపరుద్రుడు
3.	హోయసాల	1310	కర్ణాటక	ద్వారసముద్రం	వీరభల్లాల-III
4.	పాండ్య రాజ్యం	1311	తమిళనాడు	మధురై	వీరపాండ్య
→	యాదవ రాజ్యం	1315	మహారాష్ట్ర	దేవగిరి	శంకరదేవుడు

NOTE
→ యాదవ రాజ్యాన్ని Delhi లో విలీనం చేయడం జరిగింది.

→ ఈ రాజ్యాలను జయించిన ఖిల్జీ సికందర్-ఇ-సాని అనే బిరుదును తీసుకున్నాడు [అలెగ్జాండర్-II అని అర్థం].

సంస్కరణలు

: పరిపాలనను పూర్తిగా లౌకిక సాంప్రదాయంలో కొనసాగించాడు.

: ఖలీఫాను పూర్తిగా వ్యతిరేకించినవాడు.

: ఉలేమాల సలహాలను ఖండించాడు.

: ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు

పన్నులు : $\frac{1}{2}$

(Imp) → ఇక్తా వ్యవస్థను రద్దు చేశాడు.

→ రెవెన్యూ సంస్కరణలు చేపట్టాడు. ముందుగా

ఇతను Revenue శాఖ ప్రారంభం — దివాని ముస్తక్ రాజ్.

→ Govt, రైతుకు మధ్య వారధి

↓

Tax farming వ్యవస్థ.

→ దివాని రియాసత్ లేదా Tax collector ల నియామకం.

1. ఉలమాలు
2. షేక్ లు
3. షేక్ జాద [converted Hindus to IM]
4. మాలిక్

సమాజంలో ప్రధాన స్థానం.

సైనిక సంస్కరణలు

: రాజు ఆధీనంలో సైన్యం [standing army/ సిద్ధ సైన్యం].

: దాగ్

→ గుర్రాలపై ముద్రలు వేయడం.

: చెహర/హులియా

→ సైనికుల యొక్క పోలికల పట్టిక.

మార్కెట్ సంస్కరణలు

: ధరల నియంత్రణ [ధరలు Govt decide చేస్తుంది].

: ప్రత్యేక మార్కెట్ : సరై అదల్

: మార్కెటింగ్ అధికారి : షహానా.

: మార్కెట్ సంస్కరణలు ప్రవేశపెట్టింది సైనికులకోసం.

అదల్ = Justice

24/12/12

ముబారక్ ఖిల్జీ

: 1316 – 20 [1316-20]

: ఇతని కాలంలో ప్రధాని : ఖుస్రుఖాన్ అధికారం చెలాయించాడు.

↓

[converted హిందువు]

: మద్యం మరియు Homosex.

: ఇతను ఖలీఫా గా ప్రకటించుకున్నాడు. [పత్రిక].

: ఖుస్రుఖాన్ హత్య చేసి పన్నాగం.

ఖుస్రుఖాన్

: ఘియాజుద్దీన్ తుగ్లక్ ఇతనిని అంతం చేశాడు.

3. తుగ్లక్ వంశం

ఘియాజుద్దీన్

: ఇతని కుమారుడు మహ్మద్ జునాఖాన్ [మహ్మద్ బిన్ తుగ్లక్].

: 1320 – 25.

: జునాఖాన్ దక్షిణాది రాజ్యాలను అంతం [విలీనం] చేశాడు.

1. కాకతీయ
2. పాండ్య

Q: కాకతీయ రాజ్యాన్ని అంతం చేసిన సుల్తాన్ ?

1. మహ్మద్ బిన్ తుగ్లక్ (2) ఘియాజుద్దీన్

మహ్మద్ బిన్ తుగ్లక్

: 1325–51 [1325–51].

a : ఇబన్ బటూటా [మొరాకో] – యాత్రికుడు.

: 8 ఏళ్లపాటు Delhi లో ఖాజీ గా పనిచేశాడు. (ఖాజీ = న్యాయమూర్తి)

: తర్వాత రాయబారిగా china కు పంపించాడు.

: కితాబ్-ఉల్-రెహ్లా అనే గ్రంథాన్ని → రచన → ఇబన్ బటూటా.

b. జియావుద్దీన్ బరాని

: తారీఖ్-ఎ-ఫిరోజ్‌షాహి అనే గ్రంథం.

సంస్కరణలు

1327 : రాజధాని Delhi నుండి దేవగిరికి మార్పు.

↑ 2 years. ↓ దౌలతాబాద్ గా పేరు మార్పు.

: Token నాణాలను ముద్రించాడు. [కృత్రిమ విలువ కలిగిన నాణాలు]

: Govt నాణాల వెండి టంక స్థానంలో రాగి టంకాలను ముద్రించి కృత్రిమంగా వెండి విలువను కల్పించాడు.

: 1260లో కుబ్లైఖాన్ china లో paper currency ని successful గా ప్రవేశపెట్టాడు.

: 1290's లో గైఖాతున్ [ఇరాన్‌లో] implement చేశాడు.

: గంగా - యమునా అంతర్వేదిలో పన్నుల పెంపుగా. [1/3 పన్ను].

a) ఘరి
→ ఇంటిపన్ను

b) చరి
→ పశువులమేతపై వేసే పన్ను.

→ తీవ్రమయిన కరువుల not succeeded.

సంస్కరణలు

: క్షామ నివారణ చట్టం [ప్రపంచంలోనే first]
: వ్యవసాయ శాఖను ప్రారంభించాడు [దివాని కోహి].
: రైతులకు 'తక్కావి' రుణాలు ఇచ్చాడు [crop loans].

ఫిరోజ్ షా తుగ్లక్

: 1351 – 88
: ఆస్థాన చరిత్రకారుడు అఫీఫ్.
: తారీఖ్-ఎ-ఫిరోజ్‌షాహి అనే గ్రంథం రాశాడు.

MERITS

: షరియా ప్రకారం పన్నుల వసూలు.
a. ఖరాజ్ [భూమి శిస్తు] – 1/10
b. షర్బ్ [నీటి పన్ను] – 1/10
c. జకాత్ [2.5%] only from ముస్లిం – పేదలకు పంచేది.
d. జిజియా – బ్రాహ్మణులపై జిజియా విధించిన తొలి ముస్లిం రాజు.

: షరియా ప్రకారం యుద్ధంలో లభించిన సంపద

share
- రాజు (ఖుమ్స్) $\frac{1}{5}$ th [20%]
- సైనికులు ఘనిమ $(\frac{4}{5})$ th [80%]

సంక్షేమకార్యక్రమాలు

: దివాని ఖైరాత్ అనే సంక్షేమ శాఖ పేదల కోసం ప్రారంభం.

: దివాని బందెగాను - బానిసల సంక్షేమం కోసం. [1,80,000 మంది]

: దారుల్ షిఫా లు ఏర్పాటు [Govt Hospitals].

: అనేక dam ల నిర్మాణం.

: Drip irrigation ను ప్రవేశపెట్టాడు.

: వృద్ధాప్య పింఛను

: Employment bureu ఏర్పాటు.

: తోటల పెంపకం - ప్రోత్సాహం.

సాహిత్యము

: స్వీయ చరిత్ర రాసుకున్నాడు [First in India].

"ఫుతుహాత్ - ఇ - ఫిరోజ్‌షాహి"

: సంస్కృతం ⟶ పర్షియన్ లో అనేక గ్రంథాలు అనువాదం

నగరాలు

1. ఫిరోజ్‌షాబాద్
2. జౌన్‌పూర్ [U.P]
3. హిస్సార్ [హర్యానా] లను నిర్మించాడు.

DEMERITS

: పూరీలోని జగన్నాథ ఆలయాన్ని ధ్వంసం, బ్రాహ్మణుడి సజీవ దహనం

: అసమర్థ పాలన

: ఇక్తా వ్యవస్థ పునరుద్ధరణ, వంశపారంపర్యం చేశాడు.

: Delhi సామ్రాజ్యం పూర్తిగా విచ్ఛిన్నం, అనేక స్వతంత్ర రాజ్యాల ఏర్పాటు.

నాసిరుద్దీన్ మహ్మద్ తుగ్లక్

: చివరి వాడు.

: 1398 లో తైమూర్ ఇండియాపై దండెత్తి వచ్చాడు [సంపద కోసం]

↓ (మంగోలు నాయకుడు)

Volga నది ↔ సింధు [తైమూర్]

. మంగోలు అనే పదం నుండి మొగల్ అనే పదం వచ్చింది.

: నాసిరుద్దీన్ మరణానంతరం సయ్యద్ ఖిజర్ ఖాన్ [ఆఫ్ఘాన్] పాలించాడు.

4. సయ్యద్ వంశం

అల్లాఉద్దీన్ ఆలంషా

: చివరివాడు.

: బహలాల్ లోడి ఇతనిని అంతం చేసి హస్తగతం
↓
[ఆఫ్ఘాన్].
↓
ఆఫ్ఘన్ జాతి

5. లోడి వంశం

సికిందర్ లోడి

: 1506 లో ఆగ్రా ను నిర్మించి రాజధాని Delhi ⟶ ఆగ్రా.

ఇబ్రహీం లోడి

: చివరివాడు

: 1526 లో బాబర్ [తైమూర్ మునిమనవడు] దండెత్తి వచ్చాడు

మొదటి పానిపట్టు యుద్ధం [హర్యానా].

: ఇబ్రహీం లోడి అంతం [యుద్ధ భూమిలో మరణించిన ఏకైక సుల్తాన్].

(Gr-1) మత ఉద్యమాలు

1. భక్తి ఉద్యమం

: 11th c లో దక్షిణాన ప్రారంభం ⟶ 13th c మహారాష్ట్ర
↓
15th c North India.

(Gr-1) భక్తి ఉద్యమ స్వభావం లక్షణాలు

లక్షణాలు

1. యజ్ఞయాగాలను వ్యతిరేకించారు.
మోక్షానికి భక్తి ఒక్కటే మార్గం.

2. సామాజిక మతవివక్షలను తీవ్రంగా వ్యతిరేకించారు.
[భగవంతుడు అందరివాడు].

3. భక్తి ఉద్యమకారులు 2 రకాలు
→ సగుణ భక్తి
→ నిర్గుణ భక్తి

సగుణ	నిర్గుణ
→ దేవుడికి human character → విగ్రహారాధన	→ మానవుడి లక్షణాలు చాలా humble not to compare with god → దేవుడు – మానవరూపం – ఆకారంలేని. → భగవంతుడు నిరాకారుడు. → North India లో more. Eg: కబీర్ [కార్ల్ మార్క్స్ of India].

4. ప్రాంతీయ భాషలను భక్తి ఉద్యమకారులు వాడుకున్నారు.

ఆదిశంకరాచార్యులు

: 8 – 9th c కాలంలో

: భక్తి ఉద్యమానికి పునాది వేశాడు.

: కేరళలో కలడి లో జన్మించి, కేదార్‌నాథ్ [ఉత్తరాంచల్] లో మరణించారు. [32 సం॥ వయస్సులో].


: not భక్తి ఉద్యమకారుడు

: 'స్మార్త' అనే హిందూ మత శాఖను ప్రారంభించాడు.

followers : స్మార్తులు.

: 'హరిహర' ను పూజించేవారు [విష్ణువు + శివుడు].

: భారతదేశంలో నలుమూలల్లో 4 మఠాల స్థాపన.



: వేదాంతి

→ వేదాంతశాస్త్రంలో 6 తత్త్వాలు ప్రారంభం. వాటిని షడ్దర్శనములు అని అంటారు.

1. సాంఖ్య – కపిల
2. యోగ – పతంజలి
3. న్యాయ – గౌతమ
4. వైశేషిక – కణాద ఋషి
5. మీమాంస – జైమిని
(or)
పూర్వ మీమాంస
6. ఉత్తరమీమాంస (or) వేదాంతము

} షడ్దర్శనములు

→ ఉపనిషత్ ప్రధానంగా, భగవద్గీత.

– బాదరాయణ → బ్రహ్మసూత్రాలు అనే గ్రంథంను రాశాడు

→ వేదాంతమును శంకరాచార్యులు చెప్పిన వేదాంతమును అద్వైతము అని అంటారు.

→ మాయ సిద్ధాంతం : ప్రపంచమంతా ఒక భ్రమ / ఆచార్య నాగార్జునుడి శూన్యవాదంతో పోలి ఉంటుంది.

→ ప్రచ్ఛన్న బుద్ధుడు [Crypto budha].

→ మోక్షము జ్ఞాన మార్గం ద్వారా లభిస్తుంది.

(28/12/12)

SOUTH INDIA

రామానుజాచార్యులు

→ 11th century.

→ శ్రీరంగం [T.N] లోని వైష్ణవాలయానికి ధర్మకర్తలు.

→ శ్రీవైష్ణవము అనే కొత్త-శాఖ ప్రారంభం

→ విశిష్టాద్వైతము ను చెప్పాడు.

మధ్వాచార్య

: 13th c

: ఉడిపి [కన్నడియన్]

: 'ద్వైత'మును చెబుతున్నాడు

నింబార్క

: 14th c

: ఆంధ్రుడు

: ద్వైతా - అద్వైతము / భేద-అభేద

వల్లభాచార్య

: 15th–16th c

: కాశీలోని ఒక తెలుగు కుటుంబంలో జన్మించాడు.

: శుద్ధాద్వైతము.

:

మహారాష్ట్ర

: 13th – 17th c.

జ్ఞానదేవుడు

: తొలి భక్తి ఉద్యమకారుడు.

: 13th c

: 'జ్ఞానేశ్వరి' [మరాఠీలో తొలి గ్రంథం]

(or)

భావార్థదీపిక

నామదేవుడు

: 14th c

: నిర్గుణ భక్తి ఉద్యమకారుడు.

ఏకనాథ్

: 16th c

: మరాఠీలో అనేక భక్తిగీతాలు – 'అభంగాలు' రాశాడు.

: 'భావార్థ రామాయణం' అనే గ్రంథం రాశాడు.

తుకారాం & సమర్థరామదాసు

→ తుకారం 'వరాకారి' భక్తికి [తీర్థయాత్రల ద్వారా మోక్షం].

→ రామదాసు 'ధరాకారి' భక్తికి చెందినవాడు [తీర్థయాత్రలకు no importance].

→ విఠోబ → పండరపురం
→ విఠల
→ పాండురంగ } విష్ణువు అని అర్థం.

రామదాసు

: శివాజీకి మత గురువు.

: మరాఠీలో 'దాసబోధ' అనే గ్రంథాన్ని రాశాడు.

NORTH INDIA

: 15th c

రామానంద

: 15th c

: ప్రయాగ [అలహాబాద్].

: 12 మంది శిష్యులు - అవధూతలు [అన్ని కులాల వారు ఉన్నారు].

1. పీప – యువరాజు
2. కబీర్ – ముస్లిం నేత కులంవాడు [సాలెవాడు]
3. రవిదాస – చర్మకార కులం [చెప్పులు కుట్టేవాడు].
(or)
రాయ్‌దాస

[2, 3 నిర్గుణ భక్తి ఉద్యమకారులు].

కబీర్

: 15th c – 16th c

: నిర్గుణ భక్తి ఉద్యమకారుడు [Carl marc's of India].

: విగ్రహారాధన, తీర్థయాత్రలను ఖండించాడు.

: ఉపవాసాలను ఖండించాడు.

: సామాజిక దురాచారాలను ఖండించాడు. [సతి, పరదా]

: రామ్, రహీమ్ ఒకటే.

: ఇతని సమాధి మాఘర్ [U.P] లో కలదు.

గురునానక్

: నిర్గుణ భక్తి ఉద్యమకారుడు
: కబీర్‌కు సమకాలికుడు.
: 'తల్వాండి' [పంజాబ్] లో జన్మించాడు, కర్తార్‌పూర్ లో మరణించాడు.
ఇవి ప్రస్తుతం PAK లో వున్నాయి.
: విశ్వానికి దేవుడు ఒక్కడే [Unity of God & being].
: గురు కా లంగర్ అనే కార్యక్రమాన్ని చేపట్టాడు [సామూహిక వంటశాలలు]
: సిక్కుమత స్థాపకుడిగా భావిస్తారు.

సిక్కుమతం

: సిక్కుమత స్థాపకుడు గురునానక్
: 10 మంది గురువులు : మిగతా వారందరు శిష్యులు [సిక్కు].
: వంశపారపర్యంగా గురువులు

> 'సిక్క' అనే పదం నుండి 'సిక్కు' వచ్చింది

2. గురు అంగద్
3. అమర్‌దాస్
4. రామ్‌దాస్

: అక్బర్ ఇతనికి స్వర్ణదేవాలయ భూభాగాన్ని కానుకగా ఇచ్చాడు.

5. అర్జున్‌దేవ్

: ఇతని కాలంలో స్వర్ణదేవాలయం నిర్మించబడింది.
: ఈ దేవాలయం అసలు పేరు 'హరమందిర్ సాహిబ్'
: ఇతనికాలంలో 'ఆదిగ్రంథ్' రాయబడింది
: దీని అసలు పేరు 'గురుగ్రంథ్ సాహెబ్' [పంజాబీ భాష గురుముఖి లిపి]
: ఇతను 'సుఖ్మణి' అనే గ్రంథాన్ని పంజాబీలో రాశాడు.
: జహంగీర్ ఇతనికి మరణశిక్ష విధించాడు [యువరాజు ఖుస్రూ కి ఆశ్రయం కల్పించినందుకు

6. హరగోవింద్

: తిరుగుబాటు చేసినందుకు జహాంగీర్ 10 ఏళ్ల జైలు శిక్ష విధించాడు

: అర్జున్ దేవ్ కుమారుడు

7. హరరాయ్

8. హరకిషన్

: 8 ఏళ్ల వయసులో చనిపోయిన గురువు.

9. తేజ్ బహదూర్

: సిక్కు గురుల 9వ గురువు కలదు.

: 1675 లో ఔరంగజేబు ఇతనికి మరణశిక్ష విధించాడు.

10. గురుగోవింద్ సింగ్

: 1699లో 'ఖల్సా'ను స్థాపించాడు. [ఒక మతం లాంటిది].

: ఖల్సా లో 5 సూత్రాలు కలవు.

: ఖల్సా లో ప్రతి సిక్కు యువకుడు సభ్యుడే.

: వాటిని 5 K'S అంటారు [సూత్రాలను]

1. కేశము
2. కంగ [దువ్వెన]
3. కడ [కడియం]
4. కృపాణము
5. కచ్ఛ [underwear ని ధరించాలి].

: 1708 లో హత్యకు గురయ్యాడు [నాందేడ్‌లో].

ఇతని సమాధి నాందేడ్ లో కలదు. [సిక్కుల పవిత్ర స్థలం].

సూరదాస్

: 15th – 16th C.

: సూరసాగర్ – కృష్ణుని జీవిత చరిత్ర. } హిందీలో
సూరసారావళి

మీరాబాయి

: 15th c – 16th c

: రాజకుటుంబానికి చెందిన వితంతువు

: కృష్ణుని భర్తగా ఆరాధన

తులసీదాస్

: 16th – 17th c

: రామచరితమానస్ – హిందీలో రామాయణం

: కవితావళి

: వినయపత్రిక } గ్రంథాలు

చైతన్య

: 15th – 16th c

: బెంగాల్

: పూరీలోని జగన్నాథ భక్తుడు.

శంకరదాస

: 15th – 16th c.

: అస్సాంలో వైష్ణవభక్తి ప్రచారం

: రామాయణంతో పాటు

: భాగవతపురాణం } లను 'అస్సామీ' భాషలో రాశాడు.

: ఈ కాలంలో అస్సాంను 'అహోం' వంశం పరిపాలిస్తున్నది. [12th – 19th c]

: సుహుంగ్ముంగ్ అనే అహోంరాజు – వైష్ణవమతాన్ని తీసుకుని స్వర్గనారాయణగా పేరు మార్చుకున్నాడు.

నరసింగమెహతా

: 15th c

: గుజరాత్ : వైష్ణవభక్తి ప్రచారం

వీరశైవం

: శైవభక్తిలో ముఖ్యమైనది.

: కర్ణాటకలో

31/12/12

సూఫీ ఉద్యమాలు :—

→ ఇస్లామిక్ భక్తి ఉద్యమం.

→ Indiaలో 13th c లో North Indiaలో ప్రారంభం.

→ 15th c – South India.

* పీర్ - మురీద్ [గురువు–శిష్యుడు].

* ఖాన్ఖా – గురువులు, శిష్యులతో నివసించే గృహం [గురుకులం వంటిది].

* వక్ఫ్ భూములు – ఖాన్ఖా నిర్వహణకు ఇవ్వబడిన భూమి.

  దేవదాయము – దేవాలయాల నిర్వహణకు [హిందూ].

* ఇనాం/సయుర్గల్ భూములు – మత పెద్దకు ఇవ్వబడిన భూమి.

  అగ్రహారము/బ్రహ్మదేయము – బ్రాహ్మణులకి ఇవ్వబడిన భూమి.

* ఇక్తా/జాగీర్ – అధికారులకు ఇవ్వబడిన భూములు.

* ఖలిస భూములు – రాజుగారి ఆధీనంలో వున్న భూములు.

* **ఫన** [కలయిక]

  – భక్తుడు భగవంతుడిలో ఆధ్యాత్మికంగా విలీనం కావడం.

సమ : సూఫీల యొక్క ఆధ్యాత్మిక సంగీత నృత్యాలు.

దర్గ : సూఫీ సన్యాసుల యొక్క దర్గాలు సమాధులు.

ఉర్స్ : సూఫీ సన్యాసి వర్ధంతి రోజున చేసే ఉత్సవం.

→ 16th c వరకు 14 రకాల సూఫీ ఉద్యమాలు [సిల్‌సిల] తెలుస్తాయి

1. చిష్తీ
2. నక్షబంది
3. ఖాదిరి
3. సుహ్రావర్ది
5. కుబ్రవియ

చిస్తీ సిల్‌సిల

: షేక్ మొయినుద్దీన్ చిస్తీ స్థాపకుడు [ఇరాన్ నుంచి వలస వచ్చి 1192లో అజ్మీర్‌లో స్థిరపడ్డాడు].

: ఖాజా గరీబున్ నవాజ్ అని పిలవబడ్డాడు.

చిస్తీ ముఖ్య సన్యాసులు:

a. కుతుబుద్దీన్ భక్తియార్ కాకి:
→ కుతుబ్‌మినార్ అనే పేరు ఇతని పేరు మీదనే పెట్టారు.

b. హజరత్ నిజాముద్దీన్:
→ Delhi ఇతని దర్గా కలదు.

c. బాబా ఫరీద్:
→ పంజాబ్‌లోని అజోధన్ [Pak] ప్రాంతంలో ఇతని దర్గా కలదు.
→ సిక్కులు ఎక్కువగా అభిమానిస్తారు. ఇతని బోధనలను 'ఆదిగ్రంథ్'లో రాసుకున్నారు.
→ కబీర్ బోధనలు కూడా ఆదిగ్రంథ్‌లో కలవు.

d. షేక్ నూరుద్దీన్ ఋషి:
→ కాశ్మీర్‌లో చిస్తీ ఉద్యమాన్ని తీసుకెళ్లారు.
→ చరార్ షరీఫ్ [కాశ్మీర్]లో ఇతని దర్గా కలదు.

e. షేక్ సలీమ్ చిస్తీ:
→ ఫతేపూర్ సిక్రి ఇతని దర్గాను అక్బర్ నిర్మించాడు.

f. హజరత్ గేసుదరాజ్ :

: దక్షిణాదికి వచ్చిన మొదటి సూఫీ సన్యాసి.

: గుల్బర్గలో స్థిరపడ్డాడు.

: 15th C.

: ఖాజా బందే నవాజ్ గా పిలవబడ్డాడు.

: ఉర్దూలో మొదటి గ్రంథం రాసిన వ్యక్తి.

'మిరాజ్-ఉల్-ఆషిఖీన్'.

: ఉర్దూ 14th C లో South Indiaలో ప్రారంభం

[పర్షియన్ + Indian languages]
↓
ఉర్దూ
↓
18th C North India.

ఢిల్లీసుల్తానులకాలంలో లలితకళలు :—

I. వాస్తుశిల్పకళలు

: ఇండో-పర్షియన్ శైలి [మిశ్రమ].
↳(సరాసెనిక్)

: గుమ్మటము [DOME] కనిపిస్తుంది

: పై కప్పు flat గా వుండదు [DOME].

: pillers వుండవు. Arches వుంటాయి.

కట్టడాలు

1. మసీదులు

a. ఖువ్వతుల్ ఇస్లాం [Delhi]
b. అడైదిన్‌కా ఝోంప్రా
↳ అజ్మీర్ [రాజస్థాన్]

} కుతుబుద్దీన్ ఐబక్ నిర్మించాడు.

→ ఇవి భారతదేశంలో నిర్మించబడిన తొలి మసీదులు.

[ఇవి రెండూ కూడా ముందుగా వైష్ణవ దేవాలయాలు]

c. జమాయత్ ఖాన మసీదు

→ అల్లావుద్దీన్ ఖిల్జీ నిర్మించాడు. [Delhi].

→ India లో మొదటి ఇస్లాం సాంప్రదాయంప్రకారం నిర్మించబడిన మసీదు.

d. బారగుంబజ్ మసీదు:

→ సికందర్ లోఢీ [Delhi].

2. మినార్లు

(a) కుతుబ్‌మినార్ [మెహ్రౌలీ].

: 71.4 m ఎత్తు

: 5 అంతస్తుల నిర్మాణం.

: మొదటి అంతస్తు : ఐబక్ } Red sand stone.

2, 3, 4 : ఇల్‌టుట్‌మిష్ }

5 : ఫిరోజ్‌షా తుగ్లక్ [పాలరాయి]

3. మహల్

: ఫిరోజ్ షా తుగ్లక్ నిర్మించినవి [Delhi].

1. ఫిరోజ్‌షాకోట్ల
2. హౌజ్‌ఖాస్

[పాఠశాల విడిది]

4. దర్వాజ

a. అలై దర్వాజ

: అల్లా ఉద్దీన్ ఖిల్జీ

: కుతుబ్‌మినార్‌కు ద్వారం

→ కుతుబ్‌మినార్ ప్రక్కనా అలై మినార్‌ను ఖిల్జీ నిర్మించాడు.

5. మఖ్బరా

: సమాధులు.

: సికింధర్‌లోఢీ సమాధి అత్యంత గొప్పది [Delhi]

: అష్టభుజాకారం

: ఒక ఎత్తయిన వేదికపై నిర్మించబడింది.

9. సంగీతము

: Delhi సుల్తానులకాలంలో – హిందుస్థానీ సంగీతం – మిశ్రమం.

: పర్షియన్-అరబిక్ సాంప్రదాయం చాలా ప్రభావం కలదు. [హిందు + పర్షియన్ + అరబిక్ సాంప్రదాయం]

అమీర్ ఖుస్రు

: బహుముఖ ప్రజ్ఞాశాలి

: బాల్బన్ నుండి ఘియాసుద్దీన్ తుగ్లక్ వరకు '8' మంది ఆస్థానాలలో సంగీత విద్వాంసుడు.

: హజరత్ నిజాముద్దీన్ యొక్క ప్రియశిష్యుడు.

: రెండు సంగీత వాయిద్యాలను తయారుచేశాడు.

a. తబల

b. సితార్ [వీణ + తంబుర]
(వీణ ↓ హిందూ, తంబుర ↓ పర్షియన్)

→ పొట్టపైన మెడతగిలిన వీణ లాంటి పరికరం.

: 18 రాగాలను కనుగొన్నాడు.

1. ఖవ్వాలి
2. గోర
3. సనమ్
4. ఐమన్
5. ఖయాల్

: తోతేహింద్ అనే బిరుదును అల్లావుద్దీన్ ఖిల్జీ ఇతనికిచ్చాడు.

గ్రంథాలు:

→ ఖజైన్-ఉల్-ఫుతూ [అల్లావుద్దీన్ సైనిక విజయాలు].

→ మిఫ్తా-ఉల్-ఫుతూ [జలాలుద్దీన్ ఖిల్జీ విజయాలు].

→ తుగ్లక్-నామా [ఘియాజుద్దీన్ తుగ్లక్ గురించి]

→ ఆషిఖ
→ లైలా, మజ్నూ
→ షిరిన్ ఖుస్రు
} ప్రేమ కావ్యాలు.

3. ప్రాంతీయ రాజ్యాలు

→ 1325 – 1550 A.D.

1325లో ఆంధ్రలో 3 రాజ్యాలు →
- ముసునూరి నాయక రాజ్యం [రేఖపల్లి నుండి పాలన] ↓ భద్రాచలం
- పద్మనాయకులు [రాచకొండ] ↓ Nalgonda Dt.
- రెడ్డి రాజులు [కొండవీడు రాజధాని – Guntur].

→ Delhi సామ్రాజ్య పతనం ఆంధ్రలో ప్రారంభమయింది.

→ 1334 తమిళనాడులో తుగ్లక్ Governor "మధురై సుల్తాన్" లో స్వతంత్రరాజ్యాన్ని స్థాపించాడు.

→ 1336 కర్ణాటకలో విజయనగర సామ్రాజ్య స్థాపన.

→ 1347 బహమని సామ్రాజ్య స్థాపన
↓
గుల్బర్గ రాజధానిగా.

02/01/13

NORTH INDIA

షామీర్ వంశం

: కాశ్మీర్‌ను పాలించారు

జైనుల్ అబిదీన్

: 1420 – 1470
: కాశ్మీర దేశపు అక్బర్ → పిలుస్తారు [Secularism].
: బడాషా → ప్రజలు
: పండితులకు ఉన్నత ఉద్యోగాలు ఇవ్వడం.
: జిజియా పన్నును రద్దు చేశాడు.
: కొత్త హిందూ దేవాలయాల నిర్మాణం
: రాజతరంగిణి, మహాభారతం } పర్షియన్ భాషలోకి అనువదించబడినాయి.

: జీనరాజు / శ్రీవర } తప్పులు రాజతరంగిణిని కొనసాగించారు.

: ఉలర్ సరస్సు మధ్యలో ఒక కృత్రిమ దీవి ఏర్పాటు
↓
జైనలంక.

a) మసీదు
b) భవంతిని నిర్మించాడు.

షార్కీ వంశం

: జౌన్‌పూర్ రాజధానిగా [U.P]

హుస్సేన్ షా షార్కీ

: 1450 – 1505.

: హిందూస్థాని సంగీతంలో విద్వాంసుడు.

: జంగుల అనే రాగాన్ని కనుగొన్నాడు.

: జౌన్‌పూర్‌లో 'అటల దేవి' మసీదును నిర్మించాడు.
↓
(ఇంతకుముందు ఒక దేవాలయం)

ఇలియాస్ షాహీ వంశం

: బెంగాల్‌ను పాలించారు.

: పండువ / గౌర్ } రాజధానులు

: పండువలో 'అదీనా' మసీదును నిర్మించారు
↓
[400 గుమ్మటాలు – ప్రత్యేకత]

: గౌర్‌లో మసీదులు:

a) ఛోటా సోనా మసీదు

b) బడా సోనా మసీదు

అల్లా ఉద్దీన్ హుసేన్ షా:

: వైష్ణవ భక్తి ఉద్యమకారుడు చైతన్యుడిని ఆదరించాడు.

: కృష్ణుడి అవతారంగా – ప్రజలు ఇతనిని భావించేవారు.

కవులు

: కాశీరాం
: మహాభారతాన్ని బెంగాలీలో

క్రిత్తివాస ఓజా : బెంగాలీలో రామాయణం అనువాదం.

మల్దార్ బసు : బెంగాలీలో భాగవతము.

: శ్రీకృష్ణవిజయం గ్రంథ రచయిత

మాళవ సుల్తానులు : మండు రాజధానిగా [m.p]

బాజ్‌బహదూర్ : కవి, సంగీత విద్వాంసుడు

: శ్రీకృష్ణభక్తుడు

గుజరాత్ సుల్తానులు

: అహ్మదాబాద్ రాజధానిగా

మహ్మద్ షా బేగర :

: బేగర అనగా రెండు కోటలు జయించినవాడు.

a. గిర్నార్

b. చంపనీర్

: ఆస్థానంలో ఉదయరాజు అనే కవి రాజవినోద మహాకావ్యం ను రాశాడు.

రాజపుత్ర రాజ్యాలు :

a) మేవార్ — రాజధాని 'చిత్తోడ్' — రాణాకుంభ [ముఖ్య రాజు]
- గీతగోవిందం పై వ్యాఖ్యానం రాశాడు [జయదేవుడు].
- 32 కోటలు నిర్మించాడు.
- చిత్తోడ్‌లో ఒక కీర్తి స్తంభాన్ని నిర్మించాడు.
- శిశోడియా వంశానికి చెందినవాడు.

b) మార్వార్ — రాజధాని

ఇతర రాజులు

a) రాణా సంగ్రామ్‌సింగ్

b) రాణా ప్రతాప్‌సింగ్

మార్వార్ రాష్ట్రం :

: రాథోర్ వంశం.

: రాజధాని జోధ్‌పూర్

: రాథోర్ కుమార్తె "జోధాబాయిని" అక్బర్ వివాహమాడాడు.

మొఘల్ సామ్రాజ్యం

→ తైమూర్ వారసులు. [volga నది ~~~ సింధూ నది] రాజ్యం.

→ చివరికాలంలో మహా సామ్రాజ్యాన్ని విభజించి వారసులకు ఇచ్చాడు
↓
తైమూర్

a) సమర్ఖండ్
b) హీరట్
c) కాబూల్
d) ఫర్గానా [కిర్గిస్థాన్ – మధ్యఆసియా].
↳ బాబర్ జన్మస్థలం.

ఫర్గానా
↓
సమర్ఖండ్
↓
కాబూల్
↓
India

→ బాబర్ ఫర్గానాను కోల్పోయి కాబూల్ కు రాజు అయ్యాడు

→ భారత దేశం నుండి ఆహ్వానించిన భారతీయ రాజులు

a) రాణాసంగ్రామ్‌సింగ్
b) దౌలత్‌ఖాన్ లోడి [పంజాబ్ Governor]

} ఇబ్రహీంలోడి ప్రత్యర్థులు.

చరిత్ర:

I → 1526 — 1707
↓ బాబర్ ↓ ఔరంగజేబు

→ బాబర్ ఇండియాలో రాజ్యస్థాపకుడు.

II → 1707 — 1857 → 8 మంది మొఘల్ చక్రవర్తులు పాలించారు.

బాబర్

: 1526 – 30

: బాబర్ అనగా పులి.

→ అసలు పేరు జహీరుద్దీన్ మహమ్మద్.

: ప్రపంచంలో గొప్ప స్వీయ చరిత్ర – బాబర్
[prince among the autobiographer's]

: తుజుక్-ఇ-బాబరీ — స్వీయచరిత్ర → ఫర్గానా, కాబూల్, ఇండియాల గురించి 3 భాగాలు.
↓ జ్ఞాపకాలు. (or) బాబర్‌నామా. ↓ టర్కిష్ భాషలో

: బాబర్ నామాను మిసెస్ బేవరిడ్జ్ ఆంగ్లంలో అనువాదం చేసింది.

: ఇతని కాలంలో 'బ్లుత్‌రయాం' అనే కొత్త పాలన పర్షియన్ భాషలో

: రాజభాష – పర్షియన్.

యుద్ధాలు

1526 – పానిపట్టు – I [హర్యానాలో]
→ ఇబ్రహీంలోడిని ఓడించి – మొఘల్ రాజ్య స్థాపన.

1527 – పానిపట్టు – II
కణ్వా యుద్ధం [U.P] – జిహాద్‌ను ప్రకటించాడు.
→ రాణా సంగ్రామ్‌సింగ్‌ను ఓడించాడు.
→ వాస్తవ మొఘల్ సామ్రాజ్య స్థాపన ఈ యుద్ధం ద్వారానే జరిగింది.

1528 – ఛందేరి యుద్ధం: [M.P]
– రాజపుత్రరాజు మేదినిరాయ్‌ని ఓడించాడు.

1529 – గోగ్రా యుద్ధం [Bengal]
– నుస్రత్ షాను ఓడించాడు [ఇలాస్ షాహీ వంశం]

1530 –
– కాబుల్‌కి వెళుతూ మార్గమధ్యంలో చనిపోయాడు.
– ఇతని సమాధి కాబూల్‌లో కలదు.

హుమాయూన్

: బాబర్ కుమారుడు.

: 1530 – 40.

: షేర్ షా చేతిలో 1540లో ఓడిపోయి తిరిగి 1555లో తిరిగి హస్తగతం.

: 1555 – 56

: హుమాయూన్ అనగా అదృష్టవంతుడు.

: అసలు పేరు నాసిరుద్దీన్ మహ్మద్.

: ఇతని సోదరి 'గుల్‌బదన్ బేగం'
– హుమాయూన్ నామా అనే గ్రంథం.
– ఆధారం హుమాయూన్ చరిత్రకు.

: శిశోదియా మహారాణి కర్ణావతి హుమాయూన్‌కు రాఖీ పంపితే → అలస్యంగా.
↓
మేవార్ రాణి.

→ షేర్షా 3 యుద్ధాలు చేశాడు:

1538 – చూనార్ యుద్ధం
– షేర్షాను ఓడించి, డబ్బు తీసుకుని వదిలేశాడు.

1539 – చౌసా యుద్ధం
– షేర్షా చేతిలో ఓడిపోయి పారిపోయాడు.

1540 – కనౌజ్ / బిల్గ్రాం యుద్ధం.
– హుమాయూన్ ఓడిపోయి, రాజ్యాన్ని కోల్పోయి
తాత్కాలికంగా మొఘల్ వంశం అంతం.

→ అమర్‌కోట్‌ను పాలించే రాణా ప్రసాద్ హుమాయూన్‌కు ఆశ్రయం.
↓
రాజస్థాన్.

→ ఈ కాలంలోనే హుమాయూన్ భార్య హమీదా భాను బేగం [1542] లో
అక్బరుకు జన్మనిచ్చింది.

→ 1543-55 వరకు ఇరాన్‌ను పాలిస్తున్న వంశం సఫావిద్ – షా తహమస్ప్
ఆశ్రయం ఇచ్చాడు.

→ 1555లో సికిందర్ సూర్ [షేర్షా సూర్ వంశం] షేర్షా తర్వాత రాజ్యస్థాపన – బలహీనుడు
ఈ కాలంలో హుమాయూన్ దాడి.

→ షరతు: కాందహార్‌ను ఇరాన్ రాజుకు ఇవ్వాలి. [సైన్య సహాయం].

→ 1555 లో సర్హింద్ యుద్ధం:

హుమాయూన్ vs సికిందర్ సూర్
↓ తిరిగి రాజ్యస్థాపన ↓ ఓటమి.

→ కాంధహార్‌ను షా తహమస్ప్‌కు ఇచ్చాడు.

→ Delhi లో తన గ్రంథాలయం మెట్లనుండి జారిపడి చనిపోయాడు.

అక్బర్

: 1556 – 1506 .
: 14 ఏళ్లలో రాజ్యానికి వచ్చాడు .
: గొప్పవాడు – అక్బర్
: అసలు పేరు – జలాలుద్దీన్ మహ్మద్ .

చరిత్రకారులు

1. అబుల్ ఫజల్

a. అక్బర్‌నామా

b. అయిని అక్బరి – [పరిపాలన]

→ 2 వ సంపాదనలో ఉత్తమ గ్రంథం

→ మొదటిది : 'అర్థశాస్త్రం' – కౌటిల్యుడు .

Q : వ్యవసాయం గురించి అక్బర్ కాలంలో తెలియజేస్తున్న గ్రంథం .

Ans : అయిని అక్బరి .

2. అబ్దుల్ ఖాదర్ బదౌని

a. ముంతకాబ్ – ఉత్ – తవారిక్

3. నిజాముద్దీన్ అహ్మద్

: తబాఖత్ – ఐ – అక్బరి

Imp → అక్బర్‌కు సంరక్షకుడు – బైరాంఖాన్

– కలనౌర్ [పంజాబ్] సమీపంలో ఒక తోటలో ఇటుకలను పేర్చి , ఇక్కడే పట్టాభిషిక్తుడయ్యాడు .

→ Delhi , ఆగ్రాలను 'హేమరాజ్' ఆక్రమించుకున్నాడు [హుమాయున్ మరణాంతరం]

↓ 'విక్రమజిత్' అనే బిరుదును తీసుకున్నాడు

→ హేము బజార్‌లోని బనియా కుటుంబానికి చెందినవాడు .

→ హేము చేసిన యుద్ధాలలో (22) అన్నింటిలో గెలిచాడు .

1556 – పానిపట్ – II

అక్బర్ vs హేము
↓
ఓటమి.

→ 1561 – 95 – ఆయన ఉత్తర భారతదేశం మొత్తాన్ని జయించాడు.

→ 1561 – మాల్వా [M.P]

1564 – ఘరకటంగ రాజ్యం [M.P]
(or) ↳ దుర్గావతి అనే మహిళ పాలిస్తుంది.
గోండ్వానా

1573 – గుజరాత్
– నూతన రాజధాని ఫతేపూర్ సిక్రీ నిర్మించాడు. [విజయానికి సూచికగా]
↓
విజయం.

1574 – 76 – బీహార్, బెంగాల్
– 1576 లో 'హల్దీఘాట్' యుద్ధంలో – రాణాప్రతాప్‌సింగ్‌ను ఓడించాడు [శిశోడియా వంశం]
– యుద్ధం చేసిన ఏకైక రాజ్యం
శిశోడియా రాజులు only.

1586 : కాశ్మీర్
కాబూల్
బెలూచిస్తాన్

1591 : సింధ్

1592 : ఒరిస్సా

1595 : కాందహార్.

→ అతిపెద్ద కాలంలో అతిపెద్ద రాజ్యస్థాపన చేసిన ఏకైక రాజు – అక్బర్.
↓
(34yrs)

SOUTH INDIA :

1. ఖాందేశ్ [m.p]
2. అహ్మద్‌నగర్ [మహారాష్ట్ర]
3. బీజాపూర్ [కర్ణాటక]
4. గోల్కొండ [A.P]

} బహమనీ సామ్రాజ్యం నుండి విచ్ఛిన్నమయిన రాజ్యం.

→ మొదటగా 1595 – 1600 మధ్యకాలంలో మొదటగా అహ్మద్‌నగర్ పై రెండు సార్లు యుద్ధం. కాని మొఘల్ సామ్రాజ్యంలో విలీనం కాలేదు.

అక్బర్ vs చాంద్‌బీబీ [రాణి].

అక్బర్‌కు ఇవ్వబడిన ప్రాంతాలు :

a) అహ్మద్‌నగర్ సిటీ.
b) బీరార్ [విదర్భ – మహారాష్ట్ర]
c) బాలాఘాట్

→ 1601 లో ఖాందేశ్‌ను జయించారు.

↳ రెండు రాజధానులు

a. బుర్హాన్‌పూర్ [m.p]
b. అసీర్‌ఘర్

} ఆక్రమణ.

అక్బర్ – మత విధానాలు

→ సూఫీ సిద్ధాంతం 'సుల్ – ఎ – కుల్' ద్వారా పాలన

↳ సర్వమానవ సౌభ్రాతృత్వం / అందరికి శాంతి.

సంస్కరణలు

: 1562 లో బలవంతపు మత మార్పిడిల నిషేధం.

: 1563 లో తీర్థయాత్రల పన్ను రద్దు [హిందువులు].

: 1564 లో జిజియా పన్ను రద్దు.

: కొత్త హిందూ దేవాలయాలు, church ల నిర్మాణం.

: హిందూ ధర్మాలకు పూర్తి మత స్వేచ్ఛ.

1. అంబర్ రాకుమార్తె — హర్కాబాయి
[మొదటి రాజపుత్ర స్త్రీ] వివాహం.

→ మరియం జమాని అనే పేరు కూడా కలదు.
↓
జహంగీర్ తల్లి

2. జోధాబాయి
[మార్వార్ రాకుమార్తె].

→ 1575 లో ఇబాదత్ ఖాన [ఫతేపూర్ సిక్రి] ప్రార్థనామందిరాన్ని నిర్మించాడు.
↳ every Thursday ఇస్లాంపై చర్చలు.
[1575 – 1578]

→ అక్బర్ నిరుత్సాహి. ఈ చర్చల ద్వారా ఇస్లాం మతంపై పూర్తి వైరాగ్యం వచ్చింది.

→ 1578 – 82 వరకు అన్ని మతాలపై చర్చలకు ఇబాదత్ ఖాన ప్రారంభం.

హిందూమత ప్రతినిధులు:
a) పురుషోత్తం
b) దేవి

జైనమతము:
a) హీరవిజయసూరి
b) ....

పార్శీమతము [జొరాష్ట్రియన్]:
దస్తూర్ మెహర్జీ రాణా

క్రైస్తవమతము:
a) ఆంటోనీ మాన్సిరేట్
b) రుడాల్ఫ్ అక్వావివా
} పోర్చుగీసు.

03/01/12

తౌహీద్ – ఎ – ఇలాహీ / దీన్ – ఇ – ఇలాహీ

→ అన్ని మతాల సారాంశంతో కూడినది. [ప్రధాన సూత్రం].

సిద్ధాంతాలు

: అగ్నిని, సూర్యుడిని పూజించాలి.

: ఆదివారాన్ని సెలవు దినంగా పరిగణించడం.

3. స్వయంభూ శివాలయం :—

: వరంగల్ కోటలో 1260లో గణపతిదేవుడు నిర్మించాడు.

: ఆలయం నాలుగు వైపులా 4 తోరణాలుంటాయి.

: ఆలయం కూలిపోయింది.

4. పద్మాక్షి ఆలయం :—

: హన్మకొండలో ప్రోల-II నిర్మించాడు.

: ఇంతకు ముందు ఇది ఒక జైనదేవాలయం.

5. పంచకూటాలయం :

: రామానుజపురం [వరంగల్ జిల్లా].

: 5 గర్భగుడులు

1. శివ
2. విష్ణు
3. ఆదిత్య
4. వినాయకుడు
5. దుర్గ.

6. కాళేశ్వర/ ముక్తేశ్వరాలయం :—

: కరీంనగర్ జిల్లా.

: ఒకే గుడిలో రెండు శివలింగాలను పూజించడం.

చిత్రలేఖనం :—

References :

1. క్రీడాభిరామం !

– మాచల్దేవి గొప్ప చిత్రకళను వర్ణన చేసింది.

– శివలీలలు

– రాధాకృష్ణ, గోపికల చిత్రాలు ఎదురుగా వున్నాయి.

8. ఏకాంభరనాథుడు – ప్రతాపరుద్రచరిత్ర :

– వరంగల్‌లో 1500 మంది గొప్ప చిత్రకారులు వున్నారు.

4. రెడ్డి నాయక యుగము

[1325 – 1475]

→ 1325 లో దక్షిణ భారతదేశం [ఆంధ్రలో] క్రింది రాజ్యాలు ఆవిర్భవించాయి.

1. ముసునూరి
2. పద్మ
3. రెడ్డి

→ 1334 లో మధురై

1. ముసునూరి నాయకరాజ్యం :-

: Krishna జిల్లా ముసునూరు స్వస్థలం.

: రాజధాని రేఖపల్లి [ఖమ్మం Dt. భద్రాచలం దగ్గర]

a. ప్రోలయనాయక :-

: 1325 – 33

: ఇతని విలాస తామ్రశాసనం ద్వారా ఇతని information
↓
[తూ.గో.జి]

: తన కాలంలో తుగ్లక్‌లు ధ్వంసం చేసిన దేవాలయాల పునరుద్ధరణ.

: తుగ్లక్‌లకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం

: ప్రతాపరుద్ర –II నర్మదానదిలో దూకి ఆత్మహత్య.

: తూర్పుగాంగులతో యుద్ధం చేస్తూ ఇతను చనిపోయాడు.

b. కాపయ :

: 1333 – 68.

: చివరివాడు. [రెండవవాడు].

: 1336 మాలిక్ మక్బుల్‌ను తరిమేసి వరంగల్‌ను ఆక్రమించుకున్నాడు.

బిరుదులు

1. ఆంధ్రదేశాధీశ్వర
2. ఆంధ్రసురత్రాణ

: కలువచేరు శాసనం ప్రకారం 75 మంది నాయకులు ఇతని క్రింద వున్నారు. వారిలో పద్మనాయకులు, రెడ్డి రాజులు కూడా వున్నారు.

: 5 సార్లు బహమనీలు ఇతని రాజ్యంపై దాడి

ఓరుగల్లు యువరాజు వినాయకదేవుడిని చంపి గోలకొండ ఆక్రమణ.

: దీని ద్వారా బలహీనపడింది రెడ్డిరాజులు, పద్మనాయకులు స్వతంత్రాన్ని ప్రకటించుకున్నారు.

: 1368 లో 'భీమవరం యుద్ధం' లో పద్మనాయక రాజు అనపోత బహమనీల మద్దతుతో అంతం చేశాడు.

: పద్మనాయకులు — తెలంగాణ
: రెడ్డిరాజులు — కోస్తాంధ్ర
: విజయనగరరాజులు — రాయలసీమ

పద్మనాయకులు :—

: రాచకొండ [Nalgonda Dt] రాజధాని
: వెలమ కులము.
: వైష్ణవమత ఆదరణ.
: "వెలుగోటి వారి వంశావళి" అనే గ్రంథం ద్వారా వీరి సమాచారం.
: 1325 — 1475.
: రెడ్డిరాజులతో నిరంతర యుద్ధాలు. [రాజకీయ, కుల, మత వైషమ్యాలు].
: బహమనీలతో స్నేహం. & విజయనగర రాజులతో యుద్ధాలు.

రాజకీయ చరిత్ర :

1. సింగమ నాయక – I :

: కాకతీయుల దగ్గర నాయకుడిగా.

: 1323 లో తుగ్లక్‌లు, కాకతీయ రాజ్యంపై దాడిలో తప్పించుకున్నాడు.

ఆ తర్వాత స్వతంత్ర రాజ్య స్థాపన.

: శాకల్యభట్టు

→ ఆస్థానకవి

1. నిరోష్ఠ్య రామాయణం
2. ఉదార రాఘవము.

→ చతుర్భాష కవితా పితామహుడు – బిరుదు.

2. అనపోత – I :

: 1361 – 84.

: భీమవరం యుద్ధంలో ముసునూరి రాజ్యం అంతం.

: రాచకొండ కోటను నిర్మించి రాజధానిని ఆమనగల్లు [NLG] నుండి రాచకొండకు [NLG] మార్చాడు.

3. సింగమ – II : [1384 – 99]

: విజయనగర బుక్కరాయలు – II ను ఓడించి పానగల్లు కోటను జయించాడు.

: ఆస్థాన కవి విశ్వేశ్వర.

→ చమత్కార చంద్రిక అనే గ్రంథం.

→ 'సాహిత్య-శిల్పనిధి' – బిరుదు.

4. అనపోత – II :

: 1399 – 1421.

: బహమనీలు విజయనగర రాజులతో స్నేహం. కారణం బహమనీలు రెడ్డి రాజులతో స్నేహం చేయడం.

5. మాదనాయక :

: 1421-30

: ఇతని భార్య నాగాంబిక వేసిన శాసనం "నాగసముద్ర - చెరువు శాసనం". ద్వారా.

: రాఘవీయము సంస్కృత కావ్యాన్ని రాసి రాముడికి అంకితం.

6. సింగమ - III :

: 1430-75

: సర్వజ్ఞ అనే బిరుదు.

: 3 సొంత సంస్కృత గ్రంథాలు రాశాడు.

1. రత్నపాంచాలిక
2. రసార్ణవసుధాకరం
3. సంగీత సుధాకరం

→ సారంగధరుడు రాసిన "సంగీతరత్నాకరం" పై వ్యాఖ్య.

↓

[యాదవుల కాలం]

NOTE

Acc. to B.S.L హనుమంతరావు సింగమ - II. [పై గ్రంథాలు రాసినవాడు]

: బమ్మెర పోతన ఇతని కాలంలోని వాడు.

: వరంగల్ జిల్లా బమ్మెర గ్రామం.

: పద్మనాయకుల కాలంలో ప్రసిద్ధ తెలుగు కవి.

: శైవ మతస్థుడు.

1. భోగిని దండకం
2. వీరభద్ర విజయం

} శైవ గ్రంథాలు.

3. భాగవతము.

: భాగవతంలోని ప్రధాన భాగాలు.

1. గజేంద్ర మోక్షము
2. రుక్మిణి కళ్యాణం
3. ప్రహ్లాద చరిత్ర.

→ శ్రీరాముడికి అంకితం.

: భోగిని దండకాన్ని సింగమ–II కి అంకితం.

: గజపతులతో యుద్ధంలో ఓటమి. తెలంగాణా ప్రాంతాన్ని బహమనీలు ఆక్రమించుకున్నారు.

రెడ్డిరాజులు :—

: 1325 – 1424

: కృష్ణా–గోదావరి ప్రాంతం

1. వెలనాడు [Guntur]
2. కమ్మనాడు [ఒంగోలు, అద్దంకి]
3. పాకనాడు [నెల్లూరు]
4. పలనాడు [గురజాల, మాచర్ల].

: పంట వంశ రెడ్లు అని పిలుస్తారు. వీరి స్వస్థలం పంటరాష్ట్రం
↓
[నెల్లూరులోని గూడూరు ప్రాంతం]

: ప్రారంభంలో వీరి రాజధాని అద్దంకి [ప్రకాశం].
↓
కొండవీడు [Guntur]

1. ప్రోలయ వేమారెడ్డి :—

: 1325 – 53

: పల్లవ త్రినేత్ర అనే బిరుదు

: బహమనీలు ముసునూరి వారి రాజ్యాన్ని ఛిన్నాభిన్నం చేయడంతో స్వతంత్రాన్ని ప్రకటించుకున్నాడు.

1. శ్రీశైలం
2. త్రిపురాంతకం
3. మోటుపల్లి
4. - - - - - - -

} ఆక్రమించుకున్నాడు.

: నిర్మించిన కోటలు :

1. కొండవీడు
2. తంగెడూరు
3. వినుకొండ
4. కొండపల్లి.

: నల్లమల్ల కొండల్లో శ్రీశైలం, అహోబిళం క్షేత్రాలకు మెట్లను నిర్మించాడు.

ఖర్చును "అవచితిప్పయ్యశెట్టి" భరించాడు.

: పాతాళగంగకు మెట్లను నిర్మించాడు.

(Imp) తెలుగు - సాహిత్యము :—

చదలవాడ ఎఱ్ఱాప్రగడ :—

: కవిత్రయంలో మూడవవాడు

: 14th c

: ప్రకాశం జిల్లా.

బిరుదులు:

1. శంభుదాస
2. ప్రబంధ పరమేశ్వర
3. . . . .

రచనలు:

: అరణ్యపర్వంలోని శేషభాగం.

: రాజరాజనరేంద్రుడికి అంకితం.

: నృసింహపురాణం

: ఉత్తర హరివంశము

: అహోబిల క్షేత్ర మహాత్మ్యము

: రామాయణము.

శ్రీగిరి:

: ప్రథమకవి — బిరుదు

: నవనాథ చరిత్ర

జక్కన:

: విక్రమార్క చరిత్ర

: [illegible]

లాల్ల మహాదేవుడు: మహాదేవుడు భరతుడు నాట్యశాస్త్రంపై వ్యాఖ్యానం.

2. అనవోతారెడ్డి : —

: 1353 — 64

: 1364లో రాజధాని అద్దంకి ⟶ కొండవీడు.

: ద్వీపజాలుడు — బిరుదు.

: మోటుపల్లి అభయశాసనం — సామన్యా.

3. అనవేమారెడ్డి :

: 1364 — 86

: వసంతోత్సవం అనే కొత్త పండుగ ప్రారంభం.

: కవులను, కళాకారులను గౌరవించడం, ఆదరించడం [ఉత్సవం రోజు]

: కర్పూర వసంతరాయలు — బిరుదు.

4. కుమారగిరిరెడ్డి : —

: 1386 — 1402.

: కర్పూర వసంతరాయలు — బిరుదు.

: వసంతోత్సవ ఖర్చు — అవచి తిరుమలశెట్టి భరించేవాడు.

: సి.నా.రె "ఇతనిపై" "కర్పూరవసంతరాయలు" అనే పుస్తకం రాశాడు.

: 'వసంతరాజీయం' అనే సంస్కృత గ్రంథాన్ని రాశాడు. [భరతనాట్యం

: ఆస్థాన నర్తకి 'లకుమాదేవి' గురించి వసంతరాజీయంలో చెప్పబడింది.

: 'క్రీడాభిరామం' రాసిన వినుకొండ వల్లభామాత్యుడు ఇతని కాలంవాడు.

: సేనాపతి 'కాటయవేమారెడ్డి' — 'కుమారగిరి రాజీయం' అనే సంస్కృత గ్రంథాన్ని రాశాడు. [కాళిదాసుని నాటకాలపై వ్యాఖ్యానం]

కాటయ వేమారెడ్డి విజయాలు :

1. ఊర్ధ్వ గాంగులను ఓడించి — కటకచూరకార బిరుదును తీసుకున్నాడు.

2. హరిహరరాయలు — II ఓడించి త్రిపురాంతకను జయించాడు, కుమార్తెను వివాహమాడాడు.

: రెడ్డిరాజ్యంలో 2 భాగాలు చేసి ఒక భాగాన్ని రాజమండ్రి రాజధానిగా కాటయ వేమారెడ్డికి ఇవ్వడం జరిగింది.

5. పెదకోమటి వేమారెడ్డి :

: 1402 — 1420

: కొండవీడు రాజ్యం

: కొండవీడు — రాజమండ్రి మధ్య నిరంతర ఘర్షణ.

↓ బహమని ↓ విజయనగరరాజు

Support

సాహిత్యం :

: సంస్కృతంలో గొప్ప కవి

1. సంగీత చింతామణి
2. సాహిత్య చింతామణి
3. శృంగార దీపిక

బిరుదులు :

1. సర్వజ్ఞ
2. కర్పూరవసంతరాయలు

ఆస్థానకవి — వామన భట్ట బాణుడు — సంస్కృత కవి.

నాటకాలు : పద్యకావ్యాలు :

1. నలాభ్యుదయము.
2. రఘునాథాభ్యుదయం
3. హంససందేశం

గద్యకావ్యాలు

1. సోమభూపాల చరిత
2. వీరనారాయణ చరిత

నాటకాలు:

1. కనకలేఖా కళ్యాణం
2. ఉషాపరిణయం
3. పార్వతీపరిణయం

నిఘంటువులు:

1. శబ్దరత్నాకరము
2. శబ్దచంద్రిక.

బిరుదులు:

1. సాహిత్యచూడామణి
2. సాహిత్యసామ్రాజ్య ధురంధర

శ్రీనాథుడు:

: విద్యాధికారి.

: విజయనగర సంస్కృత కవి డిండిముని ఓడించి, రెండవ దేవరాయలచే గండపెండేరాన్ని తొడిగించుకున్నాడు.

: కవిసార్వభౌమ — బిరుదు.

గ్రంథాలు:

1. హరవిలాసం — అవచి తిప్పయ్యశెట్టికి అంకితం.
2. శృంగార నైషధం — మామిడి సింగనకు
3. ఆరాధ్య చరిత — మామిడి ప్రగడకు
4. కాశీఖండం — వీరభద్రారెడ్డికి
5. భీమఖండం — అన్నయ్య మంత్రి.
6. పలనాటి వీరచరితం —
7. శివరాత్రి మహాత్మ్యం

6. రాచవేమారెడ్డి :

: 1420 – 24

: చివరివాడు.

: రకరకాల పన్నులు వేసి పీడించాడు. ఇతడు ఎల్లయ్య చేతిలో హత్య.

: దేవరాయలు –II స్వాధీనం.

1448లో గజపతులు రాజమండ్రి రాజ్యాన్ని జయించారు.

విన్నకోట పెద్దన్న :

: రాజమండ్రి రాజ్యం ఆస్థాన కవి.

: శివలీలావిలాసం

: కావ్యాలంకార చూడామణి

ఉదయగిరి రాజ్యం :—

: సామంతులు. [గజపతులు, విజయనగర రాజులకు].

బసవభూపాలుడు :

: ఆస్థానంలో 2 తెలుగు కవులు.

1. దూబగుంట నారాయణకవి :

→ తెలుగులో పంచతంత్రం.

2. దగ్గుపల్లి దుగ్గన్న :

→ 'నాచికేతోపాఖ్యానం'

5. విజయనగర సామ్రాజ్యము

[1336 — 1680]

: విజయనగరం రాజధాని. [present కర్ణాటకలోని హంపి–తుంగభద్ర నది]

: 4 వంశాలు పాలించాయి.

1. సంగమ [1336–1485]
2. సాళువ వంశం [1485–1505].
3. తుళువ వంశం [1505–1570]
   – కర్ణాటకలోని 'తుళు' ప్రాంతం వారు.
4. అరవీటి వంశం [1570–1680].

సామ్రాజ్య స్థాపన :—

: 1336 లో హరిహరరాయలు, బుక్కరాయలు స్థాపించారు. తండ్రి సంగమ.
So సంగమ వంశం.

: కాకతీయ ప్రతాపరుద్రుడి–II దగ్గర వారు కోశాధికారులుగా.

: 1323 లో తుగ్లక్‌ల నుంచి తప్పించుకొని, ఆనెగొంది [కర్ణాటక]కి చేరుకున్నారు. ఆనెగొందిని కంపిలరాయ పాలిస్తుండగా, వారి ఆస్థానంలో చేరారు.

: 1327 లో తుగ్లక్ లు 'ఆనెగొంది'ని ఆక్రమించుకున్నారు. సోదరులు బందీలుగా దొరికారు. Governor 'మాలిక్‌నబి' నియామకం.

: Delhi లో వారిని ఇస్లాంలోకి Convert. 10 yrs విధేయులుగా వుండి.

: తర్వాత దాన్ని పాలిస్తున్న సామంతరాజు 'మాలిక్‌నబి'ని తరిమేసి 'ఆనెగొంది' ఆక్రమణ.

: 1336లో తుగ్లక్‌లకు వ్యతిరేకంగా ఆనెగొందిలో రాజ్యస్థాపన.

: విద్యారణ్యస్వామి ఆశీస్సులతో 'విజయనగరరాజ్య స్థాపన', ఆనెగొంది రాజధానిగా

[విజయనగరం అనేది రామాయణంలోని 'కిష్కింధనగరం' అనేది బలమైన నమ్మకం. So నాణెలపై హనుమాన్ బొమ్మలు వేశారు].

విదేశీ యాత్రికులు:

సం॥	విదేశీయుడి పేరు	దేశం	రాజు	సమాచారం
1.	ఇబన్ బతూత	మొరాకో	మహమ్మద్ బిన్ తుగ్లక్ హరిహర – I కాలంలో	విజయనగరాన్ని సందర్శించిన తొలి విదేశీయుడు.
2.	అబ్దుల్ రజాక్ నికోలో డి కాంటి	ఇటలీ	దేవరాయ – I	1. విజయనగరం 90 కి.మీ. చుట్టుకొలత, 90 వేల సైనికుల రక్షణ. 2. రాజుగారికి 12000 మంది భార్యలు 2-3 వేలు సతిని ఆచరిస్తారు.
3.	అబ్దుల్ రజాక్	హీరట్ [పర్షియన్ రాయబారి]	దేవరాయ – II	1. విజయం తనివిని ఎరుగని గొప్పనగరం. 2. వజ్రాలు, వైడూర్యాలు కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. 3. వేశ్యలు చెల్లించిన పన్నుతో మొత్తం సైనిక వ్యవస్థ నడపబడుతుంది. 4. ఈ నగరంలో 7 కోటలున్నాయి.
4.	నికిటన్ [గుర్రాల వ్యాపారి]	రష్యా	విరూపాక్ష – II	1. ఆస్తి, సమానతలను గురించి. [ధనవంతులు, పేదల మధ్య అంతరం లేదు].
5.	బార్బోస	పోర్చుగల్	శ్రీకృష్ణదేవరాయలు	1. బహుభార్యత్వం, సతి, దేవదాసి, వితంతువుల జీవిత
6.	డొమింగో పేస్	పోర్చుగల్	శ్రీకృష్ణదేవరాయలు	1. శ్రీకృష్ణదేవరాయల Personality ని గురించి.
7.	వార్థెమ	ఇటలీ	" "	—
8.	ఫెర్నావ్ న్యూనిజ్	పోర్చుగల్	అచ్యుతరాయలు	→ సామాజిక దురాచారాలు, ఆహారపు అలవాట్లు,

→ డొమింగో పేస్, ఫెర్నావ్ నూనిజ్ రాసుకున్న dairy లను english లోకి అనువాదం చేసినవాడు – రాబర్ట్ సివెల్

– "The Forgotten Empire".

రాజకీయ చరిత్ర :

1. సంగమ వంశం :

హరిహర – I :

: 1336 – 56


: 1343 లో రాజధాని ఆనెగొంది → విజయనగరానికి మార్పు.

: 1346 లో హోయసాల రాజ్యాన్ని జయించాడు.

: 1356 లో హసన్ బహమన్ షా చేతిలో ఓడిపోయాడు.
[బహమని రాజ్య స్థాపకుడు]

: Krishna, తుంగభద్ర ప్రాంతం కోసం సంఘర్షణ [బహమనీలతో].
[రాయచూర్ అంతర్వేది]

: krishna - Godavari → గజపతులతో పోరాటం.



: దక్షిణాదిలో విజయనగరాజులు మధురై సుల్తానులతో పోరాడారు.
[కొంతకాలం].

బుక్కరాయలు – I :

: 1356 – 77.

: మహ్మద్ షా [బహమని] తో ముద్గల్ యుద్ధం. మొదటిసారిగా ఫిరంగులు, మందుగుండు సామాగ్రి ఉపయోగించబడ్డాయి.

: సాయన [విద్యారణ్య సోదరుడు] – 'వేదార్థ ప్రకాశిక' అనే సంస్కృత గ్రంథం. [వేదాలపై భాష్యం].

: 1377లో యువరాజు కంపన మధురై రాజ్యాన్ని జయించాడు. కంపన భార్య గంగాదేవి "మధురా విజయం" అనే సంస్కృత గ్రంథాన్ని రాసింది. [కంపరాజ విజయము].

: గంగాదేవి గోస్వామి శిష్యురాలని చెప్తుంది.

దేవరాయ – I :

: 1406 – 22

: ఫిరోజ్ షా బహమనితో రెండు యుద్ధాలు.

: మొదటి యుద్ధంలో ఓడిపోయి ఫిరోజ్ షా బహమనికి తన కూతుర్నిచ్చి వివాహం. బంకపూర్ కట్నంగా ఇచ్చాడు.

: రెండవ యుద్ధంలో బంకపూర్ తిరిగి స్వాధీనం.

: తుంగభద్ర నదిపై ఆనకట్టను నిర్మించాడు.

దేవరాయ – II :


: అహ్మద్ షాతో యుద్ధం చేశాడు.

: 'గజవేటకార' అనే బిరుదు.

: సంస్కృత గ్రంథాలు రాశాడు.

1. మహానాటక సుధానిధి
2. రత్నదీపిక.

: 1423 – 46.



విరూపరాయ :

: చివరివాడు.

: సాళువ నరసింహ అనే Governor [చంద్రగిరి → చిత్తూరు] ఇతనిని చంపి రాజ్యమును హస్తగతం చేసుకున్నాడు.

(17/1/13) 2. సాళువ వంశం :

: 1485 – 1505.

సాళువ నరసింహ :

: 1485–91

: పురుషోత్తమ గజపతి ఇతనిని ఓడించి బంధీగా పట్టుకున్నాడు.

ప్రధాని నరసనాయక ఉదయగిరి కోటను గజపతులకిచ్చి, నరసింహను విడిపించాడు.

ఇమ్మడి నరసింహ :

: 1491–1505.

: నరసనాయక కుమారుడు వీరనరసింహ (P.M) ఇమ్మడి నరసింహను చంపి తుళువ వంశ స్థాపన.

3. తుళువ వంశం :

వీరనరసింహ :

. 1505–09.

శ్రీకృష్ణదేవరాయలు :

: 1509–29.

: విజయనగర రాజులలో గొప్పవాడు.

: బహమని సామ్రాజ్యం అంతమయి 5 రాజ్యాలు ఏర్పడ్డాయి.

1. అహ్మద్‌నగర్ (మహారాష్ట్రం)
2. బీరార్ (మహారాష్ట్ర)
3. బీదర్ } కర్ణాటక.
4. బీజాపూర్ } కర్ణాటక.
5. గోల్కొండ

విజయాలు :–

: బీజాపూర్‌తో 2 యుద్ధాలు :

1510 – కోవిల్‌కొండ యుద్ధం.

బీజాపూర్ సుల్తాన్ యూసుఫ్ ఆదిల్‌షా ను చంపాడు.

: రాయచూర్ అంతర్వేది [కృష్ణా-తుంగభద్ర] స్వాధీనం.

1520 – రాయచూర్ యుద్ధం.

– ఇస్మాయిల్ ఆదిల్‌షాను ఓడించాడు.

– రాయచూర్ ఆక్రమణ.

: ప్రతాపరుద్ర గజపతిని ఓడించి - గజపతి సప్తాంగ హరణ' అనే బిరుదు.

: కృష్ణా-గోదావరి ప్రాంత స్వాధీనం.

: పొట్నూరి సింహాద్రి [సింహాచలం] లో విజయస్తంభాన్ని నాటాడు.

: ప్రతాపరుద్ర గజపతి రాజపుత్రి 'తుకాదేవి'ని వివాహం.

↓ 'తుకాపంచకం' అనే సంస్కృత గ్రంథాన్ని రాసింది.

: ఉమ్మత్తూర్ [mysore] రాజు గంగరాయలును జయించి, శ్రీరంగపట్నం రాజధానిగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశాడు. [mysore రాష్ట్రం].

అచ్యుతరాయలు:

: SKDR సోదరుడు.

: 1529 – 43

: ఇస్మాయిల్ ఆదిల్‌షా ఇతనిపై దండెత్తి, ఓడించి రాయచూర్‌ను ఆక్రమించుకుని, 'నాగలాపురం'ను ధ్వంసం చేశాడు.

↳ SKDR నిర్మించాడు.

: భార్య తిరుమలాంబ సంస్కృతంలో 'వరదాంబికా పరిణయం' అనే గ్రంథాన్ని రాసింది.

సదాశివరాయలు:

: 1543 – 70.

: అళియ రామరాయలు [defacto].

↳ కర్నూలుకు చెందిన 'అరవీటి' వంశస్థుడు. కొంతకాలం

గోల్కొండలో పనిచేసి SKDR లో చేరాడు. SKDR కుమార్తెను

వివాహం చేసుకున్నాడు.

తళ్ళికోట యుద్ధం :

: 1565

: రాక్షసి తంగడి }
: బన్నిహట్టి } ఇతర పేర్లు.

అళియ రామరాయలు vs ముస్లిం రాజ్యాల కూటమి.

1. అలీ ఆదిల్‌షా [బీజాపూర్]
2. ఇబ్రహీం కుతుబ్‌షా [గోల్కొండ]
3. అలీ బరీద్‌షా [బీదర్]
4. హుస్సేన్ నిజాంషా [అహ్మద్‌నగర్]

→ పాల్గొనని వాడు – బుర్హాన్ ఇమాద్‌షా [బీరార్].

→ యుద్ధంలో అళియ రామరాయలు మరణం. సదాశివరాయలు పెనుకొండకు పారిపోయాడు.

పెనుకొండ ↓ [అనంతపూర్ Dt] ↓ విజయనగర చక్రవర్తులకు 2వ రాజధాని.

→ సదాశివరాయలు అంతమయిన తరువాత తిరుమల రాయలు అరవీటి వంశ స్థాపన.

4. అరవీటి వంశం :

: 1570 – 1680

: తరచు రాజధాని మార్పు → పెనుకొండ → చంద్రగిరి ↓ వెల్లూరు.

శ్రీరంగరాయలు – III :

: చివరివాడు .

: 1680లో బీజాపూర్, గోల్కొండ రాజులు ఇతని రాజ్యాన్ని స్వాధీనం .

విజయనగర రాజుల – పరిపాలన :

: Fudal పాలన తలపిస్తుంది .

చక్రవర్తి – బలహీన అధికారి .

: పరిపాలనలో ప్రధాని, పురోహితుడి పాత్ర ఎక్కువ .

: SKDR కాలంలో తిమ్మరుసు ప్రధానిగా, రంగనాథ దీక్షితులు పురోహితుడిగా .

: వైభవోపేతమయిన రాజదర్బారు నిర్మాణం .

a. భువనవిజయం
b. వెంకటవిలాసమండపం
} రాజదర్బారు పేర్లు .

శాఖలు :–

అట్టవణ – Revenue శాఖ .
కందచార – సైనిక
భాండార – Treasury
ధర్మాసన – Judicial
} కేంద్ర పాలన .

→ ప్రతి department లో సంప్రతి – కరణం అనే ఉద్యోగులు వుంటారు .

రాష్ట్ర – స్థానిక పాలన :

: రాష్ట్రాలను రాజ్యం / మండలము

: చంద్రగిరి   శ్రీరంగపట్నం   తొండమండలం [T.N]

: ఉదయగిరి   తుళు

: పెనుకొండ   కందనవోలు [కర్నూలు]

: నాయంకర వ్యవస్థ లేదు.

: రాష్ట్రాలను 'సీమ'లుగా విభజన. సీమల అధిపతిని హవల్దార్.

: సీమ 'స్థలము'గా విభజన

: స్థల గౌఢిత, తరణం అనే అధికారులుంటారు.

: చివరిస్థాయి గ్రామము. ఆయగార్ వ్యవస్థ వుంటుంది.

గ్రామాలు – రకాలు :

1. అగ్రహార
   బ్రహ్మదేయ
   చతుర్వేదిమంగళ గ్రామాలు } = ఇనాం / సయూర్గల్

2. దేవదేయ గ్రామాలు = వక్ఫ్ భూములు
   → దేవాలయాలకు, మఠాలకు ఇవ్వబడినవి.

3. అమర గ్రామాలు = ఇక్తా / జాగీర్
   → ఉద్యోగుల జీతభత్యాల కొరకు.

4. ఉంబళి గ్రామాలు
   → కవులకు, కళాకారులకు

5. ఖండవాడ గ్రామాలు = ఖాలిసా
   → ప్రత్యక్ష ఆధీనంలో వుంటాయి.

కేంద్రం
↓
రాష్ట్రం
↓
సీమ
↓
గ్రామం.

రెవెన్యూ పాలన :

: భూమి శిస్తు ప్రధాన ఆదాయం.

: పన్నుల వసూలుకు భూమిని 2 రకాలుగా.

1. సర్కారంబర
   → పన్నులు ప్రభుత్వానికి చెల్లింపు.

2. కౌలాంబర
   → ప్రైవేటువారికి

: SKOR విధానం పన్నులను [తఖ్వాణా కన్సైట్] రద్దు చేశాడు.

: సదాశివరాయలు మంగలి పన్ను రద్దు చేశాడు.

: వేశ్యావృత్తిపై పన్ను విధించారు.

: పెంజ సిద్దాయము — Tax on textiles.

: సమయ సుంకము — కుల సంఘాలపై వేసే పన్ను.

: SKDR కొండవీడు శాసనం 59 రకాల పన్నులను తెలియజేస్తుంది.

: న్యూనిజ్ ప్రకారం 42,000 'పార్డోలు' ఆదాయం 'నాగలపురం' నుంచి వస్తుంది.

న్యాయ వ్యవస్థ:

: పరాశర స్మృతి ఆధారంగా నడుపబడింది.

: విద్యారణ్య స్వామి 'పరాశర మాధవీయం' [న్యాయ వ్యవస్థపై] గ్రంథం రాయబడింది.

న్యాయస్థానాలు 2 రకాలు

- శాస్త్రీయ
  - → చక్రవర్తి న్యాయనిర్ణేత
- మతల
  - → ఇతరులు న్యాయనిర్ణేతలు.

: Acc to అబ్దుల్ రజాక్ ప్రధానమంత్రి ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించాడు.

: అయ్యరసు "ధర్మ ప్రతిపాలక" అనే బిరుదు పై ఉపయోగాన్ని సమర్థిస్తుంది.

: నికోలో డి కొంటి అప్పు వసూళ్ల గురించి చెబుతున్నాడు.

సైనిక పాలన :

: 2 రకాల దళాలు

- సిద్ధ సైన్యం
  - → చక్రవర్తి ఆధీనంలో
- అమర/నాయంకార సైన్యం.
  - → నాయంకారల ఆధీనంలో

→ Acc. to అబ్దుల్ రజాక్ 11 లక్షల సైన్యం కలదు.

→ 'కృష్ణరాయ విజయం' అనే గ్రంథం కుమార ధూర్జటి – తుపాకులు, ఫిరంగుల ప్రస్తావన.

→ SKDR 13,000 గుర్రాలను సం॥కి పోర్చుగీసు వారి నుండి కొనుగోలు.

సామాజిక పరిస్థితులు :—

: బలమైన కులవ్యవస్థ.

: అల్లసాని పెద్దన 'మనుచరిత్ర'లో 4 కులాల ప్రస్తావన.

1. విప్రులు → వైదిక, నియోగి
2. రాచవారు [క్షత్రియులు]
3. మతికర్తలు [వైశ్యులు]
4. నలవజాతివారు [శూద్రులు].

: 'వీరపాంచాల' అనే కులం వారు బలంగా కనిపిస్తారు.

కమ్మరి
కంసాలి
కంచరి
వడ్రంగి
శిల్పి
} 'వీరపాంచాల'

: కైకోలు [weavers] కూడా బలంగా కనిపిస్తారు.

: కంబలత్తర [యాదవులు] ఎక్కువ బలంగా కనిపిస్తారు.

: మహిళల పరిస్థితి దిగజారిపోయి ఉన్నారు.

: సతీ రకాల దురాచారాలు కనిపిస్తాయి.

: Acc to పేస్ SKDR లు కూడా నరబలులను ఇచ్చినట్లు చెబుతున్నారు.

మత పరిస్థితులు :—

: మత సామరస్యానికి ప్రాధాన్యతనిచ్చారు.

1. శైవం
   - a. పాశుపత శైవం
   - b.
   - c. వీరశైవం

→ సంగమ వంశస్థులు శైవ మతస్థులు.

→ విరూపాక్షుడు కులదైవము.

2. వైష్ణవం :

: సాళువ, తుళువ, అరవీటి వంశస్థులు ఆదరించారు.

: విష్ణువు యొక్క 3 రూపాలను పూజించారు.

1. వెంకటేశ్వర [తిరుపతి]
2. రంగనాథుడు [శ్రీరంగపట్నం]
3. విఠల/పాండురంగ స్వామి [పండరీపురం].

3. శ్రీవైష్ణవం :

వడగలై [ఆంధ్ర, కర్ణాటక]

తెంగలై [Tamilnadu]

4. జైనమతము :

: శైవుల దాడి ఇంకా జరుగుతూనే వుంది.

: 'శాంతలింగప్ప' అనే వీరశైవుడు. జైనులను శ్రీశైలంలో హింసిస్తుంటే, అతన్ని దండించి

[illegible] జరిగిందని "ఆముక్త మాల్యద"లో ప్రస్తావన.

→ దేవరాయలు-II పార్శ్వనాథ ఆలయం నిర్మించాడు. [హంపి].

→ పెనుకొండలో జైన ఆలయాల నిర్మాణం

ఇస్లాం:

: దేవరాయలు-I 10,000 మంది ముస్లింలను సైన్యంలో చేర్చుకున్నాడు.

: దేవరాయలు-II 2,000 మంది ముస్లిం archers ను చేర్చుకున్నాడు.

: అళియరామరాయలు విజయనగరంలో మసీదును నిర్మించాడు. గోవధకు అనుమతినిచ్చాడు.

క్రైస్తవము:

: ముఖ్యంగా అరవీటి వంశ కాలంలో వేలూరు, చంద్రగిరిలో చర్చిల నిర్మాణం కోసం పోర్చుగీసు వారికి అనుమతి.

: వెంకటపతిరాయలు-II కాలంలో వీటి నిర్మాణం జరిగింది

: St. Francis Xavier [16th c] గోవా, నాగపట్నంలోని 7 లక్షల మత్స్యకారులను క్రైస్తవమతంలోకి మార్చాడు.

: Goa లోని BOM JESUS BASSILICA చర్చిలో ఇప్పటికి ఆయన mummy [dead body] వుంది. [UNESCO చే గుర్తింపు].

↳ World heritage centre.

వాస్తు శిల్పకళలు :—

a) మతపర కట్టడాలు — ద్రావిడ శైలి

b) లౌకిక కట్టడాలు — ఇండో పర్షియన్ శైలి.

హంపీలోని ఆలయాలు :

1. విరూపాక్ష ఆలయం / పంపావతి ఆలయం
   — హంపీలోని దేవాలయాల్లో పెద్దది.

2. విఠలస్వామి ఆలయం
   a. మూడు గోపురాలుంటాయి.
   b. సంగీత స్వరాలు పలికే స్తంభాలు
   c. చిత్రశిలా రథము.

3. హజరరామాలయము

4. కోదండరామాలయము.

5. లక్ష్మీనరసింహ విగ్రహము
   → శిల్పం 20 అడుగుల ఎత్తు..
   → SKDR కాలంలో.

→ **వీరభద్ర స్వామి** : లేపాక్షి [అనంతపూర్ Dt].

: పెనుకొండ విరూపన్న ఈ ఆలయాన్ని నిర్మించారు.

: అద్భుత కుడ్యచిత్రాలు.

: ఆలయం బయట భారీ నంది [A.P లోనే పెద్దది].

చింతల వెంకటరమణ ఆలయం :

: తాడిపత్రి

: అద్భుతమైన శిల్పసంపద

చెన్నకేశవాలయం — పుష్పగిరి [కడప DT]

వరదరాజుల స్వామి ఆలయం — కంచి [T.N].

• రంగనాథస్వామి ఆలయం — శ్రీరంగం [T.N]

— వెయ్యిస్తంభాల మండపం

లౌకిక కట్టడాలు:

హంపి:

1. లోటస్ [పద్మ] మహల్ / చిత్రాంగిని మహల్
2. గజశాల
3. రాణిగారి స్నానవాటిక

గగన్ మహల్ — పెనుకొండ.

సంగీతం – నృత్యాలు:

: ప్రధానంగా కర్ణాటక సంగీతం.

: నృత్యం – యక్షగాన ను ఆదరించారు.

: వీరి కాలంలో ప్రముఖ సంగీత విద్వాంసుడు లక్ష్మీనారాయణ [SKDR] ఆస్థానం

↓

'సంగీత సూర్యోదయం' అనే గ్రంథం [సంస్కృతం].

: రామయ్య మంత్రి అళియరామరాయల ఆస్థానంలో వున్నారు.

↓

'స్వరమేళకళానిధి' అనే సంస్కృత గ్రంథాన్ని రాశాడు.

↓

కర్ణాటక సంగీతానికి మూలం లాంటిది.

: విద్యారణ్య స్వామి : 'సంగీతసారము' అనే గ్రంథాన్ని రాశాడు.

Q: ఈ క్రింది వారిలో వీణ లో ప్రావీణ్యత గలవారు

(a) అక్బర్ b. ఔరంగజేబు c. శ్రీకృష్ణ దేవరాయలు

d. సముద్రగుప్తుడు.

NOTE : అక్బర్ కు నగర/నఖర లో ప్రావీణ్యం వుంది.

18/1/13

సాహిత్యం :-

సంస్కృతసాహిత్యం :-

విద్యారణ్య స్వామి :

1. అనుభూతి ప్రకాశిక
2. అపరోక్షభూతి దీపిక.

SKDR :

1. జాంబవతి పరిణయం

గంగాధరుడు :

1. గంగాధర ప్రతాప విలాసం.

డిండిమ కవులు :

a. అరుణగిరినాథ డిండిమ :

: దేవరాయలు – II కాలం

: సాళువమల్ల యోగానంద ప్రహసనం – గ్రంథం.

: శ్రీనాథుని చేతిలో ఓడిపోయాడు.

b. రాజనాథ డిండిమ :

: సాళువ నరసింహ ఆస్థానంలో

: సాళువ అభ్యుదయం గ్రంథం.

c. రాజనాథ - III డిండిమ :

: అచ్యుతరాయల కాలం

: అచ్యుతరాయ అభ్యుదయం

తెలుగు - సాహిత్యం:

SKDR :

: దేశ భాషలందు తెలుగు లెస్స అని పలికాడు.

: 'ఆముక్తమాల్యద' / 'విష్ణుచిత్తీయము'.

: అష్టదిగ్గజ కవులు వున్నారని ఒక కథనం.

అష్టదిగ్గజాలు :

1. అల్లసాని పెద్దన :

: ఆంధ్రకవితాపితామహుడు అని పేరు.

1. మనుచరిత్ర [తొలి ప్రబంధం - తెలుగులో]
2. హరికథా సారాంశం → SKDR కు అంకితం ఇచ్చాడు.

2. నంది తిమ్మన :

1. పారిజాతాపహరణము.
→ SKDR కు అంకితం ఇవ్వబడింది.

3. తెనాలి రామలింగడు :

: వికటకవి అని పేరు.

: పాండురంగ మహాత్మ్యం.
→ అరవీటి రాజు వెంకటపతిరాయలు - II కి అంకితం.

4. రామరాజ భూషణ :

: అసలు పేరు భట్టుమూర్తి.

1. వసుచరిత్ర
→ తిరుమలరాయ - I కి అంకితం.

5. పింగళి సూరన :

1. రాఘవ పాండవీయం
2. ప్రభావతి ప్రద్యుమ్న
3. కళాపూర్ణోదయం
   ↳ నంద్యాల రాజు కృష్ణమరాజుకు అంకితం
   ↓
   [సామంతుడు]

6. ధూర్జటి :

1. కాళహస్తి మహాత్మ్యం

7. మాదయ్యగారి మల్లన :

1. రాజశేఖర చరిత

8. అయ్యలరాజు రామభద్రుడు :

1. సకలనీతిసార సంగ్రహం
2. రామాభ్యుదయం

సాళువ నరసింహ :

1. పిల్లలమర్రి పినవీరభద్రుడు :

1. జైమిని భారతం
2. శృంగార శాకుంతలము.

: వాణి – నా రాణి అని ప్రకటించుకున్నాడు.

2. ప్రోలుగంటి చెన్నమంత్రి :

1. నరసింహ పురాణం
2. బాలభారతం
3. సౌభరి చరిత్ర.

3. తాళ్లపాక అన్నమాచార్యులు :—

: 1408 – 1503

: కడప జిల్లా తాళ్లపాక గ్రామం.

పదకవితా పితామహుడు
సంకీర్తనాచార్యులు
పంచమాగమ సార్వభౌమ
ద్రవిడ ఆగమ సార్వభౌమ
} బిరుదులు.

: 32,000 కీర్తనలు రాశాడు. [సంస్కృతం, తెలుగు]

Present 8,000 కీర్తనలు లభ్యం.

: కీర్తనలను "ఆంధ్ర వేదము" అని పిలుస్తారు.

: ప్రముఖ వాగ్గేయకారుడు.

: 'శృంగార మంజరి' – గ్రంథం రాశాడు. ఇది భట్టుమూర్తి రాసిన వసుచరిత్ర కు మూలం.

: సాళువ నరసింహ ఇతనిని చెరసాలలో పెట్టాడు.

4. తాళ్లపాక తిమ్మక్క :

: అన్నమాచార్యుల భార్య

: తెలుగులో తొలి కవయిత్రి.

: సుభద్రా కళ్యాణం

5. మొల్ల :

: మొల్ల రామాయణం – తెలుగు రామాయణాల్లో గొప్పది.

: గోపవరం [కడప జిల్లా] స్వస్థలం.

: కుమ్మరి కులానికి చెందినది.

: పితాంబరనాథుడి 'ప్రతాపరుద్రీయం' లో మొల్ల ప్రతాపరుద్రు-
ని సమకాలికురాలు అని ప్రస్తావించబడింది.

: కందుకూరి వీరేశలింగం "ఆంధ్రకవుల చరిత్ర" 6వ గ్రంథంలో

మొల్ల 16th c కు చెందినదిగా ప్రస్తావన. [విజయనగర కాలం].

: మొల్ల రామాయణం – శ్రీరాముడికి అంకితం.

6. నాచన సోముడు :

: బుక్కరాయల కాలం

: విజయనగరకాలంలో తొలి తెలుగు కవి.

1. ఉత్తర హరివంశం

: పెంచుకలదిన్నె' అనే గ్రామాన్ని ఇనాంగా.

నాయకరాజులు :

A. తంజావూరు :

1. రఘునాథ నాయకుడు :

: తంజావూరు SKDR గా పిలుస్తారు

: తెలుగులో అనేక గ్రంథాలు రాశాడు

1. పారిజాతాపహరణం
2. శృంగార సావిత్రి
3. గజేంద్ర మోక్షము
4. జానకీ పరిణయం
5. రుక్మిణీ – కృష్ణ వివాహం.

చేమకూర వేంకటకవి :

→ రఘునాథ ఆస్థానంలో

1. సారంగధర చరిత్ర
2. విజయవిలాసం

2. విజయ రాఘవ నాయకుడు:

: సాహితీ భోజ — బిరుదు

: తెలుగులో రఘునాథ అభ్యుదయం — గ్రంథం

: ఆస్థానంలో కవయిత్రులు

కృష్ణాజమ్మ:

1. ఉషా పరిణయం

రంగాజమ్మ:

1. మన్నారుదాస విలాసం.

క్షేత్రయ్య:

: ఉండి, కాయము ఆస్థానంలో [విజయ రాఘవ, రఘునాథ].

: అసలు పేరు వరదయ్య.

: మొవ్వ [krishna Dt] స్వస్థలం.

: 4,000 పదములను రచించాడు. [మితిమీరిన శృంగారం].

B. మరాఠాలు:

శరభోజి – II:

: 18th C

: ఇతని కాలంలో కాకర్ల త్యాగరాజు [త్యాగయ్య].

త్యాగయ్య:

: ప్రకాశం జిల్లా, కాకర్ల స్వస్థలం.

: కర్ణాటక సంగీతానికి త్రిమూర్తులలో ఒకడు

1. త్యాగయ్య
2. శ్యామశాస్త్రి
3. ముత్తుస్వామి దీక్షిత

} ముగ్గురు కూడా ఆంధ్రులే.

: 1000 కృతులు రాశాడు. [700 లభ్యం] – శ్రీరామ భక్తిపై.

C. మధురై నాయకులు :

విజయరంగ చొక్కనాథుడు :

: తెలుగులో స్వయంగా తెచి

1. శ్రీరంగ మహాత్మ్యము

2. మాఘమహాత్మ్యము

: ఆస్థానంలో

సముఖపాటి వెంకన్న :

1. మల్ల పురాణం
2. రఘునాథీయం
3. ఆంధ్ర భాషార్ణవం – [Dictionery]

విజయరంగనాథుడు :

: ప్రభావతుల చరిత్ర ను సిద్ధేశ్వరచరిత్ర ఆధారంగా రాశాడు.

బహమని సామ్రాజ్యం

: 1347 లో హసన్ గంగు అనే అధికారి [మహ్మద్ బిన్ తుగ్లక్ వద్ద] గుల్బర్గ రాజధానిగా

: బహమన్ షా అనే బిరుదును తీసుకోవడం వలన, బహమని రాజ్యం అనే పేరు.

: 150 సం||లు Deccan ను ఏకఛత్రాధిపత్యంగా పాలించారు.

1. ఫిరోజ్ షా బహమని :

: షరియత్ - ఖురాన్‌లపై వ్యాఖ్యానాలు రాశాడు.

: దౌలతాబాద్‌లో ఖగోళ పరిశోధనశాలను స్థాపించాడు.

: భారీ సంఖ్యలో హిందువులకు ఉద్యోగాలు ఇచ్చాడు.

2. అహ్మద్ షా – I :

: గేసు దరాజ్ కు సమకాలికుడు.
↳ సూఫీ సన్యాసి.

: బిరుదు – వలి [ఆధ్యాత్మికత కలిగిన].

: 1424 లో రాజధానిని గుల్బర్గా ⟶ బీదర్ కు మార్చాడు.

మహ్మద్ గవాన్ :

: 1463 – 81 – ప్రధాన మంత్రిగా

: బీదర్ నందు – మహ్మద్ షా-III కి ప్రధాని.

: రాయచూర్, గోవాలను జయించాడు.

: ఒరిస్సాలను గజపతులను ఓడించి కృష్ణా-గోదావరి ప్రాంతాన్ని జయించాడు.

: బీదర్ పర్షియా భాగా అభివృద్ధి చెందింది.

: బహమని సామ్రాజ్యం ఇతని కాలంలో ఉన్నత-శిఖరాలకు చేరింది.

: మంగళూరు తీరం నుండి విదేశాలతో వ్యాపారాన్ని ప్రోత్సహించాడు.

: బీదర్‌లో 'గవాన్ - మదర్సా' ను నిర్మించాడు.

: 1481లో గవాన్‌ను మహ్మద్ షా-III ఉరితీశాడు. దీంతో బహమనీ సామ్రాజ్య పతనం ఆరంభం.

: రెండు వర్గాలు [ప్రభువులలో]

1. అఫాఖీ [ఇరాన్ నుండి వచ్చినవారు]
2. దక్కనీ [Locals]

: ప్రాంతీయ విద్వేషాలు, మత విద్వేషాలు రెండూ వున్నాయి.

: గవాన్ 'అఫాఖీ' వర్గానికి చెందినవాడు.

: 'కులీ' [అఫాఖీ] ఇరాన్ నుంచి వచ్చిన ఇతనిని 'తెలంగ' రాష్ట్రానికి Governor గా నియమించి, 'కుతుబ్-ఉల్-ముల్క్' బిరుదునిచ్చారు. [కుతుబ్‌షాహి వంశ స్థాపకుడు]

: 1490 – 92 కాలంలో 5 స్వతంత్ర రాజ్యాలుగా బహమనీ రాజ్యం విడిపోయింది.

1. బీరార్ రాజ్యం:

: మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతం

: మొదట స్వతంత్రాన్ని ప్రకటించుకున్న రాజ్యం.

: రాజధాని గావిల్‌ఘర్

: ఫతుల్లా ఇమాద్-ఉల్-ముల్క్ దీన్ని స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు.

: ఈ వంశానికి 'ఇమాదీ షాహి' వంశం అని పేరు.

: 1490 – 1574 లో
↳ అహ్మద్‌నగర్ సామ్రాజ్యము దీన్ని ఆక్రమణ.

2. బీదర్ :

: ఖాసిం బరీద్ (P.M) 1492 లో స్థాపన

: బరీద్ షాహీ వంశం

: బహమని సుల్తానులను జైల్లో ఉంచడం, స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నా(రు)

: SKDR బిరుదు - యవన రాజ్య స్థాపనాచార్య ఇవ్వడం జరిగింది.

కారణం ఖాసిం బరీద్‌ను ఆదేశించి, బహమని రాజ్య పునరుద్ధరణ.

: 1619లో ఈ రాజ్యాన్ని బీజాపూర్ ఆక్రమించుకుంది.

3. అహ్మద్‌నగర్ :

: 1490లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది.

: స్థాపకుడు అహ్మద్ నిజాంషా.

: నిజాం షాహీ వంశం.

4. బీజాపూర్ :

: 1490లో యూసుఫ్ ఆదిల్‌షా స్థాపించాడు.

: ఆదిల్‌షాహీ వంశం.

a. ఇబ్రహీం ఆదిల్ షా-II :

: సరస్వతి భక్తుడు.

: సంగీతంపై 'నవ్‌రస్‌నామా' గ్రంథాన్ని రాశాడు

: నవరస్‌పూర్ అనే నగరాన్ని నిర్మించాడు.

: హిందువులు జగద్గురు అని పిలిచేవారు.

: ఆస్థానంలో పవిత్ర దక్షిణాదిన వున్న పర్షియన్ చరిత్రకారుడు.

మహ్మద్ ఖాసిం [ఫెరిస్తా గా ప్రసిద్ధి].

↳ గుల్షన్ - ఇ - ఇబ్రహీమి అనే గ్రంథం రాశాడు.

6. మహ్మద్ ఆదిల్ షా:

: బీజాపూర్‌లో ఇతని సమాధిని "గోల్ గుంబజ్"గా పిలుస్తారు.
[Second largest dome in the world].

: 1686లో ఔరంగజేబు బీజాపూర్ రాజ్యాన్ని జయించాడు.

5. గోల్కొండ రాజ్యం:

: కుతుబ్‌షాహీ వంశం.

: 1518 – 1687

: చివరగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.

a. కులీ కుతుబ్-ఉల్-ముల్క్:

: 1518 – 43

: గోల్కొండ కోటను నిర్మించి మహ్మద్‌నగర్ అని పేరు పెట్టాడు.

: రాజధానిని కొడంగల్ → గోల్కొండకు మార్చు.
[MBNR Dt]

: ఆస్థానంలో
శంకర్ కవి:

: హరిశ్చంద్రోపాఖ్యానం

: 99 ఏళ్ల వయసులో కుమారుడు 'జంషీద్' ఇతనిని హత్య చేశాడు.

హత్యచేసినవాడు మహ్మద్ హందాని.

b. జంషీద్:

: 1543 – 50

: సోదరుడు ఇబ్రహీం దేవరకొండకు Governor. ఇతను పారిపోయి
అళియరామరాయలు దగ్గర తలదాచుకున్నాడు.

c. ఇబ్రహీం కుతుబ్ షా:

: 1550 – 80

: కుతుబ్ షా అనే బిరుదును తీసుకున్న మొదటి వాడు.

: తల్లికోట యుద్ధంలో పాల్గొన్నాడు.

: హుస్సేన్ సాగర్

ఇబ్రహీంపట్నం చెరువులను త్రవ్వించాడు.

: కోస్తాంధ్రను జయించాడు.

తెలుగు సాహిత్యం :

: తెలుగులో మంచి పాండిత్యం.

: హిందువులు 'మల్కిభరాము' అని పిలిచేవారు.

: ఆస్థానంలోని తెలుగు కవులు

1. అద్దంకి గంగాధరుడు : —

: 'తపతీ సంవరణోపాఖ్యానం' అనే గ్రంథం

2. కందుకూరి రుద్రకవి :

1. నిరంకుశోపాఖ్యానం

2. సుగ్రీవ విజయం

: సుల్తాన్ ఇతనికి 'చింతలపాలెం' అగ్రహారంగా ఇచ్చాడు.

3. పొన్నగంటి తెలగనార్య :

: 'యయాతి చరిత' [అచ్చ తెలుగులో రాయబడింది]

: పఠాన్ చెరువు Governor అమీన్‌ఖాన్‌కు అంకితమిచ్చాడు.

4. మహ్మద్ కులీ కుతుబ్ షా :

: 1580 – 1612

: 1591 – 92 కాలంలో Hyd నగరం, charminar లను నిర్మించాడు.

: ప్రేయసి జ్ఞాపకార్థం "హైదర్ మహల్" నిర్మించాడు.

: charminar 180 అడుగులు.

: ఒక్కొక్క archy 30 అడుగుల వెడల్పు 60 అడుగుల ఎత్తు.

ప్లేగు వ్యాధిలో మరణించిన వారి జ్ఞాపకార్థం.

: 1611లో captain హిప్పన్ ఆధ్వర్యంలో ఆంగ్లేయులు అధికారికంగా

ఆంధ్రకు [Globe అనే నౌకలో మచిలీపట్నం చేరుకుని వ్యాపార-

స్థావరం ఏర్పాటు] — A.P లో మొదటి స్థావరం

1608 — India లో first — సూరత్ [హెక్టర్ అనే నౌకలో] జహంగీర్ అనుమతి.	British

సాహిత్యం:

: వజీ : ఉర్దూ కవి : లైలా-మజ్నూ.

తెలుగు కవులు:

సారంగ తమ్మయ్య:

1. వైజయంతీ విలాసం

(NOTE) కుతుబ్ షాహీల రాజభాష — పర్షియన్.

2. మహ్మద్ కుతుబ్ షా : —

: 1612 — 1626

: ఇరాన్ చక్రవర్తి షా అబ్బాస్-I ఒక దౌత్యవేత్త జైనుల్ అబిదీన్ ను పంపించాడు.

: మక్కా మసీదు నిర్మించబడింది.

: పూర్తి చేసిన వాడు ఔరంగజేబు.

: పర్షియన్ గ్రంథాలు రాయబడినాయి.

→ మీర్ మహమ్మద్ మొమిన్ (p.m)

– రిసాల మిక్దారియా [ఋతువులు – కాలాలు]

→ హకీం తకీ ఉద్దీన్

– మిజాన్ ఉత్ తబాయ [వైద్యంపై].

4. అబ్దుల్లా కుతుబ్షా :

(23/1/13)

: 1626 – 72

: తల్లి హయత్బక్షీ బేగం పరిపాలన b/c అబ్దుల్లా minor.

: విద్యావ్యాప్తికి కృషి చేసింది.

: తల్లి పేరు మీదుగా హయత్నగర్ ను నిర్మించాడు.

: టావెర్నియర్ [ఫ్రెంచ్ యాత్రికుడు]

– Hyd నగర అందచందాలను

– సామాజిక పరిస్థితులను గూర్చి చెప్పాడు.

– హయత్నగర్ను పారిస్ తో పోల్చాడు.

: ప్రధాని – మీర్జుమ్లా ఉంటారు.

: ఇతని ప్రధాని మీర్ మహమ్మద్ సయ్యద్ కర్ణాటక రాజ్యం [తమిళనాడు/ఆంధ్రప్రదేశ్] ను జయించాడు. [నాయకులు పాలిస్తున్నారు]. ఇక్కడ నుంచి క్షేత్రయ్య ను తీసుకు వచ్చాడు.

: క్షేత్రయ్య ఇతని ఆస్థానంలో వుండి 1000 పదములు రచించాడు.

: 1634 లో మొగల్ చక్రవర్తి షాజహాన్‌కు ఇతను సామంతుడయ్యాడు.

: కప్పం కింద 2 లక్షల హున్నులు చెల్లించాలి.

[50 వేల నాణాలపై షాజహాన్ పేరు వుంటుంది]. [photo also]

: మీర్ మహ్మద్ సయ్యద్ షాజహాన్ కొలువులో చేరి, కోహినూర్ వజ్రాన్ని కానుకగా సమర్పించాడు.

: 1636 లో ఆంగ్లేయులకు "బంగారు ఫర్మాన" కానుకగా ఇచ్చాడు.

: ఉర్దూలో స్వయంగా కవి. "జిల్లల్ల" అనే కలం పేరుతో అనేక ఉర్దూ కవితలు రాశాడు.

: ఆస్థానంలోని ఉర్దూ కవి : గవాసి

: 'తూతినామ' పర్షియన్ → ఉర్దూ అనువాదం

: original గా 'జియానషేబి' రాశాడు.

: ఆస్థానంలోని తెలుగు కవి మల్లారెడ్డి.

: శివధర్మోత్తరం
: పద్మపురాణం
: షట్చక్రవర్తి చరిత్ర.
} గ్రంధాలు.

9. అబుల్ హసన్ తానాషా :

: 1672 – 87

: 1674 లో హన్మకొండకు చెందిన బ్రాహ్మణ సోదరులు అక్కన్న, మాదన్నలకు ఉద్యోగం.

అక్కన్న ↓ సేనాపతి [సర్‌లష్కర్]

మాదన్న ↓ మీర్‌జుమ్లా [ప్రధాని]

: అక్కన్న, మాదన్నల మేనల్లుళ్లు:

1. పొదిలి లింగన్న

→ కర్నాటకకు Governor గా

2. కంచర్ల గోపన్న :

: భక్తరామదాసుగా ప్రసిద్ధి.

: Native నేలకొండపల్లి [ఖమ్మం]

: భద్రాచలం తహసిల్దార్ గా నియామకం.

: 12 సం॥ లు జైలు జీవితం.

: 'దాశరథి శతకం' – కీర్తనలు రాశాడు.

: 1676 లో అక్కన్న, మాదన్నలు శివాజీతో ఒప్పందం. తర్వాత, తమిళనాడులోని ప్రాంతాలను జయించడానికి గోల్కొండ సైన్యం సహాయం చేయాలి. జయించిన ప్రాంతా- లను సమానంగా పంచుకోవాలి. కాని శివాజీ మోసంచేస్తాడు

: 1686 లో అక్కన్న, మాదన్నలు హత్య.

: 1687 లో ఔరంగజేబు గోల్కొండ ఆక్రమణ.

: అబ్దుల్లా ఫణి గోల్కొండ కోట తలుపులు తీసిన గోల్కొండ రాజ్య ద్రోహి. [ఔరంగజేబు].

: అబ్దుల్ రజాక్ లారి ఔరంగజేబుతో పోరాడి మరణించాడు.

: తానీషాను బంధించి దౌలతాబాద్ లో బంధించారు.

: 1700 లో తానీషా కారాగారంలోనే మరణించాడు.

: కూచిపూడి నృత్యాన్ని బాగా ఆదరించాడు.

: 14^{th} C కు చెందిన సిద్ధేంద్ర యోగి కూచిపూడిని ప్రారంభించాడు.

: పేరు రావడానికి గల కారణం ఇతని Native కూచిపూడి [Krishna Dt]

: భామాకలాపం - గ్రంథం రాశాడు.

: ఇంకొక గురువు - నారాయణ తీర్థులు

- కృష్ణలీల తరంగిణి - గ్రంథం.

: తానాషా కూచుపూడి గ్రామాన్ని, కూచుపూడి భాగవతులకి

అగ్రహారంగా ఇచ్చాడు. [కూచుపూడి గ్రామం].

ఆధునిక భారతదేశ చరిత్ర


: 18th C – 20th C.

1. విదేశీ యాత్రికుల రాక
2. బ్రిటిష్ ఆక్రమణలు
3. పరిపాలనా, ఆర్థిక విధానాలు
4. తిరుగుబాట్లు – ఉద్యమాలు
5. సామాజిక, మత సంస్కరణోద్యమాలు
6. స్వాతంత్ర్య పోరాటం / జాతీయ ఉద్యమం.
7. నిజాం చరిత్ర
8. ఆంధ్ర రాష్ట్ర – ఆంధ్రప్రదేశ్ అవతరణ

} only A.P.

1. ఐరోపావాసుల రాక

: 17 may 1498 వాస్కోడిగామా సముద్రమార్గాన్ని కనుగొని కాలికట్ చేరుతున్నారు.



: 1453 లో బైజాంటియన్ సామ్రాజ్యాన్ని టర్కీ సుల్తాన్ లు ఆక్రమించుకున్నారు. So సముద్రమార్గం closed. కొత్త సముద్రమార్గ అన్వేషణ ప్రారంభం.

: 1486 లో డయాజ్ [పోర్చుగీసు] మొదటి ప్రయత్నం.

: 1492 లో కొలంబస్ [ఇటాలియన్] - స్పెయిన్ రాజు వద్ద sponser. - తూర్పు దేశాలకు మార్గం కోసం — కొత్త భూభాగం కనుగొన్నాడు.

: తరువాత అమెరిగో వెస్పుక్కి — కొత్త భూభాగానికి అమెరికా అని పేరు పెట్టాడు

: వాస్కోడిగామా డయాజ్ route లోనే ప్రయాణించి మడగాస్కర్ చేరుకున్నాడు. అక్కడ వ్యాపారి 'అబ్దుల్ మజీద్' ఇతనికి ఇండియాకు దారి చూపించాడు.

: 1860 లో పోర్చుగీసు, ఫ్రాన్సు, England లు ఉమ్మడిగా సూయజ్ canal ను త్రవ్వించారు. [10,000 km దూరం తగ్గింది].

: మడగాస్కర్ లో కాలికట్ రాజు జామోరిన్. [వాస్కో-డిగామా] వచ్చినపుడు.

: మొదట భారతదేశంలో అడుగుపెట్టినవారు – పోర్చుగీసు.

1. పోర్చుగీసు :
   - → 1500 సం॥
   - → స్థావరం కాలికట్ [తొలి]

2. డచ్ :
   - → 1605
   - → తొలి స్థావరం మచిలీపట్నం

3. ఆంగ్లేయులు :
   - → 1608
   - → తొలి స్థావరం సూరత్.

4. డేన్స్ :
   - → 1616
   - → తొలి స్థావరం ట్రాంకుబార్ [T.N]

5. ఫ్రెంచ్ :
   - → 1668
   - → తొలి స్థావరం సూరత్

1. పోర్చుగీసు:

: 1500 సం||లో ఎస్టాడో డ ఇండియా కంపెనీ స్థాపన

for business in India

స్థావరాలు:—

: కాలికట్
కొచ్చిన్
క్యానసూర్ } Kerala cost

: Goa – కొంకణ్ తీరం

: Bombay
: సాల్‌సెట్టి
: బెసిన్ } మహారాష్ట్ర Coast

: సూరత్
: భావనగర్
: డయ్యూ, డామన్ } గుజరాత్ తీరం

: చిట్టగాంగ్
హుగ్లీ
సత్‌గావ్ } బెంగాల్ తీరం

: శాంథోమ్ – దక్షిణ హస్త ప్రాంతంలో ఏకైక స్థావరం [తమిళనాడు].

→ ఫ్రాన్సిస్ డి అల్మీడ – 1504–09 వరకు Governor గా [తొలి]

→ గుజరాత్ సుల్తాన్‌ను ఓడించాడు.

→ రెండవ Governor అల్బుకర్క్ – [1509–15]
– గొప్పవాడు.

→ 1510లో బీజాపూర్ సుల్తానుల నుండి Goa ను జయించాడు.

→ 1511లో SKDR తో ఒక మైత్రి – సంధి చేసుకున్నాడు.

→ నినో డి కున్హా 6వ Governor స్థావరాన్ని కొచ్చిన్ నుండి Goa కు మార్చాడు. [ప్రధాన స్థావరం].

→ గుజరాత్ సుల్తాన్ బహదూర్ షా ను సముద్రంలోకి తోసి హత్య.

భారత్ పై వీరి ప్రభావం :–

1. : నూతన పంటలను ప్రవేశపెట్టారు
   1. మొక్కజొన్న
   2. పొగాకు
   3. pine apple
   4. మిరప

2. 1556 Goa లో మొట్టమొదటిసారిగా printing press వచ్చాయి.

3. క్రైస్తవము :
   → క్రైస్తవ మతం భారత్‌లో బలంగా వుండేలా ప్రచారం.

పతనానికి గల కారణాలు :–

→ మొఘల్ చక్రవర్తులతో వివాదాలు ప్రధాన కారణం.

→ షాజహాన్ బెంగాల్‌ను ఆక్రమించి, పోర్చుగీసు వారిని అణిచివేశాడు

→ పీష్వా బాజీరావు – I సాల్‌సెట్, బొసీన్ ల ఆక్రమణ.
↓
[మరాఠా]

: బ్రిటీషు వారి చేతిలో కూడా ఓడిపోయారు

: వారికి మిగిలిన 3 స్థావరాలు :

1. Goa
2. డయ్యూ
3. డామన్.

: 1961లో పై మూడు స్థావరాలు వీరి ఆధీనంలోనే వున్నాయి.

: Operation విజయ్ – [1961] సైనిక చర్య
– Goa విముక్తి కోసం.
– జనరల్ J.N చౌదరి ఆధ్వర్యంలో

: India నుండి చివరగా వెళ్లారు.

2. డచ్ :

: నెదర్లాండ్ / హాలెండ్ కు చెందినవారు.

: 1602లో ఇండియాలో వ్యాపారాన్ని స్థాపించిన కంపెనీ 'The united Dutch East india Company'.

స్థావరాలు :

1. మచిలీపట్నం [మొదటిది]
2. భీమిలి పట్నం [విశాఖ]
3. నిజాంపట్నం [గుంటూరు]
4. పులికాట్ [నెల్లూరు]
 – గెల్డ్రియా కోటను నిర్మించారు.
5. దేవనాంపట్నం
 → డేవిడ్ కోటను నిర్మించారు. } T.N
6. నాగపట్నం
7. బాలాసోర్ [ఒరిస్సా]

8. చిన్సూర [బెంగాల్]

— గుస్తవస్ కోటను నిర్మించారు.

: 1690లో వీరి ప్రధాన స్థావరం పులికాట్ ⟶ నాగపట్నంకు మార్చారు.

: 1759లో బెదెరా యుద్ధంలో ఆంగ్లేయులు వీరిని ఓడించి స్థావరాల ఆక్రమణ.

3. ఆంగ్లేయులు :—

: 31.12.1600 సం॥న లండన్ లోని ఆంగ్లేయ కంపెనీ "English East India Company" ఏర్పాటు. తూర్పు-దేశాలతో వ్యాపారం కొరకు.

: ఎలిజబెత్ రాణి-I చార్టర్ చట్టం ద్వారా ఇదే పేరున తూర్పు దేశాల వ్యాపారంపై 15 సం॥ గుత్తాధిపత్యం ఇచ్చింది.

: ఎలిజబెత్ కుమారుడు James-I 1609 లో గుత్తాధిపత్య-కాలాన్ని నిరవధిక కాలానికి extended.

: ఈ గుత్తాధిపత్యం 1613లో పొందెం.

: తొలి స్థావరం సూరత్. ఆంధ్రలో - మచిలీపట్నం [1611].

ఇతర స్థావరాలు :—

1. హుగ్లీ [బెంగాల్లో మొదటిది].

1. Bombay
2. Madras
3. Calcutta

} ప్రధాన స్థావరాలు.

MADRAS :—

: 1639 లో ఫ్రాన్సిస్ డే నిర్మించాడు.

: ఈ ప్రాంతాన్ని దామెర్ల వెంకటాద్రి నాయుడు [విజయనగర అధికారి] వెంకటపతి రాయలు-III అనుమతితో ఇచ్చాడు. [అరవీటి వంశం]

: సెయింట్ జార్జ్ కోట నిర్మించబడింది.

: ఈ నగరానికి నాయుడు తండ్రి చెన్నప్ప పేరు మీదుగా చెన్నపట్నం అనే పేరు వచ్చింది.

BOMBAY :

: 1668 లో గెరాల్డ్ ఆంజియర్ అనే ఆంగ్లేయ అధికారి నిర్మించాడు.

: బ్రిటిష్ రాజు John-II, దీనిని ఇతనికి ఇచ్చాడు.
[పోర్చుగీసు వారు ఆంగ్లేయులకు కట్నంగా ఇచ్చారు].

CULCUTTA :

: 1690 లో జాబ్ చార్నాక్ నిర్మించాడు.

: మొఘల్ Gover నుండి 3 గ్రామాలను కొనుక్కున్నాడు.

1. గోవిందపూర్
2. కాళికత
3. సుతనౌటి

} కలకత్తా

→ ఫోర్ట్ విలియం కోట నిర్మించబడింది.

: ముగ్గురు Governor ఉండేవారు.
[మద్రాసు, బొంబై, కలకత్తా]

: 1773 లో సమన్వయలోపం కారణంగా మద్రాసు, బొంబే Governor లు, కలకత్తా Governor ఆధీనంలో వుండటం జరిగింది.

4. డేన్స్:

: తొలి స్థావరం ట్రాంకుబార్

: ప్రధాన స్థావరం బెంగాల్‌లోని సెరంపూర్.

: 1845 స్థావరాలను బ్రిటీష్ వారికి అమ్మి స్వదేశానికి వెళ్ళిపోయారు.

: అండమాన్ నికోబార్ దీవులు కూడా ఇందులో వున్నాయి.

29/1/13

5. ఫ్రెంచి:

: 1664 లో ప్రారంభం

: ప్రభుత్వ సంస్థ. [ఫ్రెంచి కంపెనీ].

: అందరికంటే ముందుగా అంతం

స్థావరాలు :

1. సూరత్ [1668]
2. మచిలీపట్నం
3. యానాం [ఆంధ్ర తీరంలో]
4. మాహే [Kerala]
5. కేరళ
5. కరైకాల్ [T.N]
6. చంద్రనాగర్ (బెంగాల్)
7. పాండిచ్చేరి - ముఖ్య స్థావరం
   ↳ నగరాన్ని ఫ్రెంచి వారు నిర్మించారు.

: 1674 లో ఫ్రాంకోయిస్ మార్టిన్ పాండిచ్చేరి నిర్మాత — ఫ్రెంచ్ వారి Governor.

డూప్లేక్స్ :

: సమర్థ Governor.

: 1742.

: India లో british వారిని తరిమి వేయాలనుకొని ఇతని పథకం [విస్తృత లక్ష్యం].

కర్ణాటక్ యుద్ధాలు : —

మొదటిది : 1746–48

: కారణం యూరోపులో France, ఇంగ్లాండ్‌ల మధ్య ఆస్ట్రియా వారసత్వ యుద్ధం. దీని extension గా ఈ యుద్ధం.

: డూప్లే మద్రాసును ఆక్రమించాడు.

: శాంథోమ్ యుద్ధంలో బ్రిటీషువారికి సహాయంగా వచ్చిన కర్ణాటక్ నవాబ్ 'అన్వరుద్దీన్'ను ఓడించాడు.

: యుద్ధానంతరం 'ఎక్స్‌లాషాపెల్' సంధి France, England ల మధ్య [యూరోపులో] Acc. to this యుద్ధం ఆపి, మద్రాసును తిరిగి ఇచ్చివేశారు.

రెండవది :

: 1749–56

: కర్ణాటక్, నిజాం రాజ్యాలలో వారసత్వ ఘర్షణలు.

అన్వరుద్దీన్ vs చాందాసాహెబ్
[బ్రిటీష్] [డూప్లే మద్దతు]

: నిజాం రాజ్య పాలకుడు నాజర్ జంగ్ vs ముజఫర్‌జంగ్ [మేనల్లుడు]
[బ్రిటీష్ వారి మద్దతు] [ఫ్రెంచ్]

: 1749 లో అంబుర్ యుద్ధం అన్వరుద్దీన్‌ను యుద్ధంలో చంపి, చాందాసాహెబ్‌ను కర్ణాటక్‌కు రాజుగా చేశారు.

: 1750లో నాజర్‌జంగ్‌ను హత్యచేసి ముజఫర్ జంగ్‌ను నిజాంరాజుగా ప్రకటించిరి.

: బెంగాల్ నుండి వచ్చిన సేనాని రాబర్ట్ క్లైవ్ [బ్రిటీష్] 1752 ఆర్కాట్ యుద్ధంలో చాందాసాహెబ్‌ను ఓడించి అంతంచేశాడు. [ఆర్కాట్ వీరుడు / Hero of ఆర్కాట్ గుంటూరులో ఒక పేట క్లైవ్‌కు కలదు].

నిజాము అన్వరుద్దీన్ కుమారుడు మహ్మద్ అలీని రాజుగా

: ముజఫర్‌జంగ్‌ను హత్యచేయించాడు.

: పాండిచ్చేరి సంధితో ఈ యుద్ధం ముగిసింది.

మూడవది:

: 1756 – 63

: కారణాలు – ఐరోపాలో వలసలపై ఆధిపత్యం కొరకు.

: ఐరోపా కోసం France, England ల మధ్య జరిగిన యుద్ధాలను 'సప్తవర్ష సంగ్రామం' అంటారు.

కర్ణాటక్ – III ఇందులో భాగం.

: 1760లో వందవాసి యుద్ధం – ఫ్రెంచ్ Governor కౌంట్ డి లాలి vs ఐర్‌కూట్ [బ్రిటీష్ సేనాని]
↓
ఓటమి – బందీ.

: అన్ని స్థావరాల ఆక్రమణ.

: 1763 లో పారిస్ సంధి - ఫ్రెంచ్ వారి స్థావరాలను తిరిగి ఇచ్చేయాలి.

- బ్రిటిష్ రక్షణలో కేవలం వ్యాపారం మాత్రమే ఫ్రెంచ్ వారు చేయాలి.

: ఈ స్థావరాలు 1954 వరకు ఫ్రెంచ్ వారి ఆధీనంలోనే వున్నాయి.

: British వారి విజయానికి కారణం వారి నౌకాశక్తి. [Queen of the sea].

2. భారతదేశ ఆక్రమణలు

: బ్రిటీష్ వారు ఆక్రమణకు ప్రధానకారణం బలహీన మొఘల్ రాజులు. [1707 – 1857]

1. బహదూర్ షా-I / షా ఆలం-I :

: 1507 to 1512

: చరిత్రకారులు 'షాహి బేఖబర్' అని పిలిచారు.

2. జహాందర్ షా :

: 1712 – 13

: ప్రధాని జుల్ఫికర్ ఖాన్ పాలనలో defacto.

: ఇతను జిజియా పన్నును రద్దు చేశాడు. [శాశ్వతంగా].

3. ఫరుక్ షియార్ :

: 1713 – 19

: సయ్యద్ సోదరులు [defacto గా]

1. సయ్యద్ అబ్దుల్లా ఖాన్ [వజీర్ – pm]
2. సయ్యద్ హుస్సేన్ అలీఖాన్ [మీర్బక్షి – సేనాపతి]

: 1717 లో ఫర్మానా ఇచ్చాడు. [బ్రిటీషువారికి].

1. గుజరాత్
2. డెక్కన్
3. బెంగాల్ లలో ఈస్టిండియా కంపెనీకి customs free trade కి అవకాశం కల్పించాడు. దానికి బదులుగా 20 వేల రూపాయలు సంవత్సరానికి చెల్లించాలి.

4. మహ్మద్ షా:

: 1719 – 48.

: ఇతడు 'రంగీల' (విలాసపురుషుడు) అని పిలిచేవారు.

: కథక్ నృత్యంలో ప్రావీణ్యం.

అధికారులు:

1. బుర్హాన్-ఉల్-ముల్క్
2. నిజాం-ఉల్-ముల్క్

: బుర్హాన్ 1722లో Delhi వెళ్లిపోయి అవధ్‌ను ఫైజాబాద్ రాజధానిగా స్థాపన. తరువాత లక్నో.

: నిజాం 1724 లో దక్కన్ ప్రాంతంలో నిజాం రాజ్యాన్ని ఔరంగాబాద్ రాజధానిగా స్థాపన. తరువాత Hyd కు మార్చాడు.

నాదిర్షా దండయాత్ర:

: 1739

: ఇరాన్ నెపోలియన్ అని పిలుస్తారు.

: కర్నాల్ యుద్ధం: నాదిర్షా vs రంగీల.

రంగీలను ఓడించి 70 కోట్ల రూపాయలను, కోహినూర్ వజ్రం, మయూర సింహాసనాలను తీసుకుని వెళ్లిపోయాడు.

5. అహ్మద్ షా:

: 1748 – 54

: ప్రధాని ఇమాద్ [defacto] అహ్మద్ షాను అలంగీర్–II ని తీసుకువచ్చాడు.

6. అలంగీర్ – II :

: 1754 – 59

: ప్రధాని ఇమాద్ ఇతనిని హత్య చేసి యమునా నదిలో పడేశాడు.

7. షా ఆలం – II :

: 1759 – 1806

: మొదటి పన్నెండేళ్లు ఇమాద్ భయంతో అవధ్ లో శరణార్థిగా వున్నాడు.

: 1803 లో Delhi ని బ్రిటీష్ వారు ఆక్రమించుకున్నారు.

8. అక్బర్ – II :

: 1806 – 1858

: pensioner చక్రవర్తి.

: 1829 లో రాజారామ్ మోహన్ రాయ్ అక్బర్ దూతగా pension పెంపు కొరకు England రాజు దగ్గరకు వెళ్లాడు.

: 1833 లో రాజారామ్ మోహన్ రాయ్ బ్రిస్టల్ లో చనిపోయాడు. [సమాధి ఇక్కడే కలదు].

9. బహదూర్ షా – II :

: 1837 – 39.

: ఉర్దూలో గొప్పకవి

: 1858 లో బ్రిటీష్ వారు బంధించి రంగూన్ కు (బర్మా) తీసుకెళ్లారు.

: 1862 లో రంగూన్‌లో మరణించాడు. [సమాధి]

: భారతదేశ ఆక్రమణలు బెంగాల్ లో [1757] ప్రారంభం.

చివరి ఆక్రమణ ఔధ్ [1856].

: బ్రిటీష్ వారు ఆధీనంలో వున్న ప్రాంతాన్ని British India అంటారు.

: 563 సంస్థానాలున్నాయి. [స్వతంత్ర]

: 1000 కి పైగా రాజ్యాల ఆధిపత్యం. [క్షేత్రాల].

ప్రధాన రాజ్యాలు:

1. బెంగాల్
2. mysore
3. మరాఠా
4. సింధ్
5. పంజాబ్
6. ఔధ్.

1. బెంగాల్:

: 1717 లో ముర్షిద్ కులీఖాన్ అనే Governor స్వతంత్ర రాజ్యంగా మార్చాడు.

: అప్పటి నవాబ్ సిరాజుద్దౌలా [బ్రిటీష్ వారి వాడికి ముందు]
↓
[1756-57]

: 1757 – ప్లాసీ యుద్ధం. [23rd june, 1757]

బ్రిటీష్ పాలనకు నాంది.

కారణాలు:

1. కోటల వివాదం.
2. దస్తక్‌ల [ఈస్టిండియా కంపెనీ వస్తువులకు సంబంధించి 1717 ఫరూక్ షా ఫర్మానా ప్రకారం పన్ను లేని కాగితం]
↓
దుర్వినియోగం

So దస్తకాలను రద్దుచేశాడు. ఈ వివాదం యుద్ధానికి దారితీసింది

3. తిరుగుబాటుదారులకు ఆంగ్లేయులు ఆశ్రయం కల్పించడం.

Eg: రాజభల్లభ్, కృష్ణభల్లభ్‌లు సిరాజుద్దౌలాకు తిరుగుబాటు చేయగా, 'డ్రేక్' అనే Governor విలియంకోటలో వీరికి ఆశ్రయం ఇచ్చాడు.

4. 1756 లో సిరాజుద్దౌలా విలియంకోటను ఆక్రమించాడు. అపుడు జరిగిన 'చీకటిగది ఉదంతం' [black hole tragedy]

↓

146 మంది బ్రిటీష్ ఖైదీలను చిన్నగదిలో వుంచి తాళం వేయగా 16 మంది మాత్రమే జీవించి వున్నారు.

→ రాబర్ట్ క్లైవ్ ముఖ్యనేతలతో రహస్య ఒప్పందాలు. ముఖ్యంగా సేనాపతి మీర్‌జాఫర్ కూడా ఇందులో వున్నాడు.

→ యుద్ధంలో సిరాజుద్దౌలా ఓటమి.

→ 1757–72 వరకు నవాబులు పాలించారు.

→ 1772 లో బ్రిటీష్‌వారి ఆధీనం.

1. <u>మీర్‌జాఫర్</u>:

: 1757–60

: 24 పరగణాలను కంపెనీకి ఇచ్చాడు.

: డచ్ వారితో సంబంధాలు. So british వారు 1759 లో బిదెర యుద్ధంలో డచ్‌వారిని ఓడించారు.

: 1760లో మీర్‌జాఫర్‌ను పదవి నుంచి తొలగింపు. ఆయన మేనల్లుడు మీర్‌ఖాసింను తీసుకువచ్చారు.

2. మీర్ ఖాసిం:

: 1760 – 63.

: 3 జిల్లాలు ఆంగ్లేయులకు ఇచ్చాడు.

1. చిట్టగాంగ్
2. మిడ్నాపూర్
3. బర్ద్వాన్.

: రాజధానిని ముర్షిదాబాద్ నుండి మాంగీర్ [బీహార్] కు
↓
[బెంగాల్]

మార్చాడు.

: తిరిగి ఇతనిని తొలగించి మీర్ జాఫర్‌ను నియమించారు.
[అప్పటికి కుష్టు వ్యాధితో బాధపడుతున్నాడు].

: మీర్ జాఫర్ 3 రాజులతో త్రైపాక్షిక కూటమి బ్రిటిష్ కు వ్యతిరేకంగా.

1. మీర్ ఖాసిం
2. షుజా ఉద్దౌలా [అవధ రాజు].
3. షాలం – II

: 176లో బక్సార్ యుద్ధం

ఆంగ్లేయులు vs కూటమి.
↓
సేనాపతి
↓
హెక్టర్ మున్రో
[విజేత]

: 1765 లో అలహాబాద్ సంధి. [షాలం – II తో]
రాబర్ట్ క్లైవ్ చేశాడు.

: Acc. to బెంగాల్ పాలనను 2 విధాలుగా
విభజించారు.

1. దివాని [Revenue] → ఈస్టిండియా కంపెనీ

2. నిజామత్ [Law & order] → నవాబు.

→ ఆవిధంగా ద్వంద్వ ప్రభుత్వ పద్ధతి. [క్లైవ్].

→ 1772 లో బెంగాల్ Governor వారెన్ హేస్టింగ్స్. ద్వంద్వ ప్రభుత్వాన్ని రద్దు చేశాడు.

→ చివరి బెంగాల్ నవాబ్ ముబారక్ దౌల pensioner గా మారిపోయాడు.

2. మైసూర్:

: మైసూర్ నాయకుడు ఒడయార్ [17th c ఆరంభంలో] దీనిని స్వతంత్రరాజ్యంగా పద్ధతి.


: 1761 లో కృష్ణరాజు –I పాలించిన కాలంలో హైదర్ అలీ ఇతనిని బలమైన రాజ్యస్థాపన.

: మొదట సైన్యంలో చేరి, తరువాత దిండిగల్ కు Governor అయ్యాడు.

: తర్వాత కృష్ణరాజు –I ను తొలగించి, హస్తగతం. [హైదర్ అలీ]

: హైదర్ అలీ కుమారుడు (1782–99), టిప్పుసుల్తాన్ ఈ రాజ్యాన్ని పాలించాడు.

: తండ్రి, కొడుకులు బ్రిటీష్ వారితో 4 యుద్ధాలు చేశారు. వీటిని ఆంగ్లో–మైసూర్ యుద్ధాలు అంటారు.



ఆంగ్లో – మైసూర్ యుద్ధాలు :

మొదటిది :

హైదర్ అలీ vs మెకార్ట్ని [mysore Governor]

→ 3 ఏళ్లు పోరాడిన No result. So సంధి.

రెండవది :

: 1780 – 84

: వారెన్ హేస్టింగ్స్ [గవర్నర్ జనరల్].

: హైదర్ అలీ cancer తో మరణిస్తే, టిప్పు సుల్తాన్ యుద్ధం కొనసాగింపు. కాని No result.

: So 'మంగుళూరు సంధి'

మూడవది :

: 1790 – 92

: కారన్ వాలిస్ vs టిప్పు సుల్తాన్.

↓

[నిజాం + మరాఠాలు] మద్దతు.

: టిప్పు సుల్తాన్ ఓడిపోయి, 'శ్రీరంగ పట్నం సంధి' జరిగింది.

: Acc. to this 50% of the mysore రాజ్యంను మిత్రులు పంచుకున్నారు.

: 3 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి.

నాల్గవది :

: 1799

: వెల్లస్లీ vs టిప్పు సుల్తాన్

: టిప్పు సుల్తాన్‌ను " షేర్ ఏ mysore' అంటారు.

: నెపోలియన్ను టిప్పుసుల్తాన్ భారత్కు ఆహ్వానించాడు.

: ఆఫ్ఘనిస్తాన్ చక్రవర్తి జమన్‌షా కు ఆహ్వానం. కాని వీరు రాలేదు.

: ఈ యుద్ధంలో టిప్పుసుల్తాన్ ఒంటరి – రాజ్య ఆక్రమణ.

(30/1/13)

టిప్పుసుల్తాన్:

: కొత్త క్యాలెండర్

: కొత్త తూనికలు, కొలతలను ప్రవేశపెట్టాడు.

: కొత్త నాణాలను ప్రవేశపెట్టాడు

: బంగారు నాణెం – మొహర్

: ఆధునిక పరిశ్రమలు

: కేరళలో రహదారుల నిర్మాణం.

: విదేశీ వాణిజ్యానికి ప్రాధాన్యత. ప్రధానంగా మైసూర్ నుండి గంధపు చెక్క, కేరళ నుండి spices ఎగుమతి.

: 6 ఇతర దేశాలకు రాయబారాలను పంపించాడు. For business purpose.

1. France
2. Russia
3. టర్కీ
4. ఇరాన్
5. బర్మా
6. China

: శృంగేరిలోని శారదాలయానికి విలువైన కానుకలు సమర్పించాడు.

: హైదర్ అలీ నాణాలపై శివపార్వతులు కనిపిస్తారు.

: టిప్పుసుల్తాన్ కన్నడ, పర్షియన్ భాషలలో పండితుడు.

: France లోని జాకోబిన్ పార్టీలో సభ్యత్వాన్ని తీసుకున్నాడు. ఇది 1789లో ఫ్రెంచి విప్లవాన్ని తెచ్చింది.

: ఫ్రెంచి విప్లవానికి చిహ్నంగా స్వేచ్ఛా వృక్షాన్ని నాటాడు.
(విజయానికి)

: మైసూర్ నగరం, చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలను ఒక రాజ్యంగా చేసి వడయార్ రాజు కృష్ణరాజ-IIIకి ఇచ్చారు. [బ్రిటీష్‌వారు]. కాని ఒక షరతును విధించారు. సైనిక సహకార పద్ధతి [Subsidiary-Alliance] ని ఒప్పుకోవాలి.

: సామ్రాజ్యవాద విధానాన్ని [సైన్య సహకార పద్ధతి] వెల్లస్లీ ప్రవేశపెట్టాడు. [1798]

షరతులు:

: దేశాన్ని ఎదిరించువారికి బ్రిటీషువారి ప్రభుత్వం రక్షణనిస్తుంది.

: రక్షణకు కావలసిన సైన్యాన్ని బ్రిటీషువారు నిర్వహిస్తారు. ఖర్చు రాజు భరించాలి.

: విదేశాంగ వ్యవహారాలు బ్రిటీషువారికి అప్పజెప్పాలి.

: విదేశీయులను బ్రిటీష్‌వారికి తెలియకుండా నియమించుకూడదు.

: వీటిని నిర్వహించేది : బ్రిటీష్ రెసిడెంట్

→ సైన్యసహకార పద్ధతిని ఆమోదించిన రాజులు :

1. నిజాం అలీ
   → 1798 సైన్యసహకార పద్ధతిపై మొదటిసారిగా సంతకం చేసిన రాజు.
2. కృష్ణరాజ–III వడయార్ [mysore]
   → 1799
3. అవధ్ నవాబ్ – సాదత్ అలీ
   → 1801
4. పీష్వా – బాజీరావు –II
   → 1802

3. మరాఠా :—


: 18th c లో మరాఠా ఛత్రపతి సాహు [1707–49]

పీష్వాలు [defacto] రాజ్యాన్ని బాగా developed.

1. బాలాజీ విశ్వనాథ్ [1వసారి పీష్వాగా]
   : 1713–20
2. బాజీరావు – I
   : 1720–40
3. బాలాజీ బాజీరావు [నానాసాహెబ్]
   : 1740–61

→ సాహు 1749లో మరణం.

→ రాజధాని సతార నుండి పూనాకు మార్పు.



: 1761లో అటక్ పై [ఆఫ్ఘనిస్తాన్] దాడి చేశారు. ఆ నాడు ఛత్రపతి అహ్మద్‌షా అబ్దాలీ.

పానిపట్టు యుద్ధం – III :

→ మరాఠా vs అహ్మద్ షా అబ్దాలి. [1761].

→ జాట్ రాజు సూరజ్‌మల్ గెరిల్లా యుద్ధం చేయాలని సలహా. కాని వీరు పాటించలేదు.

→ సూరజ్‌మల్‌ను "ప్లేటో ఆఫ్ జాట్" అని పిలుస్తారు.

→ మరాఠా సైన్యానికి నాయకులు

1. విశ్వాసరావు [పీష్వా కుమారుడు]
2. సదాశివరావు భావే [పీష్వా సోదరుడు]

[రెండు ముత్యాల రాలిపోయాయి].

→ 27 మంది మొహర్ లు · లయమయ్యాయి · వీరు · [సర్దార్లు]

1. భోంస్లే వంశం [నాగ్‌పూర్]
2. సింధియా [గ్వాలియర్]
3. హోల్కర్ [ఇండోర్]
4. గైక్వాడ్స్ [బరోడా]

→ వెండి, రాగి నాణాల లెక్కపెట్టడం కష్టం. [సైనికులు].

→ 1761 లో నానాసాహెబ్ చనిపోయాడు.

→ ఈ యుద్ధం ద్వారా ఆంగ్లేయులు లబ్ధి పొందారు.

ఆంగ్లో–మరాఠా యుద్ధాలు :—

1. మొదటిది :

: 1775–82

: పీష్వా – మాధవరావు –II. vs వారన్ హేస్టింగ్స్

: 7 సం॥ల తర్వాత 'సాల్బై' సంధి.

రెండవది :

: 1803 – 05.

: పీష్వా బాజీరావు – II vs వెల్లస్లీ.

: మరాఠాల ఓటమి.

మూడవది :

: 1817 – 18

: పిండారీల యుద్ధం అని కూడా పిలుస్తారు.

: లార్డ్ హేస్టింగ్స్ vs మరాఠా [బాజీరావు – II].

: బ్రిటిష్ లక్ష్యం – పిండారీల అంతం.

: మొత్తం సామ్రాజ్యాన్ని బ్రిటిష్ వారు ఆక్రమణ.

: సతార, చుట్టు పక్కల ప్రాంతాలను కలిపి ఒక రాజ్యంగా ఏర్పాటు చేసి రాజా ప్రతాప్‌సింగ్‌ను రాజుగా [శివాజీ వారసుడు] ఏర్పాటు.

: 1818లో, బాంబే కేంద్రంగా మరాఠాల రాజ్యాలను కలిపి బాంబే రాష్ట్ర ఏర్పాటు.

[కాన్పూర్]

: బాజీరావు – II pension ఇస్తూ కాన్పూర్ దగ్గర బిఠూర్‌కి పంపించడం జరిగింది.

4. సింధ్ :—

: ఆక్రమించినప్పుడు Governor ఎల్లెన్‌బరో.

ఇతని ఆదేశాలతో చార్లెస్ నేపియర్ [Resident] ఆక్రమించుకున్నాడు.

: 1839లో రాజు షేర్ మహ్మద్ సైన్య సహకార పద్ధతిపై సంతకం.

: 1843లో ఆక్రమణ.

5. పంజాబ్ :—

: చిన్న చిన్న పంజాబ్ స్థానిక రాజ్యాలు — మిజిల్ [12]

: పాలకుడు మిజిల్దార్.

సుకర్ చకియ :

: ప్రధాన మిజిల్

: మహారాజ రంజిత్‌సింగ్ — మిజిల్దార్
— 1792–1839.

: 12 మిజిల్‌లను ఆక్రమించి మహారాజ అనే బిరుదును

: రాజధాని లాహోర్.

: స్వర్ణదేవాలయానికి golden plating చేయించాడు.

: ఆంగ్లేయుల తరువాత బలమైనవాడు.

: ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు.

: ఫ్రెంచ్ వారితో సత్సంబంధాలు.

: రంజిత్‌సింగ్ మరణానంతరం దలీప్‌సింగ్ (కుమారుడు) పరిపాలన — minor కావడంతో తల్లి రాణి జిందాన్ పాలన.

ఆంగ్లో – సిక్కు యుద్ధాలు :

1. హార్డింజ్–I vs రాణి జిందాన్ [1845–46]
↳ ఓడిపోయి లాహోర్ సంధి.

2. 1848–49
డల్హౌసీ vs రాణి జిందాన్.

→ పూర్తిగా ఓటమి, పంజాబ్ ఆక్రమణ. pensioner గా London పంపించారు.

: 1848 లో డల్హౌసి రాజ్యసంక్రమణ సిద్ధాంతం [Doctrin of lapse]

ప్రవేశపెట్టాడు.

Acc. to this

: దత్త పుత్రులకు రాజ్యాన్ని ఇవ్వకూడదు.

: దీని ద్వారా స్వాధీనం చేసుకున్న రాజ్యాలు.

1. సతార [1848]
2. సంబల్పూర్ [1849] — ఒరిస్సా
3. జైత్పూర్ [1849] — బుందేల్ఖండ్
4. భగత్ [పంజాబ్] — 1850.
5. ఉదయ్పూర్ [1852] — రాజస్థాన్
6. ఝాన్సీ [1853] — బుందేల్ఖండ్.
7. నాగ్పూర్ [1854]

6. అవధ్:

: 1856 లో డల్హౌసి జయించాడు.

: నవాబ్ వాజిద్ అలీషా [70yrs]

: దుష్పరిపాలన నెపంతో ఆక్రమించుకున్నాడు.

: 1858 లో వాజిద్ కలకత్తాలో మరణించాడు [pensionerగా]

ఆంధ్రదేశ ఆక్రమణలు

: తెలంగాణా మినహా మిగతా ప్రాంతాలు బ్రిటిష్ పాలన.

: 5 ఉత్తర సర్కార్‌లను జయించారు.

1. శ్రీకాకుళం
2. రాజమండ్రి
3. ఏలూరు
4. ముస్తఫానగర్ [కొండపల్లి ప్రాంతం]
5. ముర్తుజానగర్ [Guntur].

: 1766 – 88 మధ్యకాలంలో నిజాం నుండి సర్కార్‌లను స్వాధీనం.

: సీడెడ్ జిల్లాలు [రాయలసీమ] 1800 లో నిజాం నుండి స్వాధీనం.

1. బళ్లారి
2. అనంతపూర్
3. కడప
4. కర్నూలు.

: చిత్తూరు, నెల్లూరు లను 1801 లో కర్ణాటిక్ నవాబు నుండి స్వాధీనం.

ఉత్తర సర్కార్‌లు :-

: నిజాం ఫ్రెంచ్‌వారితో నాజర్‌జంగ్‌ను హత్యచేసి ముజఫర్‌జంగ్‌ను రాజుగా నియమితం.

→ ఇతనికి రక్షణగా సేనాని బుస్సీ నియమితం.

→ తరువాత మచిలీపట్నం ఫ్రెంచ్ వారికి.

→ కడపలో ముజఫర్‌జంగ్ హత్య.

: బుస్సీ సలాబత్ జంగ్‌ను రాజుగా నియామకం. ఇతను 5 సర్కార్లను కానుకగా ఫ్రెంచివారికి ఇచ్చాడు.

: బొబ్బిలి జమీందార్ రంగారావు, ఆయన బంధువు ఆంధ్రపాపా-రాయుడు బుస్సీకి వ్యతిరేకంగా తిరుగుబాటు. [1757].
[బొబ్బిలి యుద్ధం] - ఫ్రెంచి ఆధిపత్యం ప్రారంభం.

: బుస్సీకి సహకారం అందించిన జమీందారులు.

1. విజయరామరాజు [విజయనగరం]
2. జగపతిరాజు [పెద్దాపురం]

: బుస్సీ విజయం సాధించి, రంగారావు యుద్ధంలో మరణం.

: 1758లో కల్నల్ ఫోర్డ్ అనే సేనానిని ఉత్తర సర్కార్లకు పంపించారు.

: ఇతను ఫ్రెంచివారితో చందుర్తి యుద్ధం చేశాడు. అప్పుడు ఫ్రెంచి సేనాని కాన్‌ఫ్లాన్స్ యుద్ధంలో ఓడిపోయాడు. ఉత్తరసర్కార్లలో ఫ్రెంచి ఆధిపత్యం అంతం.

: 1759లో Ford జగపతిరాజును కొందూరు యుద్ధంలో ఓడించాడు.

: 5 సర్కార్లను సలాబత్ జంగ్ బ్రిటీష్ వారికిచ్చాడు.

: సలాబత్ జంగ్ తరువాత సోదరుడు నిజాం అలీ 5 ఉత్తర సర్కారులను వెనక్కి తీసుకున్నాడు.

: గుంటూరు సర్కార్‌ను సోదరుడు బసాలత్‌జంగ్ కు జీవితకాలానికి రాసిచ్చాడు.

: 1766 లో నిజాం లేక. ఆంగ్లేయుల మధ్య ఒప్పందాన్ని కుదిర్చినవారు – జోగిపంతులు.

: Acc. to this ఆంగ్లేయులు 9 లక్షలు చెల్లించాలి.

: గుంటూరు మినహా మిగతా 4 సర్కారులను ఆంగ్లేయులకు ఇవ్వాలి.

: బసాలత్ జంగ్ మరణానంతరం గుంటూర్ను బ్రిటిష్ వారికి ఇవ్వాలి.

: 1794 లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చినవిజయ రామరాజు [విజయనగరం జమీందార్] తిరుగుబాటు.

: పద్మనాభ యుద్ధం లో బ్రిటిష్ వారి చేతిలో ఓటమి.
↓
[విశాఖ]

31/1/13

రాయలసీమ:

: 1798 లో నిజాం లేక సైన్య సహకార పద్ధతిపై సంతకం.

: 50 వేలకిగాను 1800 సంలో కానుకగా బ్రిటిష్ వారికి

1. బళ్ళారి
2. అనంతపూర్
3. కర్నూలు
4. కడప

} 4 ప్రాంతాలను కలిపి అనంతపూర్ కేంద్రంగా సీడెడ్ జిల్లా [దత్తమండలం] గా పిల్చారు.

: 1927 లో నంద్యాలలో జరిగిన "ఆంధ్రమహాసభలో" సర్వేపల్లి రాధాకృష్ణ నాయకత్వంలో జరిగింది.

: గాడిచర్లహరిసర్వోత్తమరావు 'రాయలసీమ' అనే పేరును ప్రతిపాదించారు.

: సీడెడ్ జిల్లా మొదటి Governor థామస్ మన్రో [1800-07]

: కలెక్టరేట్ విధానం 1794 లో ప్రవేశపెట్టడం జరిగింది. [ఇండియాలో].

: 1820-27 లో మద్రాసుకు Governor గా కూడా పనిచేశాడు.

: కర్నూలు జిల్లాలోని పత్తికొండలో "కలరా" వ్యాధి సోకి మరణించాడు.

: థామస్ మన్రో పాలెగాళ్లను [దాదాపు 80 మంది] లొంగదీశాడు.

: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటీష్‌వారితో అరయు పోరాటం, Captain Nolt ఇతనిని ఉరితీశాడు.

సర్ ఆర్థర్ కాటన్:—

: civil engineer

: 1833 లో Guntur క్షామం. దాదాపు 50% మంది మృతి.

: Design చేసిన projects:

1. కాటన్ బ్యారేజి
   : ధవళేశ్వరం [రాజమండ్రి]
   : గోదావరి నదిపై
   : 1847 - 52.
   : ఇంకొక ఆఫీసర్ చార్లెస్ అలెగ్జాండర్ ఓర్ కూడా నిర్మాణంలో పాలుపంచుకున్నారు.

2. ప్రకాశం బ్యారేజి
   : విజయవాడ
   : Krishna నదిపై -(1852-54).
   : C.A ఓర్ design చేశాడు.

: దాదాపు ఇదే సం|| లో K.C కెనాల్ ను నిర్మించారు.
↓
[కడప, కర్నూలు] – 200 km.

C.P బ్రౌన్:

: civil service servant గా ఆంధ్రలో కొనసాగించాడు.

: కలకత్తాలో జన్మించాడు.

: 1833 నందన క్షామకాలంలో incharge collector

: వెలగపూడి కోదండం నుంచి తెలుగు నేర్చుకున్నాడు.

: నిఘంటువులు రాశాడు.

